


## నవంబర్ 12, 13 తేదీల్లో
# విశాఖలో ప్రతిష్టాత్మకంగా భాగస్వామ్య సదస్సు



- విశాఖ సదస్సుకంటే ముందుగా 5చోట్ల ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులు
- కొత్త ఆలోచనలకు... అవకాశాలకు సీఐఐ సదస్సు వేదిక కావాలి
- ఎంఓయూలు, పెట్టుబడులతోపాటు నాలెడ్జ్ షేరింగ్ మీద ఎక్కువ దృష్టి
- సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 సన్నాహక సమావేశంలో సీఎం చంద్రబాబు

3

*విశాఖ భాగస్వామ్య సదస్సు గతానికి భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈసారి ప్రాంతీయస్థాయిలో కూడా సదస్సులు నిర్వహించాలని సూచించారు. నవంబర్ నెలలో నిర్వహించే 31వ సీఐఐ సదస్సుపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. నవంబర్ 12, 13వ తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే ప్రాంతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సులు నిర్వహించే అంశంపై చర్చించారు. నావిగేటింగ్ ఛేంజ్: లీడర్‌షిప్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్ ఇన్ ఏ ట్రాన్స్‌ఫార్మింగ్ వరల్డ్ థీమ్‌తో 31వ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించనున్నారు.*

## అమరావతి ప్రైడ్ ఫర్ ఏపీ-ప్రైడ్ ఫర్ ఇండియా

- ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి
- నిర్దేశిత గడువులోగా రాజధాని నిర్మాణాలు పూర్తి కావాలి
- రాజధాని పనులపై ప్రతీ 2 నెలలకు ఒకసారి సమీక్ష
- అమరావతి నిర్మాణ కాంట్రాక్టు సంస్థలతో సీఎం చంద్రబాబు

2



*యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.*



## మీరు గెలిచారు..
# నన్ను గెలిపించారు!

- షైనింగ్ స్టార్లే.. సర్కారీ స్కూళ్ల బ్రాండ్ అంబాసిడర్లు!
- దేశం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ గురించే చర్చించాలి
- వచ్చే ఏడాది 2లక్షలమంది ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు రావాలి
- విద్యార్థికోణం నుంచే విద్యాశాఖలో సంస్కరణలు చేపట్టాం
- ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు రికమండేషన్ అడిగే రోజులొచ్చాయి
- షైనింగ్ స్టార్స్ సత్కార కార్యక్రమంలో విద్య, ఐటి మంత్రి లోకేష్

- వివరాలు 4 లో..


*ఇప్పుడు మనం బెస్ట్ టీచర్లను సింగపూర్, ఫిన్‌లాండ్‌కి పంపుతున్నాం. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. నా కోరిక ఒక్కటే. భవిష్యత్తులో దేశం మొత్తం ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గురించే మాట్లాడాలి. వచ్చే ఏడాది రెండు లక్షల మంది ప్రైవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి, షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గత ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు కనబర్చిన విద్యార్థులను పాఠశాల విద్యాశాఖ తరపున మంత్రి లోకేష్ తాడేపల్లిలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాలు వేదికగా ఘనంగా సత్కరించారు.*

## ఏపీతో బలమైన భాగస్వామ్యం!

- మంత్రి లోకేష్‌కు సింగపూర్ కాన్సులేట్ జనరల్ హామీ
- ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్‌తో మర్యాదపూర్వక భేటీ

- వివరాలు 6 లో..





## ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

- మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు సర్క్యులర్ జారీ

- వివరాలు 2 లో..

### రేపు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో
## సీఎం చంద్రబాబు పర్యటన

- సత్యవేడులో హీరో మోటార్స్ జీపీసీకి శంకుస్థాపన చేయనున్న సీఎం
- చిల్లకూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయనున్న సీఎం

- వివరాలు 3 లో..

### కష్టపడి చదవండి.... కలలు నెరవేర్చే
## బాధ్యత నాది



- స్కూలుస్థాయి నుంచీ ఏఐ శిక్షణకు ప్రణాళికలు సిద్ధం
- షైనింగ్ స్టార్స్‌తో మంత్రి నారాలోకేష్ ముఖాముఖి

- వివరాలు 7 లో..

## సేద్యంలో సాంకేతిక విప్లవం



- శాస్త్రీయ సాగుతోనే స్థిరమైన ఆదాయం
- ఆదాయం పెంచడమే ప్రభుత్వ సంకల్పం
- ఎరువులు, విత్తనాల సరఫరాలో పారదర్శకత
- విత్తన కంపెనీల బకాయిలు చెల్లించాం
- రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదు
- 20 రోజుల్లోనే 15 లక్షలకు పైగా బస్తాల పంపిణీ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- వివరాలు 10 లో..

# ప్రభుత్వ సేవలు మరింత సులభతరం

- మనమిత్ర ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- జిల్లాల్లో క్షేత్రస్థాయి పర్యటనకు సర్క్యులర్ జారీ




అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈమేరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించే అంశంపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలతో నిత్యం సంబంధాలున్న శాఖలు, విభాగాల్లో ప్రభుత్వ సేవలు పొందడం సులభతరం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ మేరకు సేవల్ని సులభతర ప్రక్రియను మొదలు పెట్టామని.. ముందుగా 11రకాల సేవల్లో ప్రక్రియలను కుదిస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకు రావాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు చేసే అవకాశాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు...మనమిత్ర వాట్సాప్‌లో కూడా ఫిర్యాదులు చేసే అవకాశం కల్పించాలన్నారు. వాయిస్ మెసేజెస్ పెట్టినా వాటిని కూడా ఫిర్యాదులుగా స్వీకరించేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 3 వేల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్య ఉందని..మూడు నెలల్లో సమస్య పరిష్కరించాలన్నారు. ఈ మేరకు నెట్‌వర్క్ సంస్థలతో మాట్లాడాలని సూచించారు. నవచేతన పేరుతో స్త్రీశిశు సంక్షేమశాఖ చేపట్టిన ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్‌మెంట్ స్క్రీనింగ్ విధానంపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పిల్లల ఎదుగుదల, వారి మానసిక, శారీరక పరిస్థితులను అధ్యయనం చేస్తున్నట్టు అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33,949 మంది పిల్లలను స్క్రీన్ చేసినట్టు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేవారితోపాటు ఇళ్లకు కూడా వెళ్లి స్క్రీనింగ్ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెప్పారు. స్క్రీనింగ్‌తో పాటు... తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై పైలెట్ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

### తక్షణ పరిష్కారాలు చూపండి

సీఎం సూచనల మేరకు క్షేత్రస్థాయి పర్యటనల విషయంలో సర్క్యులర్ జారీ చేశామని అధికారులు తెలిపారు. ఈమేరకు నెలలో సెక్రటరీలు 3 రోజులు, హెచ్‌ఓడీలు 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సర్క్యులర్ జారీ చేసినట్టు అధికారులు వివరించారు. సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ పరిష్కారాలు చూపాలని సీఎం ఆదేశించారు. పీజీఆర్ఎస్ విధానం మరింత మెరుగ్గా పనిచేసేలా స్టాండర్డ్ ఆపరేటివ్ ప్రోసీజర్స్ జారీ చేసినట్టు అధికారులు వెల్లడించారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులను వెంటపెట్టుకుని సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్ కేంద్రానికి వచ్చారు.

ఆర్టీజీఎస్ పనితీరును ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ సీఐఐ ప్రతినిధులకు వివరించారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలను పరిపాలనలో ఏవిధంగా వినియోగిస్తున్నామనే అంశాన్ని భాస్కర్ వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆర్టీజీఎస్ పనివిధానానికి సంబంధించిన కేస్‌స్టడీస్‌ను సీఐఐ ప్రతినిధులకు వివరించారు. సీఐఐ గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు సూచించారు. సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అమరావతి ప్రైడ్ ఫర్ ఏపీ- ప్రైడ్ ఫర్ ఇండియా



- ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వించండి
- నిర్దేశిత గడువులోగా రాజధాని నిర్మాణాలు పూర్తి కావాలి
- రాజధాని పనులపై ప్రతీ 2 నెలలకు ఒకసారి సమీక్ష
- అమరావతి నిర్మాణ కాంట్రాక్టు సంస్థలతో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమ రావతిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పను ల్లో మరింత వేగంపెంచాలని సీఎం ఆదే శాలు జారీచేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు,సచివాలయ టవర్లలాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు,యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం భవిష్యత్ నగరంగా నిర్మిస్తున్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్‌ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతోపాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదులనుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్లపాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతోపాటు నాణ్యతపైనా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎస్ఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సమీక్షకు పురపాలక మంత్రి పి.నారాయణ, సీఆర్డీఏ అధికారులు, వివిధ కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.



# సిరులు పండించండి!


**అన్నదాతలకు సీఎం చంద్రబాబు**

**ఏరువాక పున్నమి శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్య రథం): దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలకు సీఎం చంద్రబాబు నాయుడు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు రైతన్నలు భూమిని, పశుసంపదను పూజించి ప్రకృతితో అనుసంధానమయ్యే కార్యక్రమం ఏరువాక. పాడి పంటలతో రైతన్నల ఇళ్లలో వెలుగులు నిండాలని ప్రార్థిస్తున్నా. ప్రకృతిని పూజించే గడ్డపై పుట్టిన మనం.. ఆ సాంప్రదాయాలను పాటిద్దాం. ప్రకృతి సాగుతో పంటలు పండించి మన భూమిని, ఆరోగ్యాన్ని విషతుల్యం కాకుండా కాపాడుకుందాం. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ చొరవ తీసుకుంటుంది. ఇందులో భాగంగానే అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ నిధులు జమ చేసి వారికి అండగా నిలిచాం. ఎల్ నినో, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తలెత్తే సవాళ్ళను రైతన్నలు అధిగమించాలని కోరుకుంటున్నా. ప్రభుత్వ సూచనలు, సలహాలు పాటిస్తూ రైతన్నలు సాగుతో సిరులు పండించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో

# ప్రతిష్టాత్మకంగా భాగస్వామ్య సదస్సు



- విశాఖ సదస్సుకంటే ముందుగా 5 చోట్ల ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులు
- కొత్త ఆలోచనలకు... అవకాశాలకు సీఐఐ సదస్సు వేదిక కావాలి
- ఎంఓయూలు, పెట్టుబడులతోపాటు నాలెడ్జ్ షేరింగ్ మీద ఎక్కువ దృష్టి
- సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 సన్నాహక సమావేశంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): విశాఖ భాగస్వామ్య సదస్సు గతానికి భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈసారి ప్రాంతీయస్థాయిలో కూడా సదస్సులు నిర్వహించాలని సూచించారు. నవంబర్ నెలలో నిర్వహించే 31వ సీఐఐ సదస్సుపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. నవంబర్ 12, 13వ తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే ప్రాంతీయస్థాయిలో భాగస్వామ్య సదస్సులు నిర్వహించే అంశంపై చర్చించారు. నావిగేటింగ్ ఛేంజ్: లీడర్‌షిప్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్ ఇన్ ఏ ట్రాన్స్‌ఫార్మింగ్ వరల్డ్ థీమ్‌తో 31వ పార్టనర్‌షిప్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఎంఓయూలు కుదుర్చుకోవడం,మినిస్టీరియల్ సెషన్స్, ప్లీనరీ, కంట్రీ సెషన్స్, బీ2బీ, బీ2జీ సమావేశాలతో రెండు రోజుల భాగస్వామ్య సదస్సు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన డెలిగేట్స్‌ను ఆహ్వానించాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సు నిర్వహణకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలకు లేఖలు రాయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. విశాఖ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి దేశ విదేశాల్లో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సీఎం చెప్పారు. ఈ మేరకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశవిదేశాల్లో రోడ్ షోలు చేపట్టాలని ఆదేశించారు. దీంట్లో భాగంగా ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో సీఐఐ పార్టనర్ షిప్ సదస్సులకు సంబంధించి రోడ్ షోలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే ప్రధాన భాగస్వామ్య సదస్సుకంటే ముందుగానే విశాఖ, రాజమండ్రి లేదా కాకినాడ,అమరావతి, అనంతపురం, తిరుపతినగరాల్లో ప్రాంతీయభాగస్వామ్య సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంతే కాకుండా.. ఈ సదస్సుల్లో ఎంఓయూలు కుదర్చుకునే అంశంపై అధికారులు ఎలాంటిప్రణాళికలు చేపట్టారని ముఖ్యమంత్రి అడిగారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాలకు చెందిన పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశం ఉంటుందో బేరీజు వేసుకుని.. ఆ మేరకు ఆయా ప్రాంతీయ సదస్సుల్లో ఎంఓయూలు కుదుర్చుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు.

### లీడర్లదే భవిష్యత్...

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "భాగస్వామ్య సదస్సులంటే కేవలం పెట్టుబడులు రాబట్టడం, ఎంఓయూలు కుదుర్చుకోవడం అనే భావన పోవాలి. భాగస్వామ్య సదస్సుల్లో వివిధ కీలక అంశాల మీద చర్చ జరగాలి. ఎన్ని పెట్టుబడులు వస్తున్నాయి... ఎన్ని ఎంఓయూలు కుదుర్చుకున్నామనే దానికంటే నాలెడ్జ్ షేరింగ్ ఎంత వరకు చేసుకోగలుగుతున్నామనేది ముఖ్యం. అందుకే విశాఖలో జరగబోయే 31వ భాగస్వామ్య సదస్సులో జరిగే కార్యక్రమాలపై ప్రజలు చర్చించుకోవాలి. వినూత్నంగా ఆయా రంగాలను ఏ విధంగా అభివృద్ధి సాధించాలనే ఆలోచనలు రేకెత్తించాలి. టెక్నాలజీ సహా వివిధ అంశాల గురించి అందరూ మాట్లాడుతున్నారు. కానీ ఆయా రంగాల్లో ఛాంపియన్‌గా నిలిచిన వాళ్లే గ్లోబల్ లీడర్లుగా ఎదుగుతున్నారు. ఫ్యూచరిస్టిక్ రంగాలపై ఎక్కువ దృష్టి సారించాలి. ప్రముఖ యూనివర్శిటీలకు చెందిన నిపుణులు భాగస్వామ్య సదస్సుకు వచ్చేలా చూడాలి. సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసుకోబోతున్నాం. విశాఖలో జరగబోయే పార్టనర్‌షిప్ సమ్మిట్లో పబ్లిక్ పాలసీలపై కీలక చర్చలు జరగాలి. వ్యాపారాలు, పెట్టుబడులువంటి అంశాలతోపాటు ఆయా రంగాల్లో సవాళ్లు ఎదురైతే వాటిని ఎలా అధిగమించాలనే అంశంపై రకరకాల చర్చలు జరగాలి. వ్యవసాయం, ఉద్యానరంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ, ఆధ్యాత్మికత, స్ట్రెస్ ఫ్రీ వర్క్‌వంటి అంశాలపై చర్చించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.

### కీలకంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్


"భాగస్వామ్య సదస్సును వినూత్నంగా నిర్వహించాలి. విశాఖలో ప్రధాన కార్యక్రమం చేపట్టడంతో పాటు.. ప్రాంతాల వారీగా భాగస్వామ్య సదస్సులు చేపట్టాలి. ప్రాంతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సులు నిర్వహిస్తే.. ప్రజలు, యువత, విద్యార్థుల భాగస్వామ్యం మరింతగా పెరుగుతుంది. కొత్త ఆలోచనలను ప్రజలకు చేరవేయడం... అలాగే యువతలోని ఇన్నోవేషన్లను ఆయా రంగాల పారిశ్రామిక పెద్దల దృష్టికి వెళ్లడం అనేది సాధ్యమవుతుంది.

ప్రాంతాల వారీగా నిర్వహించే సదస్సుల్లో స్టార్టప్ కంపెనీలకు.. ఇన్నోవేషన్లకు అగ్రభాగం ఉండాలి. అలాగే ప్రాంతీయ సదస్సుల్లోనూ ఎంఓయూలు కుదుర్చుకునే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇలాంటి కార్యక్రమాలు ఏదో ఒక్కచోట కాకుండా వివిధ ప్రాంతాల్లో జరిగితే... ప్రభుత్వం చేస్తున్న కృషి.. పడుతున్న కష్టం ప్రజలకు అర్థమవుతుంది. ఈ సదస్సుల్లో జెన్ జీ భాగస్వామ్యం ఉండేలా చూడాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు. సన్నాహక సమీక్ష సమావేశానికి మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవికుమార్, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజీత్ బెనర్జీ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో

# సీఎం చంద్రబాబు పర్యటన


- సత్యవేడులో హీరో మోటార్స్ జీపీసీకి శంకుస్థాపన చేయనున్న సీఎం
- చిల్లకూరులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయనున్న సీఎం



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటార్స్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్-జీపీసీకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జూలై 1 తేదీన శంకుస్థాపన చేయనున్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని మదనపాలెంలో హీరో మోటార్ కార్ప్స్ నూతనంగా ఏర్పాటు చేయనున్న జీపీసీకు సీఎం భూమిపూజ చేయనున్నారు. హీరో మోటార్స్‌కు చెందిన వివిధ తయారీ కేంద్రాలు, డీలర్లకు ద్విచక్ర వాహనాల విడి భాగాలను తయారు చేసి సరఫరా చేసేలా ఆ సంస్థ ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. రూ.750 కోట్ల పెట్టుబడితో హీరో మోటార్ కార్పొరేషన్ ఈ జీపీసీ 2.0ను నిర్మించనుంది. దీని ద్వారా 4వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇప్పటికే శ్రీసిటీ సమీపంలో హీరో మోటార్స్ సంస్థ ఏర్పాటు చేసిన అధునాతన ద్విచక్ర వాహనాల తయారీ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 మిలియన్ల వాహనాలను ఉత్పత్తి జరుగుతోంది. దేశ, విదేశాల్లో ఉన్న మోటార్ సైకిళ్లు, స్కూటెక్లు, ఈవీలకు విడి భాగాలను తయారు చేసేందుకు జీపీసీను హీరో మోటార్స్ ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే పీ4 కార్యక్రమంలో మార్గదర్శిగా ఉన్న హీరో మోటార్స్ సంస్థ పలువురికి స్కాలర్‌షిప్‌లను ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈమేరకు స్వర్ణాంధ్ర ఫౌండేషన్ ద్వారా హీరో మోటార్స్ అందించనున్న బ్రిజ్ మోహన్ లాల్ ముంజల్ పేరుతో హీరోస్ ఆఫ్ టుమారో పేరిట స్కాలర్‌షిప్‌లను సీఎం ఆవిష్కరించనున్నారు. ఏపీ పోలీసులు వినియోగించుకునేలా హీరో మోటార్స్ సంస్థ ప్రత్యేకంగా తయారు చేసిన ఎలక్ట్రిక్ మొబిలిటీ వాహనాలను కూడా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించనున్నారు.

### పేదల సేవలో సీఎం

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పున్నపువారిపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయనున్నారు. వృద్ధాప్య, వితంతు సహా వేర్వేరు కేటగిరీలకు చెందిన 62 లక్షల మంది లబ్దిదారులకు రూ.2750 కోట్ల మేర పెన్షన్‌ను అందించనున్నారు. పున్నపువారిపాలెం గ్రామంలో ఓ లబ్దిదారు ఇంటికి వెళ్లనున్న ముఖ్యమంత్రి స్వయంగా పెన్షన్‌ను పంపిణీ చేయనున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం పాల్గొననున్నారు. రాత్రికి శ్రీసిటీలో ఉన్న అతిథి గృహంలో ముఖ్యమంత్రి బస చేయనున్నారు.



*ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కలిసి అన్న క్యాంటీన్‌కు విరాళం అందించారు. తమ అసోసియేషన్ తరపున రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సీఎం అభినందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్.వీ స్వామి, వైస్ ప్రెసిడెంట్ పవన్ కార్తీక్, సెక్రటరీ సీ.మూర్తి, తాజ్ వివాంత ఛైర్మన్ మలినేని రాజయ్య, మురళీ ఫార్చ్యూన్ హోటల్ ఛైర్మన్ ముత్తవరపు మురళీ, జీఆర్టీ హోటల్స్ అధినేత వి.శరణ్ ఉన్నారు.*



# మీరు గెలిచారు..
# నన్ను గెలిపించారు!

- షైనింగ్ స్టార్లే.. సర్కారీ స్కూళ్ల బ్రాండ్ అంబాసిడర్లు!
- దేశం మొత్తం ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ గురించే చర్చించాలి
- వచ్చే ఏడాది 2లక్షలమంది ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు రావాలి
- విద్యార్థికోణం నుంచే విద్యాశాఖలో సంస్కరణలు చేపట్టాం
- ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు రికమండేషన్ అడిగే రోజులొచ్చాయి
- షైనింగ్ స్టార్స్ సత్కార కార్యక్రమంలో విద్య, ఐటి మంత్రి లోకేష్



తాడేపల్లి (చైతన్య రథం): ఇప్పుడు మనం బెస్ట్ టీచర్లను సింగపూర్, ఫిన్‌లాండ్‌కి పంపుతున్నాం. అక్కడ ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. నా కోరిక ఒక్కటే. భవిష్యత్తులో దేశం మొత్తం ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ గురించే మాట్లాడాలి. వచ్చే ఏడాది రెండు లక్షల మంది ప్రైవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి, షైనింగ్ స్టార్లే మా బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గత ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు కనబర్చిన విద్యార్థులను పాఠశాల విద్యాశాఖ తరపున మంత్రి లోకేష్ తాడేపల్లిలోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాలు వేదికగా ఘనంగా సత్కరించారు. 55మంది టెన్త్ షైనింగ్ స్టార్లకు రూ.30 వేలు ప్రైజ్ మనీ, మెడల్, సర్టిఫికేట్, 61మంది ఇంటర్మీడియట్ షైనింగ్ స్టార్లకు ల్యాప్‌టాప్, మెడల్ అందజేశారు.

## మీరు గెలిచారు, నన్ను గెలిపించారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... "షైనింగ్ స్టార్స్... మిమ్మల్ని చూసిన తర్వాత అబ్దుల్ కలాం చెప్పిన ఒక మాట చెప్పాలనిపించింది. నిద్రలో కనిపించేది కల కాదు... కల మిమ్మల్ని నిద్రపోనివ్వదు. నిద్రపోకుండా మీరుపడిన కష్టం మిమ్మల్ని షైనింగ్ స్టార్స్‌గా నిల బెట్టింది. మీరు గెలిచారు... నన్ను గెలిపించారు. మన విద్యావ్యవస్థను గెలిపించారు. మీరు పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చారు.మీకు తక్కువ మార్కులు వస్తే నాకు సీఎం తక్కువ మార్కులు వేస్తారు. షైనింగ్ స్టార్స్ ఎక్కువ మార్కులు తెచ్చుకున్నారు. నాకు ఎక్కువ మార్కులు పడేలా చేశారు. మీ పెర్ఫార్మెన్స్ వల్ల మంత్రిగా నా గౌరవంతోపాటు, 2 లక్షలమంది టీచర్ల గౌరవం కూడా పెరిగింది.గతంలో ప్రభుత్వ స్కూళ్లంటే చిన్నచూపుండేది. చరిత్ర తిరగరాసిన ఘనత మీ అందరిది.జులైలో మెగా పీటీఎం నిర్వహిస్తాం.మొదటి పీటీఎంలో ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెస్తానని చెప్పా. మీ అందరి కృషి, కష్టంతో ఆ మాటను సుసాధ్యం చేశా" అని పేర్కొన్నారు.

## విద్యాశాఖ వ్యవసాయం లాంటిదే!

"విద్యాశాఖ వ్యవసాయం లాంటిది, చాలా కష్టమైంది. ఫలితాలు వెంటనే రావు. ప్రతిరోజు నీళ్లు పోయాలి, ఎరువు వేయాలి, పంట చేతికొచ్చినప్పుడు రైతులకు కలిగిన ఆనందం ఈరోజు నాకు కలుగుతోంది. ఇంకా కష్టపడాలి, పనిచేయాలి, కలసికట్టుగా సరికొత్త చరిత్ర సృష్టించాలి. ఈరోజు విద్యార్థులు రాసిన డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్స్ చూశాను. విద్యార్థులు డాక్టర్, ఇంజనీర్, ఐఏఎస్ అవుతానని రాశారు. ఏ ఒక్కరూ రాజకీయ నాయకుడ్ని అవుతా, సమాజాన్ని మారుస్తానని రాయలేదు. యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజంలో మార్పు సాధించాలని కోరుకుంటున్నా. మొదటిసారి ప్రభుత్వ పాఠశాలల పిల్లల ఫోటోలు పేపర్ అడ్వర్టైజ్‌మెంట్‌లో చూసినప్పుడు నాకు చెప్పలేని ఆనందం కలిగింది. ఈరోజు చాలా గర్వంగా ఉంది. ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు 1.06 లక్షల మంది వచ్చారు. ఆ క్రెడిట్ అంతా ఇక్కడున్న షైనింగ్ స్టార్లదే" అన్నారు.

## నా డ్రీమ్‌ను మీరు సాకారం చేశారు

"ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ మన సీబీఎన్. ప్రభుత్వ పాఠశాలలకు షైనింగ్ స్టార్స్ బ్రాండ్ అంబాసిడర్లు. మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. మీ సక్సెస్ స్టోరీ ఏంటో తెలుసుకోవాలనే ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేశాను. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూల్స్‌ను తయారు చేయాలని టార్గెట్ పెట్టుకొని పనిచేస్తున్నాం. నేను ఫస్ట్ టైమ్ మెగా పీటీఎం పెట్టినప్పుడు చెప్పాను. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఎలాంటి ప్రకటనలు ఇస్తాయో అలానే ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సక్సెస్ కూడా సెలబ్రేట్ చేస్తానని. నా డ్రీమ్ మీరు సాకారం చేశారు. మీ ఫోటోలతో ప్రకటన ఇచ్చాం. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూళ్ల కోసం ఎమ్మెల్యేల రికమెండేషన్ కోరే రోజు వస్తుందని అసెంబ్లీ సాక్షిగా చెప్పా. మంగళగిరి నియోజకవర్గంలో ఒక అభివృద్ధి కార్యక్రమానికి వెళితే ఒక తల్లి నాతో నిడమర్రు స్కూలులో సీటు కావాలని గొడవపడింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఇలాగే తయారు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. జీవితంలో బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎడ్యుకేషన్. మెటీరియల్‌గా సాధించినవి ఏదోకరోజు మనవద్ద నుంచి పోవచ్చు. మనవద్ద నుంచి ఎవరూ తీసుకెళ్లలేనిది విద్య ఒక్కటే" అన్నారు.

## విద్యార్థుల కోణం నుంచే సంస్కరణలు

"నేను తీసుకొచ్చిన ప్రతి సంస్కరణ విద్యార్థుల కోణంలో ఆలోచించి తీసుకున్నాం. విద్యార్థులను సెంటర్ ఆఫ్ యూనివర్స్‌గా పెట్టుకొని పని చేశాం. వన్ క్లాస్ వన్ టీచర్ గేమ్ ఛేంజర్‌గా తీసుకున్నాం. ఇప్పుడు 10 వేల స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ ఇంప్లిమెంట్ చేస్తున్నాం. కరిక్యులం మార్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ గారి పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. విద్యార్థులు మధ్యాహ్న భోజనం ఇంకా ఇంప్రూవ్ చేయాలని రాశారు. మొదటి పీటీఎం బాపట్లలో జరిగింది. పిల్లలు తిన్న భోజనమే సీఎం తిన్నారు. ఆరోజు ముఖ్యమంత్రి పిల్లలకు పెట్టే భోజనం క్వాలిటీ మార్చాలన్నారు. ఈరోజు ఫైన్ రైస్ తెచ్చాం, కడప కలెక్టర్ ఆధ్వర్యంలో స్మార్ట్ కిచెన్ తెచ్చాం. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కేంద్రం కూడా ప్రోత్సహిస్తోంది. ఇంకా ఇంప్రూవ్ చేసే బాధ్యత తీసుకుంటాం. త్వరలో రాష్ట్రం మొత్తం సెంట్రలైజ్డ్ కిచెన్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ సంవత్సరం మిల్లెట్ చిక్కీ ప్రవేశపెట్టాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. నో బ్యాగ్ డే అమలుచేసి విద్యార్థి ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నాం. పాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు మార్చడానికి క్లిక్కర్ టెక్నాలజీ తీసుకొచ్చాం. త్వరలో ఏఐ ట్యూటర్‌ను కూడా తీసుకొస్తున్నాం. సంస్కరణల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది పదో తరగతి ఉత్తీర్ణతా శాతం 72.8 శాతం నుంచి 78.39 శాతానికి పెరిగింది" అన్నారు.

## విలువలు లేని సమాజం ప్రమాదకరం

"విలువలు లేని సమాజం దేశానికి ప్రమాదం. నైతిక విలువలు నేర్పడం చాలా ముఖ్యం. అందుకే చాగంటి కోటేశ్వరరావు గారిని విలువ ఆధారిత విద్యకు సలహాదారుగా నియమించాం. ఆయన చెప్పిన ఒక మాట నాకు బాగా గుర్తు ఉండిపోయింది. అమ్మకు చెప్పలేని పని చేయొద్దు. వినడానికి చాలా సింపుల్‌గా ఉంది. కానీ, చాలా పవర్‌ఫుల్ అది. ఒక పని చేసే ముందు ఇది మన అమ్మకి చెప్పగలమా లేదా అని ఆలోచించుకుంటే సమాజంలో చాలా మార్పు వస్తుంది. ఇంకొక ముఖ్యమైన విషయం మహిళల్ని గౌరవించడం. కేవలం చట్టాల వల్ల రక్షణ రాదు. మార్పు ఇంటి నుండి మొదలు కావాలి. ఇప్పటికీ కొంతమంది మహిళల్ని అవమానించే మాటలు మాట్లాడుతున్నారు. గాజులు తొడుక్కున్నావా, చీరకట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు. ఇలాంటి మాటలు ఎవరైనా మాట్లాడితే ఆపమని గట్టిగా చెప్పండి. మహిళల్ని గౌరవించడం చిన్నప్పటి నుండే నేర్పిస్తున్నాం. మెగా పీటీఎం జరిగినప్పుడు తల్లికి వందనం చేస్తున్నాం" అని మంత్రి లోకేష్ గుర్తు చేశారు.

## పాఠశాలల్లో నో పాలిటిక్స్

"నేను విద్యాశాఖ మంత్రి అయినప్పుడు తీసుకున్న మొదటి నిర్ణయం పాఠశాలల్లో రాజకీయాలు వద్దు. బ్యాగ్ మీద నోబొమ్మ...బెల్ట్ మీద నో బొమ్మ... గుడ్డ మీద నో బొమ్మ... స్కూలులో నో బొమ్మ... నాకు ఫోటో పిచ్చి లేదు. టెక్స్ట్‌బుక్స్‌లో కూడా నా ఫోటో లేదు. సీఎం ఫోటో లేదు. రాజకీయ కార్యక్రమాలకి ఇప్పుడు స్కూళ్లలో పర్మిషన్ ఇవ్వడం లేదు. మీరు లైఫ్‌లో చాలా సవాళ్లు ఎదుర్కొంటారు. నా లైఫే మీకు బెస్ట్ ఎగ్జాంపుల్. మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి. కలసికట్టుగా ముందుకు తీసుకెళ్తేనే సమాజం లో మార్పు వస్తుంది. మార్పుకు మీరు దివిటీలు కావాలి.మీజీవన ప్రయాణంలో అనేకసవాళ్లు వస్తాయి. అందుకు నేనే ఉదాహరణ. ఇదే నియోజకవర్గంలో 2019లో పోటీచేసి 5,300 ఓట్లతో ఓడిపోయా. తొలి రోజు బాధ, ఆవేదన కలిగాయి. రెండోరోజు నుంచి కసి పెంచుకున్నాయి. అయిదేళ్లు కష్టపడి పనిచేశా, 91 వేల మెజారిటీతో గెలిపించారు. 1985 తర్వాత గెలవని నియోజకవర్గం ఇది. నేను కోరుకుంటే మరో నియోజకవర్గానికి వెళ్లొచ్చు.చాలెంజ్‌గా తీసుకున్నాను" అని మంత్రి తన అనుభవాన్ని విశదీకరించారు.

## ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం ఖర్చు చేస్తోంది

"జీవితంలో కష్టాలు వస్తాయి, అధిగమించే శక్తి కూడా దేవుడు మనకిస్తాడు. తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడి మిమ్మల్ని చదివిస్తున్నారు. దయచేసి ఇది మరువద్దు. జీవన ప్రయాణంలో అనేక దెబ్బలు తగులుతాయి. ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్. తప్పును ఎంత త్వరగా సరిదిద్దుకుంటామన్నదే ముఖ్యం. విద్యార్థులు ఒక సబ్జెక్టు ఫెయిలైతే ఆత్మహత్య చేసుకుంటున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు ఎంత బాధపడతారో ఆలోచించాలి. జీవితంలో అనేక ఎదురుదెబ్బలు తగులుతాయి. కష్టపడటానికి ప్రత్యామ్నాయం లేదు. దేశం కోసం ప్రధాని మోడీజీ ఎంతో కష్టపడుతున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం లక్ష రూపాయలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. మీ స్కూలును మర్చిపోవద్దు. మీకు చాన్స్ దొరికినప్పుడు మీ వంతు సహాయం ఆ పాఠశాలకు అందజేయాలి" అని మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు

"ఇప్పుడు గవర్నమెంట్ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు చూసే రోజు వచ్చింది. షైనింగ్ స్టార్స్ విజయం వెనుక టీచర్ల కృషి ఉంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంది. 100దరోజుల యాక్షన్ ప్లాన్ ఉంది. ఎవరైనా ఒక సబ్జెక్ట్‌లో వీక్‌గా ఉంటే స్పెషల్ కేర్ తీసుకున్నారు. ఫైనల్‌గా ఎగ్జామ్స్‌లో అద్భుత మైన ఫలితాలు సాధించారు. ఈ ఫలితం వెనుక ఎంతో మంది కష్టం ఉంది. ఇదంతా ఒక్కరోజులో అవ్వలేదు...ఒక నెలలో అవ్వలేదు... విద్యావ్యవస్థ లో మార్పు తీసుకురావడానికి నాకు రెండేళ్లు పట్టింది.నేను విద్యామంత్రి అయినప్పుడు పలువురు సౌకర్యాల గురించి అడిగారు. అందరూ హార్డ్‌వేర్ బాగుంటే చాలు అనుకుంటారు. హార్డ్‌వేర్ అంటే బిల్డింగ్స్, ఫ్యాన్లు, టాయిలెట్స్. వాటితోపాటు సాఫ్ట్ వేర్ కూడా ముఖ్యమే. సాఫ్ట్‌వేర్ అంటే నాణ్యమైన విద్య. మంత్రిగా బాధ్యత తీసుకున్న మొదటి రోజు నుండే నేను ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ -- లీప్ మిషన్ స్టార్ట్ చేశాను, లీప్ యాప్ తెచ్చాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో స్టూడెంట్ కిట్ తెచ్చాం. విద్యాశాఖలో రాజకీయ రంగులు ఉండకూడదని నిర్ణయం తీసుకున్నా. గతంలో టెక్స్ట్‌బుక్‌లో ముఖ్యమంత్రి, మంత్రి, అధికారుల సందేశాలు ఉండేవి, వాటన్నింటినీ తీసేశాం" అని మంత్రి లోకేష్ వివరించారు.


Felicitating










LEAP
Felicitating


hp






Felicitating SHINING STARS 2026

చైతన్యరథం

# ఏపీతో బలమైన భాగస్వామ్యం!





- **మంత్రి లోకేష్‌కు సింగపూర్ కాన్సులేట్ జనరల్ హామీ**
- **ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్‌తో మర్యాదపూర్వక భేటీ**

ఉండవల్లి (చైతన్య రథం): చెన్నైలోని సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసంలో జరిగిన సమావేశంలో సింగపూర్‌తో ఏపీ భాగస్వామ్యం మరింత బలోపేతంపై ఇరువురు చర్చించారు. భారత్-సింగపూర్ మధ్య సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, సముద్ర సంబంధిత రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించడంలో ఎడ్గర్ పాంగ్‌తే చియాంగ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రజాప్రభుత్వంలో పెట్టుబడుల గ్రౌండింగ్‌పై దృష్టి సారించాం. రాష్ట్రంలో 750 పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి. ప్రతి 15 రోజులకోసారి ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షిస్తున్నాం.

రాష్ట్రంలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్‌వంటి కంపెనీలు ఏపీకి వచ్చాయి. రాష్ట్రంలో గతేడాదికంటే జీఎస్టీ వసూళ్లలో వృద్ధి నమోదైంది. గతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారదర్శక విధానంలో ముందుకు వెళు_న్నాం. సింగపూర్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నా"మని చెప్పారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు ఏపీ ఉపాధ్యాయుల బృందం వెళ్లిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. విద్యారంగంలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. రష్యా పర్యటన విశేషాలను పంచుకున్నారు. ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ మాట్లాడుతూ.. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజలో ఉందని.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఏపీ మంత్రుల బృందం, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఏపీతో భాగస్వామ్యం బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు.

# పేదలకు వైద్యసేవలందిస్తా

- **సీఏ అధికారిగా ఆర్థిక నేరాలను కట్టడి చేస్తాను**
- **వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పట్ల విద్యార్థుల కృతజ్ఞతలు**
- **షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో ఆకట్టుకున్న వాల్ బోర్డులు**
- **విద్యార్థుల ఆకాంక్షలను ఆసక్తిగా పరిశీలించిన లోకేష్**



తాడేపల్లి (చైతన్య రథ,): రాష్ట్రవ్యాప్తంగా టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని సీఎస్ఆర్ కల్యాణమండపంలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన వాల్ బోర్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కళ్యాణమండపం ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ముందుగా వేదిక ప్రారంభం వద్ద ఏర్పాటుచేసిన వాల్ బోర్డులను ఆసక్తిగా పరిశీలించారు.విద్యార్థుల అభిప్రాయాలతో కూడిన డ్రీమ్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్, సజెషన్ వాల్, టాప్ మార్కులు సాధించిన విద్యార్థుల పేర్లతో కూడిన ఇంటర్మీడియట్,పదో తరగతి షైనింగ్ స్టార్స్ వాల్ బోర్డులను చదివారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## డాక్టరై పేద ప్రజలకు సేవ చేస్తాను

విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను డ్రీమ్ వాల్ ద్వారా తెలియజేశారు. తాను డాక్టర్ కావాలనుకుంటున్నట్లు మన్యంజిల్లా గవర్నమెంట్ హైస్కూల్‌కు చెందిన ఎన్.మౌనిక తెలిపారు. డాక్టరై సమాజానికి సేవ చేస్తానని, పేద ప్రజల కోసం ఆసుపత్రులు నిర్మించి దేశం హెల్తీ, వెల్తీగా ఉండేలా చేస్తానని తన లక్ష్యాన్ని వ్యక్తపరిచారు. సీఏ అధికారిగా తన జీవితాన్ని అంకితం చేస్తానని కాకినాడ జిల్లా సంపర జడ్పీ హైస్కూల్‌కు చెందిన డి.చిన్నారి డ్రీమ్ వాల్‌పై లిఖించారు. పేద ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేలా వారిని ఎడ్యుకేట్ చేస్తానని, ఫైనాన్షియల్, ఎకనామికల్ క్రైమ్స్‌ను కట్టడి చేస్తానని తన మనోగతాన్ని ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారిగా, అనంతరం పాఠశాల విద్య కమిషనర్‌గా విద్యారంగంలో మేజర్ రిఫామ్స్ తీసుకువస్తానని కాకినాడ జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్.శివరామ కృష్ణ డ్రీమ్ వాల్ ద్వారా తన లక్ష్యాన్ని వివరించారు.

## వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పట్ల విద్యార్థుల కృతజ్ఞతలు

పరీక్షల్లో అత్యుత్తమ మార్కుల సాధనకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలుతోపాటు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్, షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహణపట్ల ప్రభుత్వానికి, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్‌కు అనంతపురం పెద్దవడుగూరు కేజీబీవీ పాఠశాలకు చెందిన కే.జయశ్రీ, శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎస్.దేవీప్రియ గ్రాటిట్యూడ్ వాల్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెల్ఫ్ డిఫెన్స్‌పట్ల బాలికలకు అవగాహన

పాఠశాలస్థాయిలో ఐఐటీ సిలబస్‌ను జోడించాలని, సెల్ఫ్ డిఫెన్స్‌పట్ల బాలికలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బేసిక్స్ నేర్పించాలని కోనసీమ జిల్లా పి లక్ష్మీవాడ జడ్పీ హైస్కూల్ చెందిన జీహెచ్ఎస్ దుర్గ సజెషన్ వాల్ ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఎడ్యుకేషన్‌తోపాటు ఫిజికల్ ఫిట్‌నెస్ కూడా ముఖ్యమేనని, ఇందుకు అన్ని పాఠశాలల్లో ఆటస్థలాలను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం కేజీబీవీకి చెందిన కే.పూర్ణ సౌత్రిక సూచించారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించాలని, సరైనదారిలో ఇంటర్నెట్ వినియోగించేలా అవగాహన కల్పించాలని తన సూచనలను సజెషన్ వాల్ ద్వారా మార్కాపురం జిల్లా బెస్తవారిపేట కేజీబీవీకి చెందిన కే.రాజేశ్వరి తెలియజేశారు. విద్యార్థుల అభిప్రాయాలను నిక్షిప్తం చేయాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.





# ఉద్యోగుల ఫ్రెండ్లీగా కూటమి ప్రభుత్వం

## సీఎం చంద్రబాబును కలిసిన వివిధ ఉద్యోగ సంఘాల నేతలు



అమరావతి (చైతన్య రథం): ఉద్యోగులకు మేలు చేసేలా ఇటీవల కెబినెట్ తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. 2004 సెప్టెంబర్ ముందు వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపచేయడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేషన్లకు చెందిన సంస్థలు, గురుకులాలకు చెందిన ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచడంవంటి నిర్ణయాలు తీసుకుంది. గత కెబినెట్‌లో ఈ నిర్ణయాలు తీసుకున్నప్పటి నుంచి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలుస్తూనే ఉన్నారు. ఈమేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ ఉద్యోగ సంఘాలకు చెందిన ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం చేసిన మేలును మరువలేమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. కూటమి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటోందన్నారు. తాము ఉద్యోగులకు సహకరించినట్టే... ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏపీఆర్ఈఐ సొసైటీతో పాటు.. వివిధ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సంస్థల సొసైటీలు, డీఎస్సీ 2003 టీచర్ల ఫోరంనకు చెందిన ప్రతినిధులు సీఎం చంద్రబాబును కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో గురుకులాల జేఏసీ నాయకులు దామచర్ల మధుసూదన రావు, ప్రభాకర్, రామ్మోహన్ రావు, రమేష్, డీఎస్సీ 2003 ఫోరం ప్రతినిధులు మోపిదేవి శివ శంకర్రావు, గురు బ్రహ్మం, రాజేష్ ఉన్నారు.

# కష్టపడి చదవండి...

# కలలు నెరవేర్చే బాధ్యత నాది

- సమాజంలో మార్పు కోసం కొందరైనా రాజకీయాల్లోకి రండి
- త్వరలో ఏపి విద్యారంగంలోకి ఏఐ ట్యూటర్ ని తెస్తాం
- స్కూలుస్థాయి నుంచీ ఏఐ శిక్షణకు ప్రణాళికలు సిద్ధం
- షైనింగ్ స్టార్స్‌తో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి



తాడేపల్లి (చైతన్య రథం): "ఈరోజు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం సందర్భంగా డ్రీమ్ వాల్స్, గ్రాటిట్యూడ్ వాల్స్‌పై విద్యార్థులు రాసిన మాటలు చూశాను. పలువురు విద్యార్థుల మనోగతాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. మీరు కష్టపడి చదవండి. విద్యామంత్రిగా మీ కలలను సాకారం చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాను" అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తాడేపల్లి సిఎస్ఆర్ కళ్యాణ మండపంలో.. గతఏడాది టెన్త్, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను షైనింగ్ స్టార్స్ పేరిట మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్స్‌తో మంత్రి లోకేష్ నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. విద్యార్థులు అద్భుతమైన సలహాలిచ్చారు. మీలో కొంతమంది రాజకీయాల్లోకి రావాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది. నేను రాజకీయాల్లో ఉండటం వల్లే దేశంలో ఏ రాష్ట్రంలోలేని సంస్కరణలు ఏపీలో తెచ్చా. కొంతమంది అయినా రాజకీయాల్లోకి రావాలి" అని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. కాకినాడకు చెందిన క్రాంతి స్కూలుస్థాయి నుంచే కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టమ్, మోటివేషన్ క్లాసులు, లైబ్రరీలు కావాలన్నారు. "రాష్ట్రంలోని అన్ని లైబ్రరీలను ప్రక్షాళన చేస్తున్నాం. పుస్తకాలు చదివితే క్రియేటివిటీ వస్తుంది. మండలం, నియోజకవర్గం, జిల్లా, జోనల్‌స్థాయిలో లైబ్రరీలను బలోపేతం చేస్తాం. అమరావతిలో వన్ ఇయర్‌లో వరల్డ్ క్లాస్ లైబ్రరీ నిర్మించబోతున్నా"మని మంత్రి లోకేష్ వివరించారు. అన్నపూర్ణేశ్వరి అనే విద్యార్థి ఎన్‌సిసి, కంప్యూటర్ ల్యాబ్ కావాలన్నారు. "త్వరలో ఏఐ ట్యూటర్‌ని తెస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక స్వతంత్ర నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) స్టేట్ డైరెక్టరేట్‌ను కేంద్రం మంజూరు చేసిందని" మంత్రి పేర్కొన్నారు.

### తండ్రి కోసం కార్డియాలజిస్టు నవుతా!

కదిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి చెందిన షేక్ చాందిని మాట్లాడుతూ... 991/1000 మార్కులు సాధించి డిస్ట్రిక్ట్ టాపర్‌గా నిలిచాను. నా విద్యాభ్యాసానికి లెక్చరర్లు ఫైనాన్సియల్‌గా హెల్ప్ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్స్ ఉపయోగపడ్డాయి. ఎంసెట్ మెటీరియల్ ఇచ్చారు. లెక్చరర్లు, పేరెంట్స్ సపోర్టు చేశారు. మా నాన్న హార్ట్ పేషెంట్. ఆయన కోసం కార్డియాలజిస్ట్ కావాలని అనుకుంటున్నాను. నీట్‌లో ఫ్రీకోచింగ్ ఇప్పించాలని కోరింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందుకు సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన సిహెచ్ అనన్యశ్రీ మాట్లాడుతూ... మా నాన్న ఏపీ మోడల్ స్కూలులో టీచర్. మీరు చూపుతున్న చొరవ కారణంగా ప్రభుత్వ స్కూళ్లు బలోపేతం అవుతున్నాయి. మా ఫ్యామిలీలో అందరూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకొని ఉద్యోగాలు సాధించారు. అందుకే నేను కూడా ప్రభుత్వ స్కూలులోనే చేరా. భవిష్యత్తులో ఐఏఎస్ చదివి... విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధనకు నావంతు చేయూతనందించాలన్నది నా సంకల్పం. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే బాగుంటుంది అని సలహా ఇచ్చారు.

### ఏఐపై స్కూలుస్థాయినుంచే శిక్షణనిస్తాం

నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన షేక్ అనీషా మాట్లాడుతూ... పోటీపరీక్షలకు స్కూలుస్థాయి నుంచి ప్రత్యేకశిక్షణ ఇవ్వాలని కోరారు. ఇందుకు మంత్రి లోకేష్ స్పందిస్తూ... రాబోయే అయిదేళ్లలో 10, 11, 12 తరగతుల విద్యార్థులు విద్యతోపాటు సమాంతరంగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేరయ్యేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. నెల్లూరు ప్రభుత్వ గర్ల్స్ హైస్కూలుకు చెందిన షేక్ షకీల మాట్లాడుతూ... మంత్రి నారాయణ కృషితో మా స్కూలు అత్యుత్తమంగా తయారైంది. మీరు విద్యామంత్రి అయ్యాక ప్రభుత్వ స్కూళ్ల బలం ప్రపంచానికి తెలిసిందని అన్నారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఫేజ్-1లో ప్రతి నియోజకవర్గంలో ఒక స్కూలును మోడల్ స్కూలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లా గుంటుపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి పవన్‌సాయి మాట్లాడుతూ... స్కూలు స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రిపేర్ కావడానికి దిశానిర్దేశం చేయాలని కోరారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ప్రతి ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ ఉద్యోగాలు సృష్టిస్తుంది. గత పారిశ్రామిక విప్లవాలతో యూరప్ ఎక్కువ ఉద్యోగాలను సృష్టించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ సాంకేతిక విప్లవం రాబోతోంది. పాఠశాలస్థాయిలో ఏఐ ల్యాబ్స్‌తోపాటు ఫండమెంటల్స్‌పై వర్క్‌షుట్స్ చేస్తున్నాం. ఏఐ వినియోగంపై స్కూలుస్థాయి నుంచే శిక్షణ ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### ఏ ఒక్కరూ చదువు మధ్యలో మానొద్దు

అనంతపురం జిల్లా నార్పల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మనీష మాట్లాడుతూ... నేను ఎంఇసి గ్రూపు తీసుకున్నా. మా నాన్న చదివించలేకపోతున్నారు. సాయం చేయాలని కన్నీళ్ల పర్యంతమైంది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... ధైర్యంగా ఉండు, నీ చదువుకు నేను సాయం చేస్తానని అన్నారు. అంగన్‌వాడీనుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు కుటుంబ పరిస్థితుల ప్రభావంతో చదువు మానుకుంటున్న విద్యార్థులను ట్రాక్ చేస్తున్నాం. ఏ ఒక్క విద్యార్థీ చదువు మధ్యలో వదిలేసి బయటకు వెళ్లకూడదు. సిస్టమాటిక్‌గా ట్రాక్ చేసి, చేయూతనందించాలన్నది తన ఆలోచనగా మంత్రి చెప్పారు. ప్రకాశంజిల్లా హనుమంతునిపాడు కెజిబివి ఒకేషనల్ విద్యార్థిని భాగ్యం మాట్లాడుతూ... నేను 990 మార్కులతో ఒకేషనల్‌లో టాపర్‌గా నిలిచాను. టెన్త్ తర్వాత చిన్నతనంలో నాకు పెళ్లిచేశారు. మేం అయిదుగురు ఆడపిల్లలం. టెన్త్‌లో చిన్నవయసులో పెళ్లి చేయడంతో చదువు మానేసి ఆరేళ్ల తర్వాత ఇంటర్ ఒకేషనల్‌లో చేరి టాపర్‌గా నిలిచాను. చదువు జీవితాన్ని మార్చగలదని నమ్మి మళ్లీ కాలేజీకి వెళ్లాను. ఇప్పుడు డిగ్రీ చదవాలని అనుకుంటున్నాను, సాయమందించాలని కోరింది.

### నా బలం ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్

కాకినాడ జిల్లా శంఖవరం ఏపి మోడల్ స్కూలు విద్యార్థిని స్వాతి మీ విద్యార్థి జీవితంలో మరువలేని జ్ఞాపకం ఏమిటని అడగ్గా మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... నేను ఎప్పుడూ బట్టీ కొట్టలేదు. నా బలం అప్లికేషన్, ఎగ్జిక్యూషన్, క్రిటికల్ థింకింగ్ అన్నారు. స్వాతి మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను గుర్తించి మీరు మద్దతునిస్తున్నారు. సమాజంలో మార్పుకోసం మంచి పాలసీలు తెచ్చేందుకు నేను ఐఏఎస్ కావాలనుకుంటున్నాను. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో ఇప్పుడు జెఇఇ, మెయిన్స్‌కు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఐఐటి కోచింగ్ ఇవ్వాలని కోరారు.

తమ గ్రామంలో స్కూలుకెళ్లే రోడ్డు దశాబ్ధాలుగా పాడైపోయింది. బాగు చేయించాలని విన్నవించింది. మంత్రి లోకేష్ స్పందిస్తూ... 3, 4 నెలల్లో రోడ్డు వేయిస్తా. అన్నీ చేయాలనే తపన ఉంది. రిసోర్స్‌కు అనుగుణంగా ఒక్కొక్కటిగా చేపడతాం. ప్రస్తుతం స్టేట్ హైవేస్‌ని తీసుకున్నాం. గ్రామీణ రోడ్లపై కూడా దృష్టిసారిస్తామని చెప్పారు. విశాఖ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజియో థెరపీ విద్యార్థి శ్రీహర్ష మాట్లాడుతూ... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, టెక్స్ట్ బుక్స్ ఉపయోగకరంగా ఉన్నాయి.

నా తండ్రి పెరాలసిస్‌తో చిన్నప్పుడు చనిపోయారు. దాంతో హెల్త్ అవేర్‌నెస్, ఫిజికల్ వెల్‌నెస్ ముఖ్యమని గ్రహించి నేను ఫిజియో థెరపీ కోర్సులో చేరాను. విద్యార్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లాసుతోపాటు మెంటల్ హెల్త్ అవేర్‌నెస్ కూడా కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

# ప్రైవేటు స్కూళ్లను మించి ప్రభుత్వ స్కూళ్లు!

- లోకేష్ చేతుల 'షైనింగ్ స్టార్స్' అందుకోవడం గర్వంగా ఉంది
- భవిష్యత్‌లోనూ షైనింగ్ స్టార్స్ అవార్డులు కొనసాగించాలి
- ప్రభుత్వ పాఠశాలల ద్వారానే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యం
- ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు పోయింది
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో విద్యార్థులు, తల్లిదండ్రుల భావోద్వేగం





తాడేపల్లి (చైతన్య రథం) ప్రైవేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలంటే చిన్నచూపు పోయిందని, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డులు అందుకోవడం గర్వంగా ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని సీఎస్ఆర్ కల్యాణ మండపంలో పది, ఇంటర్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు.





*"ఈ మార్కులు నా ఘనత మాత్రమే కాదు.. నా తల్లిదండ్రులు, అధ్యాపకుల మార్గదర్శకంలోనే సాధించాను. ముఖ్యంగా మా జగదీష్ సార్, ప్రమీలా మేడమ్ ఎంతో ప్రోత్సహించారు. ఇందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ద్వారా మమ్మల్ని గుర్తించిన విద్యా మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఒకేషనల్ కాలేజీల్లో అనేక వసతులు కల్పించారు. మధ్యాహ్న భోజన పథకంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందించారు. లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకోవడం గర్వంగా ఉంది. సీఏ చదవడం, తల్లిదండ్రులను బాగా చూసుకోవడమే నా లక్ష్యం.*

**సి. అనూష, ఇంటర్ ఒకేషనల్ విద్యార్థిని**
**మార్కులు:988/1000 (ఆఫీస్ అసిస్టెంట్ షిప్)**
**గవర్నమెంట్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, కుప్పం, చిత్తూరు జిల్లా**



*మా కుమార్తె రూపాయి ఖర్చు లేకుండా చదువుకుంది. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తోంది. విద్యకూడా బాగుంది. విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా మా పాప అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. మా అమ్మాయికి 988 మార్కులు వచ్చాయి. ఇందుకు చాలా గర్వంగా ఉంది. లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.*

**అరుణమ్మ, విద్యార్థిని అనూష తల్లి,**
**కుప్పం, చిత్తూరు జిల్లా**




*ఇంటర్‌లో నాకు 991 మార్కులు వచ్చాయి. నారా లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. నేను పదో తరగతి రెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివాను. నా తల్లి దండ్రుల సహకారంతోనే ఇన్ని మార్కులు వచ్చాయి. అదే విధంగా ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలు కూడా కారణం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంవల్లే మేం ఇంతముందుకు రాగలిగాం. మా అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయునికి ధన్యవాదాలు. మా నాన్న హార్ట్ పేషెంట్. అందుకే నేను కార్డియాలజిస్ట్ కావాలనుకుంటున్నా. నాకు లాంగ్ టర్మ్ కోచింగ్ అందించాలని నారా లోకేష్‌ని కోరుతున్నా.*

**షేక్.చాందిని, ఇంటర్ విద్యార్థిని, మార్కులు: 991/1000 (బైపీసీ)**
**గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కాలేజీ, కదిరి, శ్రీసత్యసాయి జిల్లా**



*మా పాప మంచి మార్కులతో మాకు పేరు తెచ్చినందుకు సంతోషంగా ఉంది. ఇక్కడకు వచ్చి నారా లోకేష్ చేతులమీదుగా అవార్డు అందుకునే అవకాశం కల్పించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నా.*

**షేక్ అమ్మజాన్, విద్యార్థిని చాందిని తల్లి,**
**కదిరి, శ్రీసత్యసాయి జిల్లా**



*షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం నిర్వహణపట్ల ముందుగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. నాకు ఇంటర్‌లో 990 మార్కులు వచ్చాయి. గవర్నమెంట్ సెక్టార్‌లో ఇదే అత్యధికం. మా తండ్రి కృష్ణారావు ప్రభుత్వ టీచర్. నా చదువు మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థలోనే కొనసాగించాను. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, 50 రోజుల సంకల్ప్ కార్యక్రమం బాగా దోహదపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారికి ఓవరాల్ డెవలప్‌మెంట్ ఉంటుందనే నా అభిప్రాయం. మా కుటుంబంలో అందరూ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ప్రభుత్వ అధికారులయ్యారు. ఆ స్ఫూర్తితోనే నేను కూడా చదువుకున్నాను. సివిల్ సర్వెంట్ కావాలనేది నా లక్ష్యం. ప్రజలకు సేవ చేస్తాను. మా పాఠశాలకు ఇప్పటికే మూడుసార్లు స్టేట్ అవార్డు వచ్చింది. మంత్రి లోకేష్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని కోరుకుంటున్నాను.*

**సీహెచ్ అనన్యశ్రీ, ఇంటర్ విద్యార్థిని**
**మార్కులు: 990/1000 (ఎంపీసీ)**
**ఏపీ మోడల్ స్కూల్ (ఓవీ పేట), టెక్కలి, శ్రీకాకుళం జిల్లా**



*నేను పనిచేస్తున్న పాఠశాలలోనే మా పాప చదువుకుంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ రావడం మంచి పరిణామం. లోకేష్ ఆలోచనలతో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారు. ఇది చాలా ఆనందదాయకం. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, వంద రోజుల యాక్షన్ ప్లాన్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి బాగా ఉపయోగపడ్డాయి. నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ముందు నో వేకన్సీ బోర్డులు రావాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారికి షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.*

**సీహెచ్ కృష్ణారావు, అనన్యశ్రీ తండ్రి, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా**



*ఇటీవల పదో తరగతి పరీక్షల్లో నాకు 593 మార్కులు వచ్చాయి. నారా లోకేష్ చేతులమీదుగా షైనింగ్ స్టార్ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్‌లో కూడా ఈ అవార్డులు ఇవ్వాలి. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం కార్యక్రమాలు అమలుచేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో సహకరిస్తారు.*

**ఎన్.చిద్విలాస్, టెన్త్ విద్యార్థి, మార్కులు: 593/600**
**మున్సిపల్ హైస్కూల్ (మెట్టెక్కివలస), ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా**



*ఈ విజయం నాది మాత్రమే కాదు.. టీచర్లు, పేరెంట్స్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏమైనా చేయగలరని నమ్మే ప్రతి ఒక్కరిది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో.. పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న నారా లోకేష్‌కు ధన్యవాదాలు. పేద విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, బుక్స్, మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నారు. ఎడ్యుకేషన్ పాలసీ ఈ రోజు షైనింగ్ స్టార్స్‌ను కాదు.. రేపు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించే ఎంతోమంది ప్రతిభగల విద్యార్థులను తయారుచేస్తుంది. ఐఏఎస్ కావాలనేది నా కల. ఏపీ మాక్ అసెంబ్లీలో నేను స్పీకర్‌గా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నా. ఆ ఎక్స్‌పీరియన్స్ నాకు లీడర్‌షిప్ క్వాలిటీ, కమ్యూనికేషన్ స్కిల్స్, కాన్ఫిడెన్స్ మాత్రమే కాకుండా ఫ్యూచర్‌లో ఏం కావాలనేది క్లారిటీ ఇచ్చింది. కమిటెడ్ సివిల్ సర్వెంట్‌గా మీ ముందుకు తిరిగి వస్తాను. రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తాను.*

**ఎస్ స్వాతి, టెన్త్ విద్యార్థిని**
**మార్కులు: 594/600**
**ఏపీ మోడల్ స్కూల్, శంఖవరం, కాకినాడ జిల్లా**



*టీచర్లు, ప్రభుత్వ మద్దతు, తల్లిదండ్రుల ప్రోత్సాహంవల్లే ఇన్ని మార్కులు వచ్చాయి. 100 రోజుల యాక్షన్ ప్లాన్ చాలా ఉపయోగ పడింది. మధ్యాహ్న భోజన పథకం బాగుంది. ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించడం వల్లే 591 మార్కులు వచ్చాయి.*

**పెద్దింటి భువనశ్రీ, టెన్త్ విద్యార్థిని**
**మార్కులు: 591/600**
**గవర్నమెంట్ హైస్కూల్, పాలకొండ,**
**పార్వతీపురం మన్యం జిల్లా.**



*ప్రభుత్వ పాఠశాలల్లో వంద రోజుల యాక్షన్ ప్లాన్ చాలా బాగుంది. దీనిని కొనసాగించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల సపోర్ట్ కూడా చాలా బాగుంది. ఇదేవిధంగా గవర్నమెంట్ స్కూల్స్‌ను ఇంప్రూవ్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. ప్రైవేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పాఠశాలలంటే చిన్న చూపు చూసేవారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలంటే గౌరవం పెరిగింది. ఇందుకు లోకేష్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.*

**దీప, చిద్విలాస్ బంధువు,**
**ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా**

చైతన్యరథం



# యువనేతకు ఘన స్వాగతం

విశాఖపట్నం (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం రాత్రి విశాఖపట్నం చేరుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరవుతున్న విశాఖ సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ప్రారంభ స్నాతకోత్సవం నేడు పెద్దఎత్తున జరగనుంది. స్నాతకోత్సవానికి హాజరుకానున్న మంత్రి లోకేష్.. సోమవారం రాత్రికే విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖలో మంత్రి లోకేష్‌కు కూటమి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అదే సందర్భంలో తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


























చైతన్యరథం

# వ్యవసాయంలో సాంకేతిక విప్లవానికి శ్రీకారం

- శాస్త్రీయ సాగుతోనే స్థిరమైన ఆదాయం
- ఆదాయం పెంచడమే ప్రభుత్వ సంకల్పం
- ఎరువులు, విత్తనాల సరఫరాలో పారదర్శకత
- విత్తన కంపెనీల బకాయిలు చెల్లించాం

రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదు

- 20 రోజుల్లోనే 15 లక్షలకుపైగా బస్తాల పంపిణ
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- గుంటూరు ఎన్జీ రంగా వర్శిటీలో ఏరువాక పౌర్ణమి

గుంటూరు (చైతన్యరథం): రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది..రైతుకు భరోసా కల్పించి వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకురావడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



సోమవారం గుంటూరులో లాంఫాంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని పొలంలో ఎద్దుల అరక దున్ని మంత్రి ప్రారంభించారు.

వ్యవసాయానికి తొలి పండుగ అయిన ఏరువాకను గుంటూరులో నిర్వ హించడానికి ప్రత్యేక కారణం ఉంది.. రైతాంగానికి గుంటూరు జిల్లాతో అవినాభావ సంబంధం ఉన్నందున ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్రంగా దెబ్బతిన్న వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబా బు రెండేళ్లలో గాడిలో పెట్టగలిగారు. రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అనుసంధా నం వంటి అన్ని అంశాల్లో ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం, నీటిపారుదల వంటి కీలక రంగాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. రైతుకు ఉప యోగపడే అనేక పథకాలను నిలిపివేశారని, విత్తన కంపెనీలకు వందల కోట్ల బకాయిలు పెట్టి విత్తన సరఫరా వ్యవస్థను దెబ్బ తీశారని అన్నారు. గత ప్రభుత్వ బకాయిలను దశలవారీగా చెల్లించి రాయితీపై రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టిందని, కేవలం 20 రోజుల్లోనే ఈ యాప్ ద్వారా 15 లక్షలకు పైగా ఎరువుల బస్తాలు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు.

**రాజధాని రైతులను జగన్ మనుషుల్లా గౌరవించారా?**

రైతులకు చేస్తున్న సంక్షేమాలను చూసి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు మైండ్ పనిచేయడం లేదు. ఐదేళ్లు రాజధానిని నిర్వీర్యం చేసి రైతుల త్యాగాలను అవమానించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను ఒక్కరోజైనా మనుషుల్లా గౌరవించా రా? అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో సైతం అమరావతికి మద్దతుగా ఒక్క మాట మాట్లాడని వారు ఇప్పుడు రైతుల ప్రేమ కోసం వస్తున్నట్లు నటించడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎమ్మెల్యేలు ధూళ్లిపాళ్ల నరేంద్ర, బూర్ల రామాంజనేయులు, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మ న్ శ్రీనివాసరెడ్డి, యూనివర్సిటీ వీసీ సత్యన్నారాయణ, వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి భూ కబ్జా

- గత ప్రభుత్వంలో 350 ఎకరాలు స్వాహా
- నిరుపేదల భూములు కూడా నొక్కేశారు
- ఫిర్యాదుతో విచారణ.. నిజమేనని నిర్ధారణ
- కలెక్టర్ ఆదేశాలతో తిరిగి స్వాధీనం

కడప (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన కబ్జాలు, ఆక్రమణలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా కడప జిల్లా రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాధరెడ్డి ఏకంగా 350 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ వెలుగు చూసిం ది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రెవెన్యూ రికార్డులు, వెబ్‌ల్యాండ్ డేటాను మార్చేసి.. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కొట్టేశారు. స్థానికుల ఫిర్యాదుతో విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు.. వైసీపీ ఎమ్మెల్యే కబ్జా నిజమేనని తేల్చారు. కడప జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు జరిపిన విచారణ లో ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. పాత అడంగ ల్, డీకేటీ, ప్రొఫార్మా రికార్డుల్లో ఉన్న వివరాలకు, వెబ్‌ల్యాండ్‌లో నమోదైన పేర్లకు ఏమాత్రం పోలిక లేకపోవడాన్ని గుర్తించారు. వెబ్‌ల్యాండ్‌లో భూమి యజమాని పేరు మారినా దానికి సంబం ధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు గానీ, సేల్ డీడ్లు గానీ లేవు. గతంలో పోరంబోకు, అటవీ భూములుగా ఉన్న ల్యాండ్.. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యుల పేర్ల మీదకు మారింది. పాత అడంగల్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలాన్ని.. ప్రైవేటు వ్యక్తుల అనుభంలో ఉన్నట్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేశారు. ఇలా మార్చడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవు. అధికార బలంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి.. అక్రమంగా మ్యుటేషన్లు చేసినట్లు ఈ వ్యవహారంపై విచారణ చేసిన రెవెన్యూ సిబ్బంది గుర్తించారు. మొత్తం 350 ఎకరాల్లో చాలావరకు ప్రభుత్వ భూములు ఉండగా.. నిరుపేద లకు ఇచ్చిన అసైన్డ్, చుక్కల భూములను కూడా వైసీపీ ఎమ్మెల్యే కబ్జా చేశారని రెవెన్యూ అధికారులు సమర్పించిన నివేదికలో ధృవీకరించారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని తేలడంతో వెంటనే స్పందించిన కడప జిల్లా కలెక్టర్.. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆర్డర్ తో రంగంలోకి దిగిన అధికారులు వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో మార్పు లు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ఫెన్సింగ్‌లు తొలగించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు. వైసీపీ హయాంలో కడప జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భూ దోపిడీకి ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే అని.. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే ప్రతి నియోజకవర్గంలోనూ వేలాది ఎకరాల భూ కుంభకోణాలు బయటపడతాయని అంటున్నారు.



## కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు మేలు

- వ్యవసాయ రంగ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం
- రూ.58 వేల కోట్లతో బడ్జెట్ దేశానికే ఆదర్శం
- పోలవరం పూర్తి చేసి రైతాంగానికి అంకితమిస్తాం
- ఏరువాక కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో రైతాంగం సంక్షే మానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం రూరల్ మండలం బుద్దాలపాలెంలో నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో పాల్గొ న్నారు. రైతులతో కలిసి భూదేవికి పూజలు చేశారు. వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి దుక్కి దున్ని విత్తనాలు చల్లారు. రైతులకు ఎరువు లు, విత్తనాల బస్తాలను పంపిణీ చేశారు. బుద్దాలపాలెంకు రోడ్డు మంజూరైందని..త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ ఇంటింటికీ కొళాయి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. బందరు పోర్టు వీలైనం త త్వరగా పూర్తి చేసి స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతు, వ్యవసాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధం గా రూ.58 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబు దేనన్నారు. బందరు నియోజకవర్గంలోని



రూ.3 కోట్లతో సాగునీటి కాలువలను అభివృద్ధి చేశాం. ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేశాం. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని వివరించారు. పొరుగు రాష్ట్రం ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టును పాడుబెట్టాలని ప్రయత్నిస్తే.. కూటమి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు పనులు వేగం పెంచాం. వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తామని తెలిపారు. మొన్నటి వరకు అమరావతి వద్దు మూడు రాజధాను లు కావాలన్న వారు ఇప్పుడు అమరావతిని ఉద్ధరిస్తామంటూ రాజకీయం చేయాలని ప్రయత్నిస్తే రైతులంతా తిరగబడి పరిగెత్తించి మరీ కొట్టారు. ఇలాంటి దుర్మార్గుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## రైతును రాజు చేయడమే సీఎం సంకల్పం

- విత్తనం నుంచి విక్రయం వరకు అండ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- రామాయపాలెంలో ఏరువాక కార్యక్రమం
- నాగలి పట్టి దుక్కి దున్నిన మంత్రి

కొండపి (చైతన్యరథం): రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని మంత్రి డోలా బాల వీరాంజ నేయస్వామి స్వామి పేర్కొన్నారు. సోమవారం కొండపి నియోజక వర్గం మర్రిపూడి మండలం రామాయపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజాబాబుతో కలిసి సాంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వ హించి నాగలి పట్టి దుక్కి దున్ని ఏరువాక కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద రూ.20 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. 2014-15లో రైతు రథాలు పథకం కింద ట్రాక్టర్లు ఇచ్చాం. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక తను ప్రోత్సహిస్తూ యంత్రాలను సబ్సిడీతో ఇస్తున్నాం. సాగు ఖర్చు తగ్గించి



ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకున్తున్నట్లు తెలిపారు. మర్రిపూడి మండలంలో తాగునీరు, సాగునీటి సదుపాయానికి అన్నీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

చైతన్యరథం



# విశాఖలో రాష్ట్రపతి పర్యటనకు సన్నాహాలు

- నేడు ట్రైబల్ వర్సిటీ స్నాతకోత్సవానికి హాజరు
- హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష
- పల్లా శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాట్ల పరిశీలన

విశాఖపట్నం(చైతన్యరథం): భారత రాష్ట్రపతి విశాఖ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభ స్నాతకోత్సవానికి వస్తున్న సందర్భంగా ఏర్పాట్లపై మంగళవారం హోంమంత్రి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమీక్షించారు. వేడుకలకు వేదికైన వీ-కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించి జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. స్టేజీ మౌలిక సదుపాయాలు, భద్రత, ప్రోటోకాల్ అమలు, ప్రముఖులకు సీటింగ్ ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సౌకర్యాలు, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ప్రతిస్పందన, అగ్నిమాపక భద్రతా వ్యవస్థల పై సమీక్షించారు. ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మంగళవారం జరగనున్న స్నాతకోత్సవానికి గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొ

# పొగాకు రైతుల ప్రయోజనాలు కాపాడతాం

- కనిష్ఠం కిలో రూ.200 తగ్గకుండా చర్యలు
- కష్ట కాలంలో కంపెనీలు ముందుకురావాలి
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

మద్దిపాడు/ఒంగోలు(చైతన్యరథం): పొగాకు రైతుల ప్రయోజ నాలను కాపాడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కిలో పొగాకును కనీసం రూ.200కు తగ్గకుండా కొనుగోలు చేసి రైతులకు గిట్టుబా టు కల్పించాలని పొగాకు కొనుగోలుదారులను కోరారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రాన్ని సోమవారం సందర్శించిన మంత్రి, కొనుగోలు ప్రక్రియను పరిశీ లించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేలం నిర్వహణ, ధరల పరిస్థితి, కొనుగోళ్ల తీరుపై అధికారులను అడిగి తెలుసుకు న్నారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కొనుగోలు సంస్థల ప్రతినిధు లతో అత్యవసర సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు చేపట్టారని తెలిపారు. 29 పొగాకు కొనుగోలు కంపెనీలు ఉన్నప్పటికీ వేలంలో కేవలం 9 నుంచి 10 కంపెనీలు మాత్రమే పాల్గొంటున్నాయని తెలిపారు. అన్ని కంపెనీలు తప్పని సరిగా వేలాల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వేలం కేంద్రాల్లో బిడ్లు లేకుండా ఉండే పరిస్థితి తలెత్తకుండా పర్యవేక్షించాలని సూచించారు. పొగాకు రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వం, కొనుగోలు సంస్థలపై ఉందన్నారు. ఏ కంపెనీ రోజుకు ఎంతమేరకు కొనుగోలు చేయాలన్న నిబంధనలను అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పొగాకు కొనుగోలు సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# వెలిగొండను నాశనం చేసింది జగన్‌రెడ్డే

మంగళగిరి(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టును తానే పూర్తి చేశామని, చంద్రబాబు ఆ క్రెడిట్‌ను దొంగిలిస్తున్నట్లు గొడ్డలి పార్టీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ మండిపడ్డారు. తనకు రాజకీయ మనుగడ లేకుండా పోతుందనే భయంతోనే జగన్‌రెడ్డి ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జగన్‌రెడ్డికి ఉన్న శవ రాజకీయాల క్రెడిట్‌ను చోరీ చేసేంత స్థాయి టీడీపీకి లేదు. తండ్రి శవంతో రాజకీయం చేయడం, కోడికత్తి డ్రామాలు ఆడటం, సొంత బాబాయ్‌ను చంపేసి అధికారంలోకి రావడం మాత్రమే జగన్‌రెడ్డి అసలైన క్రెడిట్. ఆయన క్రెడిట్ ఏమి టో తెలుగు ప్రజలకు పూర్తిగా తెలుసుకోబట్టే మొన్నటి ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసి బుద్ది చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు అనేది ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల రైతులకు, ప్రజలకు ఒక వరప్రదాయిని. 4.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 18 లక్షల మందికి తాగునీరు అందించే ఈ మహా ప్రాజెక్టుకు 1996లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఒక్క 2014-19లో రూ.1,500 కోట్లు వెలిగొండ ప్రాజెక్టుకు ఖర్చు చేశారు. జీఓ 40 ద్వారా మరో రూ.1,041 కోట్లకు అనుమతులు ఇచ్చి పనులను పరుగులు పెట్టించారు. నాడు రెండు టన్నెళ్లలో టన్నెల్ బోరింగ్ మెషిన్ల ద్వారా పూర్తిస్థాయిలో పనులు జరిపించారని గుర్తుచేశారు.



- పూర్తికాకుండానే జాతికి అంకితం చేశాడు
- ఐదేళ్ల పాలనలో గొడ్డలి పార్టీ ఏం చేసింది?
- ప్రాజెక్టు పనులను పూర్తిగా అటకెక్కించారు
- శవరాజకీయాలు, అబద్ధాలే ఆయన క్రెడిట్
- నేడు శరవేగంగా పనులు జరుగుతున్నాయి
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

**వెలిగొండపై వైఎస్, జగన్‌రెడ్డిలది చారిత్రక ద్రోహం**

గతంలో వైఎస్ సీఎంగా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టు ఆయ కట్టును పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది. 4.34 లక్షల ఎకరాలకు నీరందించాల్సిన ప్రాజెక్టును కేవలం 1.19 లక్షల ఎకరాలకు కుదించే ప్రయత్నం చేశారు. 11 మీటర్లు ఉండాల్సిన టన్నెల్ సైజును 7 మీటర్లకు తగ్గించాలని చూశారు. నాడు కందు ల నారాయణరెడ్డి చేసిన సుదీర్ఘ పాదయాత్రకు భయపడి వైఎస్ దిగివచ్చి తొమ్మిది మీటర్ల నిడివితో రెండో టన్నెల్‌కు అనుమతి ఇవ్వక తప్పలేదు. ఇక 2019లో అధికారంలోకి వచ్చిన "గొడ్డలి పార్టీ" అధినేత జగన్‌రెడ్డి ప్రాజెక్టును అటకెక్కించాడు. చంద్రబాబు సారథ్యంలో ప్రాజెక్టు 80 శాతం పూర్తికాగా మిగిలి ఉన్న కేవలం 20 శాతం పనులను కూడా పూర్తి చేయకుండా జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు మొద్దు నిద్రపోతూ వెలిగొండను గాలికొదిలేశాడని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో టన్నెళ్ల నుంచి మట్టిని పద్ధతిగా బయటకు తరలిస్తే.. జగన్ హయాంలో టన్నెల్ లోపల ఇష్టారా జ్యంగా బ్లాస్టింగ్ చేశారు. టన్నెల్-2 నుంచి తీసిన మట్టిని బయ టకు పంపకుండా అప్పటికే పూర్తయిన టన్నెల్-1లోకి ఎత్తిపోశా రు. రెండు టన్నెళ్లకు బొక్కలు పెట్టడం వల్ల అక్కడ ఏకంగా 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి దంపేలా పేరుకుపోయింది. టన్నెల్-1 లైనింగ్ పనిని అలాగే వదిలేశారు. జగన్‌రెడ్డి తోలిన ఈ మట్టిని ఇప్పుడు టన్నెల్ నుంచి తొలగించడానికే అధికారులకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. ఇంకా రూ.5,000 కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉండగానే, టన్నెల్-2లో మరో 7 కిలోమీటర్ల లైనింగ్ మిగిలి ఉండగానే 2024 ఎన్నికల ముందు వెలిగొండ ప్రాజెక్టు పూర్తయిపోయిందంటూ జాతికి అంకితం చేయడం ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలను నిలువునా వంచిం చడమేనని ధ్వజమెత్తారు.

**సాగునీటి రంగాన్ని కుప్పకూల్చిన గొడ్డలి పార్టీ**

2014-19లో టీడీపీ ప్రభుత్వం సాగునీటి రంగానికి ఏకంగా రూ.68 వేల కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో 3 శాతం నిధులు కూడా సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయలేదు. వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3,500 కోట్లు కేటాయించినట్లు దొంగ లెక్కలు చూపి కేవలం రూ.600 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఇసుక అక్రమ సంపా దన కోసం అన్నమయ్య ప్రాజెక్టును కొట్టుకుపోయేలా చేసి 39 మంది ప్రాణాలు తీయడం, తుంగభద్ర, పులిచింతల, ఎర్రకాలువ, పించా డ్యామ్‌లు దెబ్బతిన్నా కనీసం పట్టించుకోకపోవడం జగన్ రెడ్డి పాలనా వైఫల్యానికి నిదర్శనం. ఇలా రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులను సర్వనాశనం చేసి ఈరోజు ప్రాజెక్టుల క్రెడిట్ నాదంటే ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

**నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండ**

వెలిగొండ ప్రాజెక్టు నమ్ముకుని సర్వస్వం కోల్పోయిన 7,555 మంది నిర్వాసితులకు జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఒక్క రూపా యి కూడా నష్టపరిహారం ఇవ్వకుండా నట్టేట ముంచాడు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇప్పటివరకు 2,351 మంది నిర్వాసితులకు రూ.300 కోట్ల పరిహారం నేరుగా చెల్లిం చింది. మిగిలిన బాధితులకు కూడా న్యాయం చేసేందుకు మరో రూ.603 కోట్లు చెల్లించేందుకు అనుమతులు మంజూరు చేసిం ది. ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి అవుతుండటం, తమకు న్యాయం జరుగుతుండటంతో నిర్వాసిత కుటుంబాలు నేడు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వెలిగొండ పనులకు సరికొత్త ఊపు వచ్చింది. వెలిగొండపై రూ.1,500 కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనుల ను, రూ.456 కోట్లతో పూర్తి చేస్తోంది. ఫీడర్ కెనాల్లో మిగిలి పోయిన 45 వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనుల్లో ఇప్పటికే 28 వేల క్యూబిక్ మీటర్ల పని విజయవంతంగా పూర్తయింది.

**శరవేగంగా జరుగుతున్న పనులు**

నల్లమల సాగర్ ముంపు నివారణ కోసం 9.6 కిలోమీటర్ల మేర పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయి. ఇటీవల మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లను పూడ్చివేసి జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను విజయవంతంగా పూర్తి చేసి లైనింగ్ పనులు జరుపుతు న్నారు. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల చొప్పున రికార్డు స్థాయిలో లైనింగ్ పనులు జరుగుతుండగా, గ్యాంట్రీల సంఖ్యను మరింత పెంచి అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయడానికి అధికారులు శ్రమిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం 745 మీటర్ల బెంచింగ్, 705 మీటర్ల లైనింగ్ పనులు మాత్రమే జరిగితే.. కూటమి ప్రభుత్వం వచ్చాక రికార్డు స్థాయిలో 6,579 మీటర్ల బెంచింగ్, 2,544 మీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేశాం. దీనిని బట్టే ఎవరికి చిత్తశుద్ధి ఉందో ఎవరు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారు. జూలై నెలలో రైతులకు తొలిదశ నిర్మాణం పూర్తి చేసే సాగునీరు ఇచ్చే లక్ష్యంతో శరవేగం గా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# పారిశ్రామిక, ఉద్యానవన హబ్‌గా రాయలసీమ

- రాష్ట్ర పెట్టుబడుల్లో మూడో వంతు సీమకే
- యువతకు భారీగా ఉద్యోగావకాశాలు
- వైసీపీ పాలనలో పరిశ్రమలను వెళ్లగొట్టారు
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో రాయలసీమ రతనాల సీమగా మారుతుందని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రాయలసీమను కరువులు, వలసలకు నిలయంగా కాకుండా పారిశ్రామిక, వ్యవసాయ, ఉద్యానవన అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గత రెండేళ్ల కాలంలో రాయలసీమ లో భారీఎత్తున పరిశ్రమలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సాగునీటి పనులు చేపట్టడం ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గత 24 నెలల్లో సుమారు 240 పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల ద్వారా రూ.5.33 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సమకూరాయని, రాష్ట్రానికి వస్తున్న మొత్తం పారిశ్రామిక పెట్టుబడుల్లో దాదాపు మూడో వంతు రాయలసీమ ప్రాంతానికే దక్కుతున్నాయని చెప్పారు. ఈ పెట్టుబడుల ఫలితంగా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రూ.1000 కోట్ల పెట్టుబడితో సుమారు మూడు వేల మందికి ఉద్యోగాలు కల్పించే పరిశ్రమకు శంకుస్థాపన జరిగిం దని గుర్తుచేశారు. అలాగే తిరుపతిలో రూ.2,508 కోట్ల పెట్టుబడి తో రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇతర రాష్ట్రానికి వెళ్లాల్సిన ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చొరవతో ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చామని తెలిపారు. ఈ యూనిట్‌ను ఏడాది వ్యవధిలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుం దని వెల్లడించారు. సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో రూ.15,800 కోట్ల పెట్టుబడితో ఏఎంసీఏ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటవుతుందని చెప్పారు. ఇది దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక రక్షణ రంగ ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 7,500 ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు అనేక అనుబంధ పరిశ్రమలు కూడా ఏర్పడతాయని తెలిపారు. రానున్న రోజుల్లో పుట్టపర్తిలో లక్షా యాభై వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామిక వర్గాలు పెద్దఎత్తున పెట్టు బడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. సత్యసాయి జిల్లాలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్, బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టు, కడప జిల్లాలో అదానీ సంస్థ ఆధ్వర్యంలో రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ ప్రాజెక్టు, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో స్పేస్ సిటీ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయని వివరించారు. ఓర్వకల్లులో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా సాగుతోందని, ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని, రిలయన్స్ సంస్థకు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా త్వరలో పూర్తి కానుందని తెలిపారు.

సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మండిపడ్డారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చు చేయగా, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం రూ.2 వేల కోట్లు కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదని విమర్శిం చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండేళ్లలోనే రూ.రూ.12,484 కోట్లకు పైగా వ్యయం చేసి హంద్రీ-నీవా సహా పలు ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసిందని తెలిపారు. రాయలసీమను లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులతో దేశంలోనే అతిపెద్ద ఉద్యానవన కేంద్రంగా అభివృ ద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్‌కు మళ్లీ ప్రాధాన్యం కల్పించామని పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో పరిశ్రమలను బెదిరింపులు, కమిషన్ల కోసం వేధించడం వల్ల అనేక పెట్టుబడిదారులు వెనక్కి వెళ్లిపోయారని ఆరోపించారు. కొలిమిగుండ్ల ప్రాంతంలో అల్ట్రా టెక్ సిమెంట్ పరిశ్రమ గతంలో వెనక్కి వెళ్లిపోయిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో అల్ట్రాటెక్‌తో పాటు రామ్కో సిమెంట్స్ రెండో యూనిట్ ఏర్పాటవుతోందని తెలిపారు. రాయలసీమలో పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానవన రంగ అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో కడప ప్రజల స్టీల్ ప్లాంట్ కల సాకారం

- రెండుసార్లు మాట ఇచ్చి జగన్‌రెడ్డి మడమతిప్పారు
- ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా వేయని సీమ ద్రోహి
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ధ్వజం

మంగళగిరి(చైతన్యరథం): రాయలసీమ ప్రజల దశాబ్దాల కల కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగ వంతం చేసిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం లో వివరాలు వెల్లడించారు. ఉత్తరాంధ్రకు విశాఖ స్టీల్ ఎలాగో.. రాయలసీమకు కడప స్టీల్ ప్లాంట్ అలాంటిదని పేర్కొన్నారు. జూలై 3న రూ.16,350 పెట్టుబడితో 3 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన జరుగబోతుందని వివరించారు. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు శంకుస్థాపన చేసిన జగన్‌రెడ్డి ఒక్క ఇటుకైనా పేర్చారా అని ప్రశ్నించారు. "దాదాపు రెండు దశాబ్దాల క్రితమే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి జమ్మలమడుగు ప్రాంతంలో గాలి జనార్ధన్ రెడ్డికి 14,000 ఎకరాలు బ్రాహ్మణి స్టీల్ పేరుతో ఇచ్చారు. 10,000 ఎకరాలు బ్రాహ్మణి స్టీల్, 4,000 ఎకరాలు విమానాశ్రయానికి కేటాయించారు. ఈ భూమిని చూపించి వేల కోట్ల రుణం తీసుకుని ఒక్క ఇటుక పేర్చలేదు. 2019, 2023 జగన్ ఎన్నికల ప్రచారంలో రెండు సార్లు కడప స్టీల్ ప్లాంట్‌కు జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అయినా ఐదేళ్లు ఒక్క ఇటుక కూడా నిర్మించలేదు. రాయలసీమ ప్రాంత ప్రథమ ముద్దాయి ద్రోహి జగన్‌రెడ్డి. నీరు, ఉపాధి అన్ని విషయాల్లో ఈ ప్రాంతా నికి తీవ్ర అన్యాయం చేశారు. కూటమి ప్రభుత్వంలో నేడు జూలై 3న రూ.16,350 పెట్టుబడితో 3 మిలియన్ టన్నుల సామర్థ్యం తో కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. అలానే 2028లోపు పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కేంద్ర ప్రభుత్వ సాకారంతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేస్తోంది. జగన్‌రెడ్డి పులివెందులలో ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చారా? పులివెందులకు జగన్ రెడ్డి తీసుకొచ్చింది ఒక్కటే ఫిష్ ఆంధ్ర.. అది కూడా పట్టుమని 10 రోజులు కూడా నడపలేదని వ్యాఖ్యానించారు.

### సీమపై మాట్లాడే నైతిక హక్కు గొడ్డలి పార్టీకి లేదు

"సీఎం చంద్రబాబు బ్రాండ్, నారా లోకేష్ కృషితో నేడు వెనుకబడిన రాయలసీమ ప్రాతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం. రాయలసీమ ప్రాంతంలో అనేక పరిశ్రమలు తీసుకొ స్తున్నాం. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రూ.1800 కోట్లతో ఫైటర్ జెట్స్ తీసుకొచ్చాం. అనంతపురంలో ఎల్జీ కంపెనీని తీసుకొచ్చాం. రాయలసీమ ప్రాంతంలో విండ్, సోలార్, హైడ్రో ప్రాజెక్టులను పెద్ద ఎత్తున తీసుకొచ్చాం. ఓర్వకల్లు, కొప్పర్తిలో వేల కోట్లతో పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తున్నాం. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ అభివృద్ధి చేస్తున్నాం. గత వైసీపీ నేతలు పారిశ్రామిక వేత్తలను అవమానించారు. రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుపడ్డా రు. వైసీపీ హయంలో అవమానంతో వెనుతిరిగిన పారిశ్రామిక వేత్తలు నేడు కూటమి ప్రభుత్వ ప్రోత్సాహకాలు చూసి క్యూ కడు తున్నారు. రాళ్ల సీమగా ఉన్న రాయలసీమను అభివృద్ధి చేస్తు న్నాం. రత్నాల సీమగా మార్చుతున్నామని వివరించారు.

### అప్పుడు వైఎస్.. ఇప్పుడు జగన్ అన్యాయం చేశారు

జగన్ ఐదేళ్ల కాలంలో రాయలసీమ కేవలం రూ.2,400 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడు. నేడు హంద్రీనీవాకు రూ.4000 కోట్లు, గాలేరి నగరి సజల స్రవంతి ప్రాజెక్టు కోసం రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వైసీపీ అధికారంలోకి రాగానే గుండ్రేవుల ప్రాజెక్టును రద్దు చేసి కర్నూల్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది. ఇప్పుడు వారే రాయలసీమ నీటి కోసం పోరాడుతున్నామని అన డం సిగ్గు చేటు. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులకు ఒక్క చుక్క నీరైనా తీసుకొచ్చారా? స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు గంగ, హంద్రీనీవా ప్రాజెక్టులు ప్రారంభిస్తే.. ఆనాడు రాజశేఖర్ రెడ్డి అడ్డుపడ్డారు. పులివెందుల నియోజకవర్గానికి తాగుసాగు నీరు అందించే చిత్రవతి ప్రాజెక్టుకు 20 టీఎంసీలు నీరు అస్తే అడ్డప డ్డారు. రాయలసీమ ప్రజలకు రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.



### బహిరంగ చర్చకు గొడ్డలి పార్టీ సిద్ధమా?

రూ.3,820 కోట్లతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని జగన్ రెడ్డి ప్రారంభించి సొంత మనుషులకు కాంట్రాక్టు అప్పగించారు. జూలైలో టెండర్లు ప్రారంభిస్తే.. అక్టోబర్ నెలలో తెలంగాణకు చెందిన టీఆర్ఎస్ కార్యకర్త శ్రీనివాస్‌తో కేసు వేయించారు. దీంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆ ప్రాజెక్టును ఆపింది. త్రిసభ్య కమిషన్ రూ.2.5 కోట్లు ఫైన్ వేసింది. మీరు ఎందుకు పర్యా వరణ అనుమతులు తీసుకోలేదు. నేడు రాయలసీమ నీటి పారు దల ప్రాజెక్టులు గురించి వైసీపీ నాయకులు ధర్నాలు చేయడం కాదు.. మీ నాయకుడు జగన్‌రెడ్డి తీరుపై ధర్నా చేయాలి. 2020లో ఎన్జీటీ స్టే ఇస్తే ఎందుకు ముందుకు వెళ్లలేదు. కనీసం దరఖాస్తు కూడా చేయలేదు. 2024 వరకు రాయలసీమ ఎత్తిపో తల పథకం గురించి ఒక్క దరఖాస్తు చేయలేదు. నెల్లూరులో సోమశిల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి ధర్నాలు చేస్తున్న నాయకులు అసలు వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. 8.11. 2023న వైసీపీ ప్రభుత్వం ఒక జీవోను తీసుకొచ్చింది. రాయల సీమ లిఫ్ట్ ప్రాజెక్టు నీరు చెన్నై తాగునీరు అవసరాలు కోసం వినియోగిస్తున్నామని అందులో స్పష్టంగా ఉంది.

సుమారు రూ. 3,820 కోట్ల రాష్ట్ర ప్రజల సొమ్మును తమిళనాడు రాష్ట్రానికి వినియోగించడానికి సిద్ధపడ్డారు. ఆనాడు తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మించినప్పుడు తమిళనాడు సీఎం ఎంజీ రామచంద్రన్‌తో అన్న ఎన్టీఆర్ క్లియర్‌గా ఒప్పందం చేసుకున్నారు. రాయలసీమ ఎత్తిపో తల పథకంపై చర్చలకు సిద్ధం. రాయలసీమ పరిశ్రమలపై చర్చలకు మేము సిద్ధం. కర్నూల్ కొండారెడ్డి బురుజు, కడప కోటిరెడ్డి సెంటర్, అనంతపురం క్లాక్ టవర్ సెంటర్ ఎక్కడైన సరై చర్చకు మేము సిద్ధం. రాయలసీమ యువతకు జగన్‌రెడ్డి ఎన్ని ఉద్యోగాలు కల్పించారు. ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించా రు అనే దానిపై మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాం. ఉత్తరాంధ్రకు విశాఖ స్టీల్ ఎలాగో.. రాయలసీమకు కడప స్టీల్ ప్లాంట్ అలాంటిది. మీరు అడ్డుకోవాలని చూస్తున్న స్టీల్‌ప్లాంట్ ఆగదు. మీ విభజన రాజకీయాలు ఇకపై చెల్లవని హెచ్చరించారు.

చైతన్యరథం

# సబ్‌స్టేషన్‌తోలో ఓల్టేజీ సమస్యలకు చెక్

## నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం: మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు(చైతన్యరథం): ప్రజలకులో ఓల్టేజీ సమస్యలు లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.3.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటివరకు 25 సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటిలో కొన్ని ఇప్పటికే ప్రజల కు అందుబాటులోకి వచ్చాయని, మిగిలినవి తుది దశలో ఉండటంతో త్వరలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. మరోవైపు యర్రగొండపాలెంలో సుమారు రూ.70 కోట్లతో ట్రాన్స్ కో 220 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం కొనసాగుతోందని, కొత్తపట్నం, తాళ్లూరులోనూ కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా ఒంగోలు నగరంలో 240 విద్యుత్ టవర్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. పీఎం సూర్యఘ ర్ పథకం ద్వారా నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియో గించే ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.1.20 లక్షల విలువైన 2 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. బీసీ వినియోగదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో రూ.98 వేల సబ్సిడీ, ఓసీ వినియోగదారులకు రూ.78 వేల సబ్సిడీ ఇస్తున్నట్లు వివరించారు. రాబోయే వ్యవసాయ సీజన్‌కు ముందే ట్రాన్స్‌ఫా ర్మర్లు, విద్యుత్ లైన్లు తదితర మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేసి రైతులకు కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. రైతులకు పగటిపూటే తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతన్నలకు మంత్రి కొలుసు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): అన్నదాతలకు గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ఒడిలో ఎన్నో శ్రమలకోర్చి అందరికీ పట్టెడన్నం పెట్టే అన్నదాతల కష్టం వెలకట్టలేనిది. ఆరోగ్యకరమైన వ్యవసాయంతో ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించేందుకు రైతన్నలు చేస్తున్న కృషిని వర్ణించలేనిది. పౌర్ణమి మాదిరి రైతన్నల జీవితాలు సకల సౌకర్యాలు, సుఖసంతోషాలు, పాడి పంటలతో పరిపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అకౌంట్లు తెరిస్తే..

# సైబర్ నేరగాళ్ల మోసపూరిత లావాదేవీలు

- ఇతర రాష్ట్రాల నుంచి బాధితురాలికి నోటీసులు
- స్వచ్ఛరథం నిధులు నొక్కిన ఎంపీడీవో
- పట్టా పుస్తకాలున్నా రెవెన్యూ సాయంతో కబ్జా
- తల్లి వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లొచ్చేలోపు
- ఆన్‌లైన్‌లో 4 ఎకరాల భూమి మాయం
- ప్రజావినతుల కార్యక్రమంలో సమస్యలు
- అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి





మంగళగిరి(చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలా పురానికి చెందిన బందారి దివ్య టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తన గోడు వెళ్లబోసుకున్నారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల జీవనోపాధి కోసం 2024లో ఒక ఆన్‌లైన్ సంస్థలో 'వర్క్ ఫ్రమ్ హోమ్' ఉద్యోగంలో చేరాను. ఆ కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి వారి సూచనల మేరకు రెండు బ్యాం కు ఖాతాలను తెరిచాను. అయితే కొద్దిరోజులకే ఆ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసపూరిత లావాదేవీలు నిర్వహిస్తున్నారు. తాను మోసపోయానని గ్రహించిన సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాను. ఈ లోపే సైబర్ నేరగాళ్లు తన ఖాతాలను ఉపయోగించి దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడటంతో ఇతర రాష్ట్రాల పోలీసులు తనకు నోటీసులు పంపుతున్నారు. మూడునెలల క్రితం ఉత్తరప్రదేశ్ పోలీసుల నుంచి నోటీసు రాగా ఆమె ఒక న్యాయవాది ద్వారా తాను నిర్దోషినని సమాధానం పంపింది. ప్రస్తుతం కోల్‌కతా పోలీసుల నుంచి విచారణకు హాజరుకావాలని మరో నోటీసు వచ్చింది. నిరుపేద కుటుంబానికి చెందిన వారిమి కావడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి విచారణలు ఎదుర్కొనే స్తోమత లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నాను. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఏపీ లేబర్ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్‌కు వినతిపత్రం ఇచ్చారు.

### ప్లాట్ల పేరుతో నమ్మబలికి సోదరుడి మోసం

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన వేజండ్ల సామ్రాజ్యం తన సమస్యను వివరిస్తూ గోడు వెళ్లబోసుకున్నారు. సర్వే నెంబర్ 39సీ/2లో 50 సెంట్ల మెట్టభూమి ఉండగా ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చాం. ఆ సమ యం లో తన సోదరుడైన బత్తుల నాగమల్లేశ్వరరావు.. ల్యాండ్ పూలింగ్ తర్వాత వచ్చే ప్లాట్లను మనమందరం సమానంగా పంచుకుందా మని నమ్మ బలికి ఆడపిల్లల దగ్గర సంతకాలు చేయించుకు న్నాడు. ఇటీవల ప్లాట్ల రిజిస్ట్రేషన్ పేరుతో బత్తుల నాగమల్లేశ్వ రరావు ప్రతిఒక్కరినీ తలా రూ.30 వేలు తీసుకురావాలని అడిగా డు. అందుకు ఒప్పుకోకపోవడంతో నాగమల్లేశ్వరరావు కుమారు డు బత్తుల సురేష్ దాడి చేసి కొట్టాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### స్వచ్ఛరథం నిధులు నొక్కిన ఎంపీడీవో

వైఎస్ఆర్ కడప జిల్లా రాజంపేట మండలం పెద్దకారంపల్లె గ్రామానికి చెందిన సింగమనేని మహేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. నందలూరు పంచాయతీరాజ్ 'స్వచ్ఛరథం' పథకం కింద టెండర్ దక్కించుకున్నాను. ఇందుకోసం ప్రభుత్వానికి రూ. 10 వేలు డీడీ రూపంలో చెల్లించాను. నిబంధనల ప్రకారం ప్రభుత్వ రికార్డుల్లో సంతకాలు చేయించుకున్న నందలూరు ఎంపీడీవో వాహన నిర్వహణ ఖర్చుల కింద రావాల్సిన రూ.50 వేలు తనకి ఇవ్వకుండా పూర్తిగా నొక్కేసారు. అలాగే 2026 ఫిబ్రవరి 21 నుంచి వాహనం ప్రారంభం కాగా, నెలకు రూ. 25,000 చొప్పున జీతం ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు ఒకసారి రూ.33,000 అకౌంట్‌లో వేసి మరోసారి యూనియన్ బ్యాంక్ ద్వారా రూ.25 వేలు చెక్కు విత్ డ్రా చేయించి.. అందులో నుంచి కూడా రూ.5,900లను ఎంపీడీవో బలవంతంగా లాక్కు న్నారు. తమకు రావలసిన డబ్బుల గురించి, కమీషన్ల గురించి ప్రశ్నించినందుకు తనని, తన తల్లిని కులం పేరుతో దుర్భాష లాడారు. అక్కడ పనిచేసే శివ అనే వ్యక్తి దాడి చేయబోయాడు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### రెవెన్యూ అండదండలతో భూ కబ్జాకు యత్నం

నంద్యాల జిల్లా అవుకు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన రాజగౌడ్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సర్వే నెంబర్ 325-2బి1లో తనకు 5 ఎకరాల సొంత భూమి ఉంది. రెవెన్యూ అధికారుల అండదండలతో కొలిమిగుండ్ల మండలం, కలవట్ల గ్రామానికి చెందిన మాటం కమలమ్మ, రాంపురం సుంక న్న అనే వ్యక్తులు ఈ భూమిని అక్రమంగా లీజుకు తీసుకున్నారు. భూమిని వదులుకోవాలంటూ వేధిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని మరొకరి పేరుపై ఆన్‌లైన్ చేశారు

మార్కాపురం జిల్లా హనుమంతునిపాడు మండలం పెద్ద గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి మురళి సమస్యను వివరిస్తూ వాలిచర్ల గ్రామం కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 445/4లో 4 ఎకరాల మెట్ట భూమి ఉంది. తల్లికి వైద్యం చేయించుకుని తిరిగి గ్రామానికి వచ్చి పొలం సాగు చేసుకుం దామని ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించగా వేరొకరి పేరు మీదకు మార్చేశారు. ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, భూమి చేజారిపోవడంతో ప్రస్తుతం తిండికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నాం. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### దారి ఆక్రమించి వీఆర్వో ఇంటి నిర్మాణం

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం అనంతంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నర్సయ్య సమస్యను వివరిస్తూ ఇంటి నెంబర్ 9/20 లో చాలా ఏళ్ళుగా ఉంటున్నాం. తమ ఇంటి పక్కనే నివసించే పెంచలయ్య వీఆర్వోగా పనిచేస్తున్నారు. ఇద్దరి ఇళ్ల మధ్య పూర్వం నుంచి దాదాపు 15 అడుగుల వెడల్పు కలిగిన రస్తా ఉంది. అయితే సుమారు 8 అడుగుల మేర దారిని ఆక్రమించి పెంచల య్య ఇల్లు నిర్మించాడు. ఇంటి ముందు భాగంలో పెద్ద గేటు కూడా ఏర్పాటు చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### స్థలం ఆక్రమణకు యత్నం..దాడి

బాపట్ల జిల్లా రేపల్లె మండలం రాజుకాల్వ గ్రామానికి చెందిన నాంచారమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తనకు భట్టిప్రోలు మండలం పెల్లెకోన గ్రామంలో వారసత్వంగా వచ్చిన నివేశన స్థలం ఉంది. స్థలాన్ని కొలిపించుకోవడానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన పురమా స్వామిబాబు, వెంకటేశ్వరరావు, పురమా కృష్ణ మూర్తి, రాజులు కలిసి తమపై దాడి చేసి కొట్టారు. భట్టిప్రోలు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా స్పందన లేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు భట్టిప్రోలు తహసీల్దార్ స్థలాన్ని కొలవడానికి వచ్చి కూడా పూర్తి చేయకుండానే వెళ్లిపోయారు. అనంతరం రేపల్లె ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా లాయర్‌ను పెట్టుకోమని సలహా ఇచ్చారే తప్ప ఆక్రమణ దారులను పిలిపించి మాట్లాడలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### 2500 ఎకరాల భారీ భూకబ్జా

అన్నమయ్య జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లి గ్రామానికి చెందిన రమాదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ తాతగారైన చెంగారెడ్డి కుమారుడు పెద్ద వెంకటరెడ్డి, చిన్న వెంకట రెడ్డిలకు చెందిన సుమారు 2500 ఎకరాల జమీందారీ భూములు ఉన్నాయి. నల్లా బాబులరెడ్డి చెంగారెడ్డి, రమణారెడ్డి, కృష్ణారెడ్డిలకు సంబంధించిన ఈ విలువైన భూములను కొంతమంది స్థానికులు కబ్జా చేసి అనుభవిస్తున్నారు. చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మదనపల్లి జేసీకి అర్జీలు ఇచ్చినా చర్యలు లేవు. కబ్జాదారుల నుంచి ప్రాణభయం ఉంది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

చైతన్యరథం

# న్యాయపాలన పరిరక్షణలో రఘునందన్‌రావు సేవలు చిరస్మరణీయం

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్
- ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమం



అమరావతి(చైతన్యరథం): రాజ్యాంగ విలువలు, న్యాయపాలన పరిరక్షణలో జస్టిస్ రఘునందన్‌రావు సేవలు చిరస్మరణీయం అని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ అభినందించారు. హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్న జస్టిస్ రఘునందన్‌రావు పదవీ విరమణ సందర్భంగా సోమవా రం హైకోర్టు మొదటి కోర్టు హాలులో ఘనంగా వీడ్కోలు కార్యక్ర మం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో లిసా గిల్ పాల్గొన్నారు. జస్టిస్ రఘునందన్‌రావు న్యాయ ప్రస్థానం, న్యాయపరమైన నిష్పాక్షికత, రాజ్యాంగ విలువలపై అచంచల నిబద్ధత, న్యాయ వ్యవస్థ ఆధునికీకరణలో ఆయన చేసిన విశిష్ట కృషిని కొని యాడారు. రాజ్యాంగ స్ఫూర్తిని, న్యాయపాలనను అత్యున్నత ప్రమాణాలతో పరిరక్షించారని పేర్కొన్నారు. రాజ్యాంగపరమైన అంశాలు, సంక్లిష్టమైన సివిల్ వివాదాలు, పన్నుల సంబంధిత కేసులు, ప్రజాప్రయోజన వ్యాజ్యాలు వంటి అనేక కీలక అంశాల్లో ఆయన వెలువరించిన తీర్పులు న్యాయవ్యవస్థకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

తన పదవీకాలంలో సుమారు 25 వేల కేసులను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశారని ప్రశంసించారు.

పరిపాలనా కమిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కమిటీ, నియామకాలు, బదిలీలు, న్యాయస్థానాల కంప్యూటరీకరణ,ఆర్థిక వ్యవహారాలు, హైకోర్టు పరిపాలన తదితర కీలక కమిటీలలో ఆయన పోషించిన పాత్ర ఆంధ్రప్రదేశ్ న్యాయవ్యవస్థ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు.

### హక్కుల పరిరక్షణే అత్యున్నత ధర్మం: రఘునందన్‌రావు

వీడ్కోలు సందర్భంగా జస్టిస్ రఘునందన్‌రావు మాట్లాడుతూ న్యాయమూర్తిగా పనిచేసిన ఈ ఆరున్నర సంవత్సరాలు తన జీవితంలో అత్యంత విలువైన అనుభవాలను అందించాయని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం న్యాయవ్యవస్థ అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు.

దేశంలోని అత్యుత్తమ హైకోర్టుల సరసన ఆంధ్రప్రదేశ్ హైకోర్టును నిలబెట్టేందుకు రాబోయే తరాలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. తన ప్రసంగం ముగింపులో పరమపూజ్య దలైలామా సందేశాన్ని ఉటంకిస్తూ "ఈ భూమిపై మనం అతిథు లమని, మన జీవితకాలంలో ఇతరులకు ఉపయోగపడే, వారి సంతోషానికి దోహదపడే మంచి పనులు చేయడమే జీవితానికి నిజమైన అర్థం" అని పేర్కొన్నారు. అడిషినల్ సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ హైకోర్టు బార్ అసోసియే షన్ ప్రెసిడెంట్ ప్రభునాథ్ వాసిరెడ్డి, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ ద్వారకానాథ్‌రెడ్డి తదితరులు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ తమ అనుభవాలను పంచుకు న్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ఫుల్ బెంచ్ న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ ప్రతి నిధులు, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు, న్యాయాధికారులు, రిజిస్ట్రార్లు, న్యాయశాఖ అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య వేదికలో సంజీవనిపై చర్చ

- ఢిల్లీ సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్
- పలు ఆరోగ్య సూచికల్లో రాష్ట్రం ముందంజ
- డిజిటల్ వైద్యసేవల విస్తృతిపై సమగ్ర వివరణ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వ్యాధుల నివారణ, నియంత్రణ దిశగా గేమ్ ఛేంజర్ కానున్న 'సంజీవని' పథకం ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షించింది. ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంరక్షణ మండలి సమావేశానికి హాజరైన రాష్ట్రాల ఆరోగ్య మంత్రులకు 'సంజీవని' పథకం గురించి వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం వివరించారు. అనంత రం పలువురు మంత్రులు ఈ పథకం గురించి వివరాలు తెలుసు కున్నారు. వ్యాధులు సోకిన అనంతరం చికిత్సను అందించే సాంప్రదాయ విధానం నుంచి (రియాక్టివ్), వ్యాధుల నివారణకు (ప్రివెంటివ్) దిశగా సమగ్ర మార్పునకు సంజీవని పథకం ఒక 'గేమ్ ఛేంజర్' కానున్నదని మంత్రి వివరించారు. దార్శనికుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు 'సంజీవని' పథకా న్ని రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్య స్థితిని మదింపు చేయడానికి 'సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్' పథకం కింద ప్రజల ఇళ్ల వద్దనే ఒక్కొక్కరిపై 41 రకాల వైద్య పరీక్షలు చేయడడం జరుగుతుందని, ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా వ్యక్తి స్థాయిలోనూ, ఆయా ప్రాంతాలలో వ్యాధులు సోకే అవకాశా లను ముందుగానే పసిగట్టి తగు నివారణ చర్యలు చేపట్టేందుకు 'సంజీవని' దోహదం చేస్తుందని, దేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకాన్ని చేపట్టినట్లు వివరించారు.

### వైద్యసేవల్లో ముందంజలో రాష్ట్రం

ప్రజలకు వైద్యసేవలు అందించడంలో పలు అంశాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. డిజిటల్ వైద్యసేవలు, ఏఐ వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిం దని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 11 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు రూపొందించి రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, వీటిలో 60 శాతం గత రెండేళ్లలోనే రూపొందించామని వెల్లడించారు. రాష్ట్రంలో 4.88 కోట్ల మందికి అభా అకౌంట్లు రూపొందించగా వీటిలో దాదాపు ఒక కోటి అకౌంట్లను గత రెండేళ్లలోనే ఏర్పాటు జరిగిందని తెలిపారు. వైద్య రంగంలో ఏఐ వినియోగానికి ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని ఇటీవలే కేంద్ర ప్రభు త్వం అంగీకరించిందని వెల్లడించారు. టెలీ వైద్య సేవలు, ఎన్సీడీ స్క్రీనింగ్, ఎయిడ్స్ నియంత్రణ, ఎనీమియా నివారణ, ఆసుపత్రుల్లో ప్రసవాలు, క్షయ వ్యాధి నోటిఫికేషన్, ప్రసవకాలంలో మాతృ మరణాల నివారణ వంటి పలు అంశాల్లో రాష్ట్రం ముందంజలో ఉన్నట్లు వివరించారు. అనంతరం డిజిటల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మరింత పటిష్టం చేసేందుకు కేంద్రమంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఆయుష్మాన్ యాప్, ఈ-సుశ్రూత్ క్లినిక్, ఆరోగ్య సేతు-2.0 ఎన్‌హెచ్‌సిఎక్స్, బీమా పథకాలను ఆవిష్కరించారు.

## అమెరికాలో తెలుగు యువకుడి మృతదేహం లభ్యం



*పర్చూరు(చైతన్యరథం): అమెరికాలో సంభవించిన వరదల్లో గల్లంతైన బాపట్ల జిల్లా పర్చూరు మండలం దేవరపల్లికి చెందిన దొప్పలపూడి వెంకటేశ్ (32) మృతదేహం ఎట్టకేలకు లభ్యమైంది. వెంకటేశ్ తన కారుకు సమీపంలోనే బురదలో కూరుకుపోయి ఉన్నట్లు అక్కడి పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచా రం ఇచ్చారు. ఈ విషయాన్ని మృతుడి బంధువులు వెల్లడించారు. మూడేళ్ల క్రితం అమెరికా వెళ్లి ఎంఎస్ పూర్తిచేసి ఉద్యోగం చేస్తున్న వెంకటేశ్ కాన్సాస్ ప్రాంతంలో సంభవించిన వరదల్లో కొట్టుకు పోయాడు. అతడు ప్రయాణించే కారులో బ్యాగు ఉన్నట్లుగా కుటుంబసభ్యులకు నిన్న సమాచారం అందడంతో వారంతా తీవ్ర ఆందోళనకు గురైన విషయం తెలిసిందే.*

*ఈ ఘటనపై సమా చారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు యువకుడి ఆచూకీ కనుగొనేలా చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రులు కె.రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌కు లేఖలు రాశారు.*

*ఈ క్రమంలో అక్కడి పోలీసులు చేపట్టిన సహాయక చర్యల్లో కారుకు సమీపంలో ఉన్న బురదలో కూరుకుపోయిన మృతదేహాన్ని వెలికితీయగా.. అది వెంకటేష్‌దిగా గుర్తించారు.*

# బాపట్ల జిల్లా అభివృద్ధిపై సమీక్ష

### పాల్గొన్న మంత్రి కొలుసు పార్థసారథి



బాపట్ల(చైతన్యరథం): జిల్లా అభివృద్ధిపై ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులతో సోమవారం తాడిగడపలోని నివాసంలో సమీక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అవసరమైన చర్యలు అన్నీ తీసుకోవాలని కోరారు. టూరిజం అభివృద్ధి, చేపట్టాల్సిన కార్యక్రమాలు తదితర విషయాలపై కూలంకషంగా చర్చించారు. ముఖ్యమంత్రి విజన్‌కి అనుగుణంగా జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు దూసుకు పోయేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్ ప్రక్రియ ను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్రం ప్రభుత్వ నిధులను సకాలంలో వినియోగిస్తూ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, చీరాల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్, బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు, బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్‌బాబు, ఎమ్మెల్సీ, బాపట్ల జోనల్ కోఆర్డినేటర్ బి.టి.నాయుడు పాల్గొన్నారు.

చైతన్యరథం

## అన్నదాతల్లో ఆనందం...

# 'సైకో'ల కళ్లల్లో అసూయ

రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా ఎంతో ఉత్సాహంగా, వైభవంగా 'ఏరువాక పౌర్ణమి' జరుపుకుంటూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సంతోషంగా ఉంటే... అధికారం కోల్పోయి ద్వేషంతో రగిలిపోతున్న ఆ 'గొడ్డలి పార్టీ' సైకోలు ప్రతిదానికీ ఏడవడమే పనిగా పెట్టుకున్నారు. రైతుల పండుగపై కూడా కుళ్లుకుంటూ ఏడ్వడం జగన్ రెడ్డి అండ్ కో దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్ట. కూటమి ప్రభుత్వంలో అన్నదాతల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందాన్ని చూసి ఓర్వలేక బురదజల్లడమే ధ్యేయంగా పెట్టుకున్న ఇటువంటి శకుని రాజకీయాలకు ప్రజలు త్వరలోనే శాశ్వతంగా చరమగీతం పాడటం ఖాయం.

### జగన్ రెడ్డి వినాశకర పాలన వర్సెస్ కూటమి ప్రభుత్వ రైతు సంక్షేమం

గత వైసీపీ ఐదేళ్ల తుగ్లక్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం, నీటిపారుదల రంగాలు పూర్తిగా పడకేశాయని... జగన్‌రెడ్డి చేసిన చారిత్రక తప్పిదాల వల్ల అన్నదాతలు నట్టేట మునిగారని కూటమి ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది. కంటితుడుపుగా 'రైతు భరోసా' పేరిట ఏడాదికి కేవలం రూ.7,500 విదిల్చి రైతులకు ఉపయోగపడే అసంఖ్యాక సంక్షేమ పథకాలను నిలిపివేసిన ఘనత జగన్ రెడ్డిదే. విత్తన కంపెనీలకు వందల కోట్ల రూపాయల బకాయిలు పెట్టిన ఆ పార్టీ రాష్ట్రంలో విత్తన సరఫరా వ్యవస్థనే సర్వనాశనం చేసింది. ఆ పాపాలను కడుగుతూ గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం దశలవారీగా చెల్లించి నాణ్యమైన విత్తనాలను సకాలంలో సబ్సిడీపై అందిస్తూ వ్యవసాయాన్ని బలోపేతం చేస్తోంది. బడ్జెట్ కేటాయింపుల విషయానికొస్తే గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.2,140 కోట్లు కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి... రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్టు పచ్చి అబద్ధాలతో తప్పుడు ప్రచారం చేసుకుంది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ రెడ్డికి అసలు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హతే లేదు.

### రైతుకు 'కూటమి' విత్తన భరోసా!

వైసీపీ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విత్తనాలు దొరక్క, నకిలీల బెడదతో అన్నదాతలు నట్టేట మునిగితే... ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నకిలీ విత్తనాలంటూ అబద్ధాలు ప్రచారం చేయడం ఆ పార్టీ నీచ రాజకీయాలకు నిదర్శనం. గత ఐదేళ్ల అసమర్థ పాలనలో విత్తన పంపిణీని అస్తవ్యస్తం చేసిన జగన్ రెడ్డి అండ్ కో, నేడు కూటమి ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మక మార్పులను చూసి ఓర్వలేక ఏడుస్తున్నారు. ఏపీ సీడ్స్ ద్వారా అత్యంత కఠినమైన నాణ్యత నియంత్రణ చేస్తూ, 'డీ-క్రిషి' యాప్ ద్వారా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హులైన ప్రతి రైతుకూ నేరుగా గుమ్మం వద్దకే నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను చేరవేస్తు న్నారు. కేవలం 2024-25లోనే 7.88 లక్షల క్వింటాళ్ల విత్తనాలను రూ.268.41 కోట్ల భారీ సబ్సిడీతో 13.88 లక్షల మంది రైతులకు అందించడమే కాకుండా వాతావరణ మార్పులకు తట్టుకునేలా రూ.35.31 కోట్ల వ్యయంతో 80 శాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేశారు. ప్రస్తుత 2025-26లో కూడా రికార్డు స్థాయిలో రూ.180.93 కోట్ల సబ్సిడీతో వరి, వేరుశనగ, శనగలు, రాజ్మా వంటి 5.60 లక్షల క్వింటాళ్ల అత్యుత్తమ విత్తనాలను 10.10 లక్షల మందికి పైగా రైతులకు పారదర్శకంగా పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం అన్నదాతకు కొండంత భరోసాగా నిలిచింది. విత్తనం నుంచి దిగుబడి వరకు ప్రతి అడుగులోనూ ప్రభుత్వం అండగా నిలుస్తుంటే ఉనికి కోసం ప్రతిపక్షాలు చేస్తున్న ఇటువంటి నీచమైన..." విష ప్రచారాలను రైతులు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారు.



**సాగుకు సబ్సిడీ ధీమా... కౌలు రైతులకు రుణాల భీమా**

**కూటమి పాలనలో 'రైతు సంక్షేమ' విప్లవం**




బి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### కౌలు రైతులకు అండగా కూటమి

కూటమి ప్రభుత్వంలో కౌలు రైతులకు సర్వత్రా అండదండలు లభిస్తుంటే కళ్లుండి చూడలేని కొందరు కౌలు రైతులకు మొండిచెయ్యి అంటూ నీచపు మాటలు మాట్లాడటం వారి సంకుచిత రాజకీయాలకు నిదర్శనం. భూమి యాజమాన్యం లేకపోయినా సాగుచేసే ప్రతి అన్నదాతకూ మేలు జరగాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కుల చట్టం-2019 (APCCRA) ద్వారా 11 నెలల పాటు పంట సాగు హక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం చట్టబద్ధమైన రక్షణ కల్పించింది. గత ఐదేళ్లలో (2019-24) మొత్తం 10,65,326 మంది కౌలు రైతులకు కేవలం రూ.8,345 కోట్ల రుణాలు మాత్రమే అందితే... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024-25 ఒక్క ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 9.13 లక్షల పంట సాగుదారుల హక్కు పత్రాలు (CCRC\T) జారీ చేసి, నిర్దేశించుకున్న రూ.4,000 కోట్ల లక్ష్యాన్ని మించి ఏకంగా రూ.4,474.11 కోట్లు పంట రుణాలుగా పంపిణీ చేసి చరిత్ర సృష్టించింది. అంతేకాదు... ప్రస్తుత 2025-26 సంవత్సరంలో కూడా 10 లక్షల CCRC జారీ లక్ష్యంతో ఇప్పటికే 8,25,860 CCRCలను అందుబాటులోకి తెచ్చి ఏకంగా రూ.8,000 కోట్ల రుణ లక్ష్యాన్ని ప్రతిపాదించి అందులో ఇప్పటికే రూ.3,768 కోట్లు పంపిణీ చేసి కౌలు రైతుల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుంది. సంస్థాగత రుణాలు, సబ్సిడీ విత్తనాలు, అన్నదాత సుఖీభవ, వడ్డీలేని రుణాలు, పంటల బీమా, పంటల కొనుగోలు వంటి అన్ని పథకాలకు కౌలు రైతులను అర్హులను చేస్తూ కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని అమలు చేస్తుంటే... వాస్తవాలు దాచిపెట్టి బురదజల్లడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్షాల విమర్శలు హాస్యాస్పదం.

### అన్నదాతకు కొండంత అండ

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏడాదికి మూడు విడతల్లో నగదును నేరుగా రైతుల ఖాతాల్లో జమచేస్తూ కూటమి ప్రభుత్వం తన విశ్వసనీయత చాటుకుంది. ఈ ఏడాది కూడా తొలి విడత నగదును విజయవంతంగా రైతుల ఖాతాల్లో వేసి భరోసానిచ్చింది. 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌లో మొదట రూ.300 కోట్లు కేటాయించినప్పటికీ రైతుల అవసరాల కోసం ఏమాత్రం వెనుకాడకుండా అంతకంటే రెట్టింపుగా సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. అంతే కాకుండా గత ఏడాది హెచ్‌డీ బర్లీ పొగాకు రైతులకు అండగా నిలిచి రూ.273 కోట్ల భారీ సాయాన్ని అందించిన ఈ ప్రభుత్వం, అదే బాటలో తోతాపురం మామిడి రైతులకు కూడా గత ఏడాదిలానే కిలోకి రూ.4 చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ హార్టికల్చర్ రంగానికి ఊతమిస్తోంది.

### ఎరువుల కొరతకు శాశ్వత చెక్

రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత అనేదే లేకుండా శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు ప్రాంతాల వారీగా ఎరువుల సరఫరాను కూటమి ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. గత ప్రభుత్వంలోని దళారీ వ్యవస్థకు చెక్ పెడుతూ ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టి కేవలం 20 రోజుల్లోనే ఏకంగా 15 లక్షలకు పైగా ఎరువుల బస్తాలను రైతులకు విజయవంతంగా పంపిణీ చేసింది. ఈ ఆధునిక సాంకేతిక సేవలను సుమారు మూడు లక్షలకు పైగా కౌలు రైతులు ఉపయోగించుకోవడం విశేషం. మట్టి పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ భూమి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు, దిగుబడులు, నాణ్యత పెంచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

### అంతర్జాతీయ మార్కెట్ సవాళ్లు

వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకొస్తూ విలువ ఆధారిత పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో మిర్చి పంటకు విపరీతంగా కెమికల్స్ వాడటం వల్ల గుంటూరు మిర్చి కంటైనర్లు చైనా నుంచి వెనక్కి వచ్చిన చేదు అనుభవాలను గుర్తు చేస్తూ... రైతులు సంప్రదాయ విధానాలకే పరిమితం కాకుండా శాస్త్రవేత్తల సూచనల మేరకు సాగు చేయాలని ప్రభుత్వం సూచించింది. ఒకే పంటను అధికంగా సాగుచేసి మార్కెట్లో నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని.. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని స్పష్టం చేసింది. రైతుల ప్రయోజనాలే పరమావధిగా టొబాకో బోర్డు, వ్యాపారులతో చర్చలు జరిపి వర్జీనియా పొగాకును కిలోకు రూ.200 కంటే తక్కువ ధరకు కొనడానికి వీల్లేదని నిబంధన విధించింది. 2026-27 పంట సంవత్సరానికి అంతర్జాతీయ డిమాండ్‌ను బట్టి ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని 81 మిలియన్ కిలోలుగా శాస్త్రీయంగా నిర్ణయించింది. ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, సహకార శాఖలను సమన్వయం చేస్తూ, ఎలాంటి వాతావరణ సవాళ్లు ఎదురైనా అన్నదాతను ప్రతి అడుగులోనూ గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉంది.

### ఎల్‌నినోపై కూడా దుష్ప్రచారం

రాష్ట్రంలో ఎలాగైనా అలజడులు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనే నీచపు బుద్ధితో ఆ 'గొడ్డలి పార్టీ' సైకోలు ప్రకృతి వైపరీత్యాలను కూడా తమ కుతంత్రాలకు వాడుకుంటున్నారు. అంతర్జాతీయంగా వాతావరణంలో వచ్చే మార్పులకు (ఎల్‌నినో) మార్పులపై శాస్త్రీయంగా రైతులను అప్రమత్తం చేసి వారికి ముందస్తుగా సాంకేతిక సలహాలు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను కూటమి ప్రభుత్వం అందిస్తుంటే... దీన్ని కూడా రాజకీయం చేస్తూ అన్నదాతలను భయభ్రాంతులకు గురిచేయడానికి సైకోమూకలు కంకణం కట్టుకున్నారు. గడిచిన ఐదేళ్లలో కరవును, తుఫాన్లను సరిగ్గా నిర్వహించలేక చేతులెత్తేసిన ఈ అసమర్థ జగన్ రెడ్డి అండ్ కో... ఇప్పుడు కూటమి ప్రభుత్వం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక శాఖలను సమన్వయం చేస్తూ గ్రామస్థాయి వరకు రైతులకు కొండంత అండగా నిలవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఎల్‌నినో భయాలను సృష్టించి రాష్ట్రంలో అల్లర్లు, గొడవలు రేపాలని చూస్తున్న ఈ శకుని మూకల కుట్రలను తిప్పికొట్టడానికి చైతన్యవంతమైన రైతులు సిద్ధంగా ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది

**● విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయం : ఎంపీ శ్రీభరత్**



మధురవాడ (చైతన్యరథం): విశాఖ జిల్లా మధురవాడ, వాంబే కాలనీలోని సునీల్ శర్మ జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.40 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన నూతన భవనం, మూడు అదనపు తరగతి గదులను గంటా రవితేజ, డీఈఓ ప్రేమ్ కుమార్ కలిసి ఎంపీ శ్రీ భరత్ ప్రారంభించారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు తొలి ఎంపికగా భావించే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరగడం అభినందనీయమన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ పిలుపు మేరకు బడుల బలోపేతం విజయవంతంగా కొనసాగుతోందని, ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకానికి నిదర్శనంగా ఈ ఏడాది 80 మంది కొత్త విద్యార్థులు చేరారని ఎంపీ తెలిపారు. గత ఏడాది 380గా ఉన్న హైస్కూల్ విద్యార్థుల సంఖ్య 440కి, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య 160 నుంచి 180కి పెరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులను ఎంపీ అభినందించారు. ఎంపీ నిధులతో పాఠశాలకు పెయింటింగ్, గ్రిల్స్, లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతోపాటు వర్షాలకు దెబ్బతిన్న మైదానాన్ని లెవలింగ్ చేసి, కొత్త షెడ్ కింద ఆర్ఓ ప్లాంటు అందుబాటులోకి తెచ్చారు.

# దుక్కి దున్ని విత్తనాలు చల్లిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



ఆనందపురం (చైతన్యరథం): రైతన్న సాగుతో యావత్ ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్నాడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం మద్ది గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ మేరకు ఆయన నాగలితో దుక్కి దున్ని విత్తనాలు చల్లారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భీమిలి నియోజకవర్గంలో 14, 981 వేల మంది రైతులకు రూ.10.2 కోట్లను అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వ్యవసాయ సాగు పెట్టుబడి సాయం కింద అందించినట్లు చెప్పారు. యంత్ర పరికరాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అప్పలస్వామి, భీమిలి డివిజన్ అధికారి విజయకుమార్, నాయకులు కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదర్, గాదు వెంకటప్పుడు తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయమే మా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులకు ఆర్థిక ప్రయోజనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ట్రాక్టర్తో దుక్కి దున్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఏడాదికి రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. రూ.50 లక్షలతో చేపట్టనున్న చెరువుగట్టు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# జలుమూరు మోడల్ ప్రైమరీ పాఠశాల జాతీయ ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడం గర్వకారణం



నరసన్నపేట (చైతన్యరథం): జలుమూరు మోడల్ ప్రైమరీ స్కూల్ (ఆదర్శ ప్రాథమిక పాఠశాల) జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికై, దేశంలోనే విశిష్ట గుర్తింపును దక్కించుకుంది. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా, ఆ పాఠశాల పురోగతికి అహర్నిశలు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించేందుకు జలుమూరు గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులు అందరూ కలిసి ఒక అద్భుతమైన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నరసన్నపేట శాసనసభ్యులు (ఎమ్మెల్యే) బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జలుమూరు మోడల్ ప్రైమరీ స్కూల్ జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపిక కావడం కేవలం జలుమూరు మండలానికే కాకుండా, మొత్తం నరసన్నపేట నియోజకవర్గానికి, జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిని మించిన విద్యా ప్రమాణాలను అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల నిరంతర కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో పాఠశాల మరిన్ని వసతులతో అభివృద్ధి చెందడానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన మాట్లాడుతూ...**

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని, ఒక ప్రభుత్వ పాఠశాల జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఈ పాఠశాల మిగిలిన అన్ని పాఠశాలలకు ఒక ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలను జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన హెచ్.ఎమ్ (ప్రధానోపాధ్యాయులు) మరియు ఉపాధ్యాయ బృందాన్ని వేదికపై ముఖ్య అతిథులు, గ్రామ పెద్దలు కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలతో అత్యంత ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల నిరంతర శ్రమకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుకుంటూ హర్షధ్వానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

**● విశాఖలో అర్జీలు స్వీకరించిన ఎం.వి ప్రణవ్‌గోపాల్**



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు వి.ఎం.ఆర్.డి.ఏ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు. సోమవారం వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారులు వచ్చి వారి సమస్యలను విన్నవించారు. చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి వినతుల పరిష్కారానికి గడువులోగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ వేదికగా వచ్చే వినతులను నిశితంగా పరిశీలించి, పరిష్కరించేలా చొరవ చూపాలని ఆదేశించారు. అనంతరం ప్రజాదర్బార్ వినతులపై సమీక్షించారు. ప్రజాదర్బార్‌కి మొత్తం 6 వినతులు రాగా వాటిలో ప్లానింగ్ -2 ఇంజనీరింగ్- 1, రెవెన్యూ- 2, పరిపాలన విభాగం-1 చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, ఓ ఎస్ డి శ్రీ కృష్ణ నాయక్, కార్యదర్శి మురళీ కృష్ణ, ముఖ్య ఇంజినీర్ వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారిణి దివ్యలత, ముఖ్య గణాంక అధికారి హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి చంద్రబాబు: ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు సంక్షేమమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతోందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని ఆయన కొనియాడారు. సోమవారం సీతానగరం మండలం ఆర్.వెంకంపేట గ్రామంలో నిర్వహించిన ఏరువాక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులతో కలిసి నారుమడిలో వరి విత్తనాలు చల్లి, సాంప్రదాయ అరక పట్టి దుక్కు దున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాల పంపిణీ చేపట్టామని తెలిపారు. సాగు కాలంలో ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# మూల్పూరు వెంకటరత్నం జీవితం విలువల రాజకీయాలకు నిదర్శనం

**●1983 నుంచి టీడీపీకి జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు మూల్పూరు : యార్లగడ్డవెంకట్రావు**



హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లోని కాకాని కళ్యాణ మండపంలో దివంగత మూల్పూరు వెంకటరత్నం (మునసబు) సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై వెంకటరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... వెంకటరత్నం 1983 నుంచి తెలుగుదేశం పార్టీ పట్ల జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. తాను వైసీపీలో ఉన్న సమయంలో కూడా వ్యక్తిగతంగా ఆప్యాయంగా మెలిగినా, పార్టీ పట్ల తన విధేయతను ఏమాత్రం విడిచిపెట్టలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు సహజమేనని, కానీ పార్టీ పట్ల అంకితభావం, సిద్ధాంతాల పట్ల నిబద్ధత ప్రతి కార్యకర్తకు ఆదర్శమని అన్నారు. పోలవరం – ఏలూరు కాలువ అనుసంధానం రూ.38 కోట్ల నిధులు సాధించామని, అసెంబ్లీలో పోరాడి ఈ నిధులను తీసుకొచ్చానని అన్నారు. మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నానిలపై విమర్శలు చేస్తూ, కృష్ణా జిల్లా రాజకీయాలను భ్రష్టు పట్టించారని, జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ పతనానికి వారిద్దరి వైఖరే కారణమని ఆరోపించారు. అభివృద్ధిపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన ఆయన, తాను కుటిల రాజకీయాలు చేయనని, ప్రజల హక్కులు, పార్టీ కార్యకర్తల గౌరవాన్ని కాపాడేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. మంచి తనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరిస్తూ, మూల్పూరు వెంకటరత్నం రాజకీయ జీవితాన్ని ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## పార్టీలకు అతీతంగా ప్రతి ప్రాంతం అభివృద్ధే మా లక్ష్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**●రాజమహేంద్రవరంలో రూ.27.70 లక్షలతో వెట్ మిక్స్ రోడ్డు, సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రభుత్వం ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్నప్పుడు, ఆ పన్నుల రూపంలో వచ్చిన ప్రతి రూపాయిని తిరిగి ప్రజలకే మౌలిక సదుపాయాల రూపంలో అందించడం ప్రభుత్వ బాధ్యతని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రజలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా అభివృద్ధి అందరికీ సమానంగా అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రూ. 27,70,000 వ్యయంతో 50వ డివిజన్ గాంధీపురం-4 ప్రాంతంలో వెట్ మిక్స్ రోడ్డు, సీసీ డ్రైనేజీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 50వ డివిజన్ నగరంలో అత్యంత కీలకమైన డివిజన్లలో ఒకటని, ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసించే ప్రాంతం కావడంతో ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాను ఎప్పుడూ రాజకీయాలను అభివృద్ధికి అడ్డుగా నిలపలేదన్నారు. ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ వాళ్లు ఉన్నారు కాబట్టి పని చేయొద్దు, ఆ ప్రాంతంలో ప్రత్యర్థి పార్టీ వాళ్లు ఉన్నారు కాబట్టి రోడ్డు వేయొద్దు" అనే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదన్నారు. నాయకత్వం అంటే అందరికీ సమానంగా సేవ చేయడమేనని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల్లో ఈ వార్డులోనే రూ.4 కోట్ల 58 లక్షల విలువైన 18 అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. అంతేకాకుండా మరో 21 అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపగా వాటికి సుమారు రూ.15 కోట్ల మేర ఆమోదం లభించిందన్నారు. రాబోయే ఏడు నుంచి ఎనిమిది నెలల్లో ఈ పనులన్నీ పూర్తయితే వార్డులో రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు దాదాపు పూర్తిగా పరిష్కారమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రూ.20 లక్షలతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో కొత్త రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉన్న రహదారులకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

## డ్రైనేజ్ పూడిక తీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర



పొన్నూరు (చైతన్యరథం): పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు చేపల సొసైటీ వద్ద గల, మొండి కాలువ (డ్రైనేజ్) కాలువ పూడిక తీత పనులను నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు, పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరచడం మరియు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో డ్రైనేజ్ కాలువ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం మురుగు నీటి పారుదల వ్యవస్థ మరింత మెరుగుపడి, రహదారులపై నీరు నిల్వ ఉండకుండా నివారించబడటంతో పాటు దోమలు, దుర్వాసనలు మరియు అంటువ్యాధుల వ్యాప్తి తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా, పట్టణ పరిశుభ్రత పెరిగి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి రానుంది. ప్రజల అవసరాలను గుర్తించి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ మరియు ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, నిడుబ్రోలు పట్టణ పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో వ్యవసాయానికి ప్రాధాన్యం

**● ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ : ఎమ్మెల్యే నిమ్మక**

వీరఘట్టం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్ట మండలం ఎం. రాజపురం గ్రామంలో సోమవారం ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాలో జమచేస్తున్నారని తెలిపారు. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు పంట మార్పిడి విధానం అవలంబించాలని సూచించారు. వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని, కేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ రత్నకుమారి, ఏవో సౌజన్య, నాయకులు పొదిలాప కృష్ణమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ స్కూల్స్‌తో విద్యార్థులకు మెరుగైన విద్య : ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించే దిశగా పలు సంస్కరణలు అమలు చేస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ నగరంలోని 8వ వార్డు కొత్త కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని సోమవారం ప్రారంభించి విద్యార్థులను కొత్త భవనంలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో స్మార్ట్ సిటీ నిధులతో ప్రారంభమైన పాఠశాల భవనం నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయిందన్నారు. అనంతరం సైన్స్ సెంటర్ వారి సహకారంతో అవసరమైన నిధులు సమకూర్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, సాంకేతిక ఆధారిత బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న విద్యా సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని, ప్రతి విద్యార్థికి ఉత్తమ విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కొత్త పాఠశాల భవనంలో విద్యార్థులు చదువుకోవడం ఆనందదాయకమైన విషయమని, ఈ భవనం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీకోటి అప్పలకొండ, సత్యరావు, బాబురావు, నాగేంద్ర, దుర్గారావు, చిన్నారావు, నాగేశ్వరరావు, రమణ, సత్తిబాబు, కొండమ్మతో పాటు యువకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధర ప్రసాద్ కలిసి పాల్గొన్నారు. రైతులతో కలిసి సంప్రదాయ పద్ధతిలో పూజలు చేసి, నాగలితో దుక్కి దున్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## వందలాది ట్రాక్టర్లతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ భారీ ర్యాలీ



బాపట్ల (చైతన్యరథం): తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఏరువాక పౌర్ణమి వేడుకలను బాపట్ల నియోజకవర్గంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం నుండి అప్పికట్ల గ్రామం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఈ ర్యాలీలో నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన రైతన్నలు వందలాది ట్రాక్టర్లతో పాల్గొన్నారు. జై కిసాన్ నినాదాలతో బాపట్ల నుండి అప్పికట్ల వరకు రహదారులన్నీ కోలాహలంగా మారాయి. ర్యాలీ అనంతరం అప్పికట్ల శివాలయం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రత్యేక భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేలతల్లికి సాష్టాంగ నమస్కారం చేసి, భూమాత ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో ఎడ్ల నాగలి పట్టి పొలాన్ని దున్నిన ఎమ్మెల్యే, ఆ తర్వాత ట్రాక్టర్ సహాయంతో కూడా నాగలితో పొలాన్ని దున్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... రైతే రాజు అనే నినాదానికి కట్టుబడి మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా సాగు పనులు ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రతి రైతన్న ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని భగవంతుడిని ప్రార్థించాను. నియోజకవర్గ రైతాంగానికి సాగు నీరు, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. సోమవారం నియోజకవర్గంలోని అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామంలో శ్రీ సత్యసాయి సుజల ప్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయి స్వాస్థ్య వెల్‌నెస్ సెంటర్ (డయాగ్నస్టిక్స్ డిస్పెన్సరీ)ను ప్రారంభించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గంలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నవరం దేవస్థానంలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

అన్నవరం (చైతన్యరథం) : అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, అన్నదాత ఆనందంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతూ రైతులు అత్యంత భక్తిశ్రద్ధలతో సంబరంగా ఏరువాక పౌర్ణమి చేసుకుంటారు. ఈ సందర్భంగా హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు సూచనలతో దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో గ్రామంలోని దేవస్థానం ఉద్యానవనంలో శాస్త్రోక్తంగా కార్యక్రమం నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

# సర్‌లో మెప్మా ఆర్పీల సేవలను వినియోగించుకోవాలి



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో మెప్మా ఆర్పీల సేవలను వినియోగించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే,, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు కార్యాలయంలో మెప్మా సీఓలు, సీఎంఎంలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో బూత్ లెవెల్ అధికారులకు కొందరు ఓటర్లను గుర్తించడం కష్టతరంగా మారుతుందని చెప్పారు ఈ క్రమంలో ప్రతి ప్రాంతంపై పూర్తి అవగాహన ఉన్న మెప్మా ఆర్పీల సేవలను సర్ ప్రక్రియలో వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఇప్పటికే బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందించారని, వాటిని తిరిగి తీసుకోవాల్సి ఉందని చెప్పారు. ఈ క్రమంలో బూత్ లెవెల్ అధికారులు మిగిలిన ఫారాలను పంపిణీ చేస్తుంటే ఆర్పీలు పూర్తి చేసిన పారాలలో తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాలలో ఓటర్లు వివిధ పనులు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లి ఉండవచ్చని, వారి వివరాలను ఆర్పీల దగ్గర ఉంటాయని చెప్పారు. ఈ క్రమంలో సర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ఆర్పీల అవసరం ఉందని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం ద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయనున్నారని తెలిపారు. అనర్హులైన ఓటర్లను గుర్తించి తొలగించే అవకాశం ఉంటుందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటు జాబితాలో ఉండేలా చూసుకోవాలని సూచించారు.

# రైతే రాజు... అన్నదాతకు అండగా నిలుస్తాం : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల

**●స్థానిక సమస్యలు నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తా... రైతులు బాగుండాలి, వ్యాపారులూ సంతృప్తిగా ఉండాలి**



గుడివాడ (చైతన్యరథం): రైతేరాజు అన్నది మనందరి నినాదం కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అన్నదాతకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. గుడివాడ రాజేంద్రనగర్‌లోని ఆగ్రో భవన్‌లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ హోల్‌సేల్, రిటైల్ డీలర్లతో సమావేశమయ్యారు. గుడివాడ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జరిగిన ఈ సమావేశంలో డీఏపీ కొరత, యూరియా సరఫరాపై సమీక్షించారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారులు గుడివాడ పరిధిలో డీఏపీ, యూరియా ప్రస్తుత నిల్వలు, మే నెలలో జరిగిన విక్రయాల నివేదికను ఎమ్మెల్యేకు వివరించారు. “గత ఏడాదిలా యూరియా సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని,ఈ ఏడాది అనుకోకుండా డీఏపీ కొరత ఏర్పడింది” అని అధికారులు తెలిపారు. డీలర్లు మాట్లాడుతూ, హోల్‌సేల్ కొనుగోలు, రిటైల్ అమ్మకాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. అవసరానికి సరిపడా డీఏపీ స్టాక్ రావడం లేదని, గుడివాడలో డీలర్ల వద్ద నిల్వలు లేవని చెప్పారు. గుడివాడకు రావాల్సిన డీఏపీ వేరే ప్రాంతానికి మళ్లిందని తెలపడంతో ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. వ్యవసాయ శాఖ జేడీఏతో ఫోన్‌లో మాట్లాడి, గుడివాడ పరిసర ప్రాంతాల్లో డీఏపీ సమస్య పరిష్కరించాలని, ఇక్కడి వాటాను త్వరగా పంపించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... “రైతులకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. గత ఏడాది మాదిరి సమస్యలు పునరావృతం కాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లినా కొత్త సమస్యలు వస్తున్నాయన్నారు. సమస్య వచ్చినప్పుడు ముందుగా నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే, పైస్థాయిలో పరిష్కరిస్తాను” అని అన్నారు. “డీఏపీ కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారనీ, కొరతకు అనేక కారణాలున్నా కావాలనే ఇవ్వడం లేదని రైతులు భావిస్తున్నారనీ ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలనీ, డీఏపీకి ప్రత్యామ్నాయాలపై రైతులకు తెలియజేయాలన్నారు. మనం ఎన్ని సమావేశాలు పెట్టినా రైతులు ఇబ్బంది పడకూడదనేదే అందరి లక్ష్యం” అని స్పష్టం చేశారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీఏ ఎస్.కవిత, ఏవోలు భానుప్రకాష్, అనంతలక్ష్మి, టెక్నికల్ ఏవో సాయి సింధు, ది గుడివాడ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్ అసోసియేషన్ అధ్యక్షులు విస్సంశెట్టి కృష్ణకిషోర్, కార్యదర్శి పల్లపోతు వెంకట నాగబాబు, కోశాధికారి పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, హోల్‌సేల్, రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రగతి పథంలో దూసుకువెళ్తున్న కేడీసీసీ బ్యాంక్

**●2026-27 వార్షిక సర్వసభ్య సమావేశంలో పలు కీలక తీర్మానాలు**

**●రైతులు, సహకార సంఘాలు, ఉద్యోగుల సంక్షేమమే బ్యాంక్ ప్రధాన లక్ష్యం : చైర్మన్ నెట్టెం రఘురాం**



మచిలీపట్నం (చైతన్యరథం): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2026–27 వార్షిక సర్వసభ్య సమావేశం బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ నెట్టెం రఘురాం అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో వార్షిక నివేదిక, ఆడిట్ నివేదిక, ఆర్థిక ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ, సహకార సంఘాల బలోపేతానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ... రైతు సంక్షేమం, సహకార రంగ అభివృద్ధి, పారదర్శక పాలన, సభ్యులకు నాణ్యమైన బ్యాంకింగ్ సేవలందించడమే కేడీసీసీ బ్యాంక్ ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో వ్యవసాయం, పాడి, మత్స్య, పౌల్ట్రీ, ఉద్యానవనం, మహిళా స్వయం సహాయక సంఘాలు, యువ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యతతో రుణాలు అందిస్తున్నామని తెలిపారు. PMEGP, PM సూర్యఘర్, వ్యవసాయ అనుబంధ రంగాలు, స్వయం ఉపాధి పథకాల కింద భారీగా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ప్రత్యేక రుణాలు, విద్యార్థులకు విద్యా రుణాలను కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 2015కు ముందు రుణాలు పొంది వివిధ కారణాలతో చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ?3 లక్షల వరకు పంట రుణాలు తీసుకుని మరణించిన అప్పుదారుల కుటుంబాలకు వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలని సర్వసభ్య సమావేశం తీర్మానించినట్లు వెల్లడించారు. బ్యాంకు విస్తరణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతితో, వెలటూరు శాఖను ప్రారంభించామని, సేరి లక్ష్మీపురం రెడ్డిగూడెం శాఖలను ప్రారంభిస్తామని భవిష్యత్తులో ఊటుకూరు, మీర్జాపురం, చిల్లకల్లు, సింగరాయపాలెం ప్రాంతాల్లో కూడా నూతన శాఖల ఏర్పాటుకు ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడానికి మూడు మొబైల్ బ్యాంకింగ్ వాహనాలు, మొబైల్ యాప్, యూపీఐ, క్యూ ఆర్ చెల్లింపులు వంటి డిజిటల్ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. 2022–27 వేతన ఒప్పందాన్ని అమలు చేసి రాష్ట్రంలోనే తొలిసారిగా ఏరియర్స్‌తో సహా ఉద్యోగులకు పెరిగిన వేతనాలు చెల్లించిన జిల్లా సహకార బ్యాంక్ కేడీసీసీ బ్యాంకేనని చైర్మన్ గర్వంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు ప్రొఫెషనల్ డైరెక్టర్ మురళీధర్, APCOB జనరల్ మేనేజర్ జమున, చంద్రశేఖర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, రంగబాబు, అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర పూర్తి చేసుకుని బెంగళూరు చేరుకున్న ఏపీ హాజీలు



విజయవాడ (చైతన్యరథం): పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సౌదీ అరేబియా నుంచి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హాజీలు సోమవారం బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకున్నారు. శ్రీ సత్యసాయి, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి, మదనపల్లె, పలమనేరు ప్రాంతాలకు చెందిన హాజీల రాక సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హాజీలు పవిత్ర హజ్ యాత్రను క్షేమంగా పూర్తి చేసి స్వదేశానికి చేరుకోవడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజీలందరికీ అల్లాహ్ మంచి ఆరోగ్యం, సుఖశాంతులు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు. అలాగే హజ్ యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భారత ప్రభుత్వం, సౌదీ అరేబియా ప్రభుత్వం, భారత హజ్ మిషన్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ అధికారులు, సంబంధిత సిబ్బందికి షేక్ హసన్ భాషా కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాత సుభిక్షంగా ఉండాలి

**● సత్తెనపల్లిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి కార్యక్రమం... పాల్గొన్న ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**



సత్తెనపల్లి (చైతన్యరథం): వర్షాలు సకాలంలో కురిసి, అన్నదాతలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, సోమవారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని సత్తెనపల్లి రూరల్ మండలం కోమెరపూడి గ్రామంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు భూమి పూజ చేయడం అనాది వస్తున్న ఆచారమని, ఈఏడాది విస్తరంగా వర్షాలతో నదులన్ని నిండి పంట భూముల్లో సిరుల పంట పండాలని, రైతన్నలకు అంతా మంచి జరగాలని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సాగునీటి వసతుల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని, ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలని, నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ పవిత్రమైన రోజున భూమాత ఆశీర్వాదంతో ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని, ఈ ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ స్వగ్రామం ఇనుమెళ్లలో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

**●రైతులకు వ్యవసాయ సామగ్రి పంపిణీ**



వినుకొండ (చైతన్యరథం): ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. వ్యవసాయానికి శుభారంభంగా భావించే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ వ్యాపారవేత్త జి.వి.కె. రావు ఆధ్వర్యంలోని ట్రస్ట్ తరఫున అరక వ్యవసాయం చేసే రైతులకు అవసరమైన వ్యవసాయ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్బూరి సీతారామయ్య రైతులకు సామగ్రిని అందజేశారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రైతన్నల్లో ఉత్సాహం నింపేందుకు, వ్యవసాయ సంప్రదాయాలను పరిరక్షించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎస్ఐఆర్‌పై సర్వత్రా అప్రమత్తంగా ఉండాలి



## శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు

ఒంగోలు (చైతన్యరథం): నగరంలోని గుంటూరు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలతో, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సర్ పై నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేవిధంగా చూడాలి అన్నారు. మృతులు, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓటర్లు ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. జూలై 14వ తేదీ లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నందున గ్రామం డివిజన్లలోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలో నూతనంగా నిర్మిస్తున్న ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంటు జనరల్ సెక్రటరీ కటారి నాగేశ్వరావు తదితరులు పరిశీలించి, పనుల పురోగతిపై కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు

# మల్లయ్య కొండను కాపాడటం మా బాధ్యత

## ఎమ్మెల్యేలు కిషోర్, షాజహాన్ బాషా, పార్లమెంటు ఇంచార్జి, టీడీపీ నేతల స్పష్టీకరణ



తంబళ్లపల్లి (చైతన్యరథం): నియోజకవర్గంలోని మల్లయ్య కొండను సోమవారం పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, సుగవాసి ప్రసాద్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సందర్శించారు. అనంతరం మల్లయ్య కొండ పరిసరాల్లో ఇటీవల మైనింగ్ అంశంపై ప్రజల్లో నెలకొన్న భయాందోళనల నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు వాస్తవాలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. "మల్లయ్య కొండను కాపాడే బాధ్యత మనదేనన్నారు. ఇక్కడ ఎలాంటి మైనింగ్ కార్యకలాపాలకు అనుమతి ఉండదన్నారు. ప్రజల విశ్వాసాన్ని కాపాడుతూ మల్లయ్య కొండను పరిరక్షిస్తాం" అని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే 2011లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, 2024 జనవరిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో మైనింగ్‌కు సంబంధించి టెండర్లు పిలిచిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ మల్లయ్య కొండలో ఎలాంటి మైనింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు.

# పొగాకు బయ్యర్ల భరతం పడతా: కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు (చైతన్యరథం): 'పొగాకు మార్కెట్ పరిస్థితిపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతస్థాయి విచారణ చేసి ఆదేశాలు ఇచ్చినా మీలో మార్పు రాదా. మీ ఇష్టానుసారం కొనుగోలు చేస్తామంటే కుదరదు' అంటూ పొగాకు కంపెనీల బయ్యర్లపై కలెక్టర్ రాజాబాబు మండిపడ్డారు. అధికోత్పత్తిని సాకుగా చూపించి ఉద్దేశపూర్వకంగా ధరలు తగ్గించడం, బేళ్లను తిరస్కరించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రైతు కంట కన్నీరు వస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పొగాకు మార్కెట్ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ కలెక్టరేట్ వద్ద రైతు సంఘాల దీక్షలు చేపట్టడం, మార్కెట్ మెరుగుకు సీఎం ఆదేశాలు సైతం అమలుకు నోచుకోకపోవడం నేపథ్యంలో కలెక్టర్ రాజాబాబు వేలం కేంద్రాలను సందర్శించారు. బోర్డు ఈడీ విశ్వశ్రీతో కలిసి ఒంగోలు-1, 2 కేంద్రాలను సందర్శించి అక్కడ వేలం తీరును పరిశీలించారు. ప్రస్తుత మార్కెట్ తీరుపై రైతులు, కంపెనీల బయ్యర్లు, వేలం కేంద్ర అధికారులతో మాట్లాడారు. కొన్ని బేళ్లను కొని అలాగే ఉండే గ్రేడ్ బేళ్లను బయ్యర్లు తిరస్కరించడాన్ని గుర్తించి వారిపై మండిపడ్డారు. రాష్ట్రంలో 142 మిలియన్ కిలోల ఉత్పత్తికి అనుమతిస్తే 230 మిలియన్ కిలోల పంట ఉత్పత్తి జరిగిందని... దానిని సాకుగా చూపి కొనుగోలు చేయమంటే సహించబోమని ఈ సందర్భంగా వ్యాపారులను హెచ్చరించారు. సీఎం అన్ని విషయాలు చర్చించి ఆదేశాలు ఇచ్చినా మీలో మార్పు రాదా అని ప్రశ్నించిన కలెక్టర్ నోబిడ్‌లు ఉండరాదని, కిలో సగటున రూ.200 తగ్గకుండా కొనాలని తేల్చిచెప్పారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం, పొగాకు బోర్డు ముందుకు వచ్చాయని వ్యాపారులు కూడా అందుకు సహకరించాలన్నారు. వచ్చే ఏడాది 80 మిలియన్ కిలోల ఉత్పత్తికే అనుమతి ఉంటుందన్నారు. అంతకు మించి రైతులు కూడా పండించరాదన్న కలెక్టర్ ప్రస్తుతం సరిగా కొనుగోలు చేయకుండా ఉత్పత్తి తగ్గినప్పుడు కొనుగోలుకు ముందుకు వచ్చే కంపెనీలను అనుమతించబోమన్నారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొని ఉదారంగా ముందుకొచ్చి కొనుగోలు చేయాలని కంపెనీలకు విజ్ఞప్తి చేశారు. అందుకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా ధరలు కోత పెట్టి, బేళ్లను తిరస్కరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం నుంచి వేలం కేంద్రాల్లో కొనుగోళ్లపై వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఉంటుందని, ఒక్కో కేంద్రంలో ఒక ఏడీ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. రైతులు కూడా వేలంలో డిమాండ్ ఉన్న గ్రేడ్‌లను తీసుకురావాలని కలెక్టర్ రాజాబాబు సూచించారు. ఈడీ విశ్వశ్రీ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేయించుకున్న అన్ని కంపెనీల వారు రోజువారీ వేలంలో పాల్గొని కొనుగోలు చేయాలన్నారు. అందుకు అందరికీ నోటీసులు కూడా ఇచ్చామని, వచ్చేవారం వేలంలో పాల్గొనని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైతే వారి రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామన్నారు. ఆర్ఎం ప్రసాద్, వ్యవసాయశాఖ అధికారి ఎస్.శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ వరలక్ష్మి పాల్గొన్నారు.




# ద్రావిడ వర్సిటీలో కొత్త కోర్సులు

కుప్పం (చైతన్యరథం): ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి పీజీ, డిగ్రీల్లో కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్లు వర్సిటీ వీసీ ఆచార్య మల్లయ్య తెలిపారు. నాలుగు రాష్ట్రాల విద్యార్థులు చదివేందుకు వీలుగా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సుమారు రూ.364 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించామన్నారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జ్ఞాపకార్థం ద్రావిడలో త్వరలో ఎన్టీఆర్ సెంటర్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ద్రావిడ సంస్కృతి, చరిత్ర ప్రతిబింబించేలా మ్యూజియం కూడా ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. అధ్యాపకులు పరిశోధన, వర్క్‌షాపుల నిర్వహణకు నిధులు కోరామన్నారు. ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు నిధులతో విద్యార్థులు విశ్వవిద్యాలయానికి చేరుకునేలా కుప్పం నుంచి రెండు ఎలక్ట్రికల్ బస్సులను ఏర్పాటు చేయనున్నామన్నారు. జాతీయ స్థాయిలో విశ్వవిద్యాయాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి రిజిస్టార్ కిరణ్‌కుమార్, అకాడమిక్ డీన్ ఆచార్య శ్యామల, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ ఫళణిలు పాల్గొన్నారు.

# మల్లన్నకు యథావిధిగా నిత్య కైంకర్యాలు

కర్నూలు (చైతన్యరథం): శ్రీశైల భ్రమ రాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు నిత్యకైంక ర్యాలు యధావిధంగా జరిపించి, పల్లకి సేవ చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అమ్మవారి ప్రాకారమండపంలో వివిధ ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన పల్లకిలో స్వామి, అమ్మవార్ల ఉత్సమూర్తులను ఆశీనులజేసి ఊరేగించారు. అదే విధంగా శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా కళారాధన వేదికపై సంప్రదాయ నృత్య నీరాజనం సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన ఎమ్మెల్యే ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ వారిచే పలు భక్తిగీతాలకు కళాకారులు చేసిన నృత్యాలు భక్తులను అలరించాయి.



# నేటి తరానికి ఏరువాక పౌర్ణమిని తెలిపిన సీఎం చంద్రబాబే

## అరక దున్ని, విత్తనం నాటిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): అన్నదాతలకు ప్రత్యేక పండుగ ఏరువాక పౌర్ణమి.. రాప్తాడు నియోజకవర్గంలో సందడిగా సాగింది. ఆత్మకూరు మండలం వడ్డుపల్లి సమీపంలో జరిగిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులతో కలిసి ఆమె పొలాల్లో పర్యటించారు. రైతు పోతన్న పొలంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి "ఏరువాక పౌర్ణమి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీత స్వయంగా అరక పట్టి.. కంది విత్తనాలు వేశారు. రైతులతో కలిసి సందడిగా విత్తనం సాగులో పాల్గొన్నారు. అనంతరం రైతులతో సమావేశమై పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. ఏరువాక పౌర్ణమి అంటే రైతులకు సంబంధించి అతి ముఖ్యమైన పండుగ అన్నారు. గతంలో జేష్ఠ శుద్ధ పౌర్ణమి రోజున రైతులంతా తమ పశువులకు పూజలు చేసి.. విత్తనం వేయడం ప్రారంభిస్తారన్నారు. గతంలో తాను ఎన్నో సార్లు ఇలాంటివి చేశానని గుర్తు చేసుకున్నారు. అయితే నేటి కాలంలో ట్రాక్టర్లతో సాగు రావడంతో అలాంటి సాంప్రదాయాన్ని చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సాంప్రదాయాన్ని గుర్తు చేసేలా ఏరువాక పౌర్ణమిని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారన్నారు. ఆయన ఎప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నా ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తుంటారని.. దాని ద్వారానే నేటి తరం వారికి ఇవి గుర్తు చేసినట్టు అవుతుందన్నారు. రైతులంతా కచ్చితంగా తమ పొలంలో ఏదో ఒ?క పంట వేయాలన్నారు. వేరుసెనగ, కందితో పాటు నవ ధాన్యాల సాగు కూడా చేయాలన్నారు. ఇప్పటికే రైతులకు అవసరమైన విత్తనాన్ని ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందన్నారు. తాను కూడా కంది కొనుగోలు చేశానని.. వర్షం రాగానే మా పొలంలో కూడా విత్తనం వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విత్తనంతో పాటు ఎరువులు కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇవన్నీ రైతులకు సక్రమంగా అందజేయడంతో పాటు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఈసారి ఎలినినో ప్రభావం కారణంగా వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని.. రైతులు కూడా నీరు ఉన్న చోట వరి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.





# శాస్త్రీయంగా ప్రకృతి వ్యవసాయం



అనంతపురం (చైతన్యరథం): బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలోని వ్యవసాయ పరిశోధన స్థానం లో సోమవారం జిల్లా స్థాయి ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బుక్కరాయసముద్రం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దాసరి సునీత, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.సాలురెడ్డి, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ జయశంకర్ బాబు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ సాలురెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏరువాక పౌర్ణమి అనేది రైతు జీవితంలో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభానికి సంకేతంగా భూమాత, పశు వులను పూజించి వ్యవసాయ పనులను ప్రారంభించడం ఆనవాయితీ అని వివరించారు. రైతులు ప్రకృతిని గౌరవిస్తూ శాస్త్రీయ పద్ధతులతో సాగు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు అంతర పంటల విధానం అవలంబించాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో పెల్లెటైజేషన్ విధానంతో విత్తనాలు విత్తడం వల్ల మొక్కలు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ అనురాధ, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశన్న, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఓబులపతి, పొడరాల రవీంద్ర, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు, బహుళార్థ విస్తరణ అధికారులు, జిల్లా రైతులు పాల్గొన్నారు.

## గత శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు...

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గ కేంద్రం నుంచి చిన్మయనగర్, జేఎన్టీయూ మీదుగా అనంతపురం నగరానికి వెళ్లే మార్గంలో, 4కోట్ల అంచనాలతో నిర్మిస్తున్న (ప్రస్తుతం జిల్లా మినరల్ ఫండ్స్ నుంచి రూ.2కోట్లు మంజూరయ్యాయి) లో లెవెల్ కాజ్ వే నిర్మాణాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆదేశించారు. ఈ పండమేరు వాగుపై సరైన దారి లేక రాప్తాడు మండల ప్రజలతో పాటు హిందూపురం, పెనుకొండ ప్రాంతాల నుంచి జేఎన్టీయూకు వచ్చే విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడేవారు. ప్రజా సౌకర్యార్థం వీలైనంత త్వరగా పనులు పూర్తి మెరుగైన రహదారి సౌకర్యాన్ని కల్పిస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం (చైతన్యరథం): గుమ్మఘట్ట మండలం పులకుంట గ్రామంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని వ్యవసాయ పనిముట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా నాగలిని పట్టుకుని దుక్కి దున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అన్నదాతల కష్టానికి తగిన ఫలితం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వ్యవసాయం సుభిక్షంగా సాగాలని, రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఏరువాక పౌర్ణమి రైతుల జీవితాల్లో ఎంతో ప్రత్యేకమైన పండుగ అని, భూమాతను, వ్యవసాయానికి సహకరించే పశువులను, పనిముట్లను గౌరవించే గొప్ప సంప్రదాయం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు.

# పది కుటుంబాలు టీడీపీలో చేరిక

## కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి (చైతన్యరథం): పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో తలుపుల మండలం కుర్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు 2ఏళ్ల కూటమి ప్రభుత్వ అభివృద్ధి కి ఆకర్షితులై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక జరిగింది పార్టీలో చేరిన వారిలో శ్రీరాములు, చెన్నకేశవులు, అనంతయ్య, రాములు, శ్రీనివాసులు, రమాదేవి, గంగాదేవి, నాగమణి, రజిత, అంజనమ్మ, అరుణ, తదితరులున్నారు. వారిని టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు నీలకంఠ రెడ్డి, ఆదినారాయణ, శివారెడ్డి, సుధాకర్, కిష్ట తదితరులు నాయకులు పాల్గొన్నారు.







# అరిజోనాలో యోగాంజలి

**ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్, భారత కాన్సులేట్ సంయుక్త ఆధ్వర్యంలో వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**చిన్మయ మిషన్ వేదికపై ప్రవాస భారతీయుల యోగాసనాలు**

**కమ్యూనిటీ స్ఫూర్తిని కొనియాడిన అరిజోనా స్టేట్ ట్రెజరర్ కింబర్లీ యీ**

**మెసా (అరిజోనా):** అరిజోనాలోని మెసా నగరంలో గల చిన్మయ మిషన్ వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్, లాస్ ఏంజిల్స్‌లోని భారత కాన్సులేట్ జనరల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 175 మందికి పైగా ప్రవాస భారతీయులు, స్థానిక కమ్యూనిటీ సభ్యులు హాజరై ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. అరిజోనా స్టేట్ ట్రెజరర్ కింబర్లీ యీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. లాస్ ఏంజిల్స్‌లోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తరపున హెడ్ ఆఫ్ ఛాన్సరీ కుల్వంత్ సింగ్ పాల్గొన్నారు.

ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్ ఎగ్జిక్యూటివ్ అడ్వైజర్ డాక్టర్ వెంకట్ కొమ్మినేని, ప్రెసిడెంట్ శ్రీకుమార్ నంబియార్ల సారథ్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ కమ్యూనిటీ నాయకులు బాబు రామన్, రాధిక శివ, సురేంద్ర కరిగౌడ, శ్యామ్ అవ్వారి, జై చద్దా, అనూప్ గర్వాల్, రూపేష్ రాజ్‌కరన్, శ్రీరామ్ వడ్లమూడి, శ్రీధర్ చెన్నగిరి, గోవింద్ అగర్వాల్, సతీష్ కోసూరి, శ్రీనివాస్ గొట్టిపాటి, జనార్ధన్ గుర్రాల మద్దతు తెలిపారు. యోగా శిక్షకులు అన్నులా, కల్పిత, అశోక్‌కుమార్, ప్రభాత్... కామన్ యోగా ప్రొటోకాల్ ప్రకారం పాల్గొన్న వారితో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. యోగా విశిష్టతను, నిత్య జీవితంలో దాని ప్రాముఖ్యతను వివరించారు.

చిన్మయ మిషన్ ప్రాంగణాన్ని సుష్మిత గాదం ఎంతో సుందరంగా అలంకరించారు. వాలంటీర్లు మావుళ్ళు, నవీన్, అశోక్, హర్ష, తాతీ నాయుడు, శ్వేత, సూర్య మువ్వల, సాయి గోగినేని కార్యక్రమం విజయవంతం కావడానికి విశేష సేవలందించారు. దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాల నిర్వహణలో భారత కాన్సులేట్‌లతో చిన్మయ మిషన్ క్రమం తప్పకుండా భాగస్వామ్యం వహిస్తోంది.



యోగా సెషన్ల అనంతరం హాజరైన వారికి జగదీష్ కొమ్మినేని, సైబర్ మామ, దేశీ స్ట్రీట్ బైట్స్ వారు రుచికరమైన అల్పాహారాన్ని అందించారు.

ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవ గ్లోబల్ థీమ్ "యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్"కు అనుగుణంగా ఈ కార్యక్రమం సాగింది. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, సమాజంలో సామరస్యాన్ని పెంపొందించడంలో యోగా పాత్రను ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.

ముఖ్య అతిథి, ట్రెజరర్ కింబర్లీ యీ మాట్లాడుతూ... అరిజోనాలో ఆరోగ్యం, అంతర్-సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తున్న ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్ కృషిని అభినందించారు. హెడ్ ఆఫ్ ఛాన్సరీ కుల్వంత్ సింగ్ కాన్సులేట్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. సమగ్ర ఆరోగ్యం, స్థిరమైన జీవనశైలి, ప్రపంచ సంక్షేమం పట్ల భారతదేశానికి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటించారు.

డాక్టర్ వెంకట్ కొమ్మినేని మాట్లాడుతూ... తమకు నిరంతరం మద్దతు ఇస్తున్న ట్రెజరర్ కింబర్లీ యీకి కృతజ్ఞతలు తెలిపారు. అరిజోనా కమ్యూనిటీతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నందుకు భారత కాన్సులేట్ ప్రతినిధి కుల్వంత్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకుమార్ నంబియార్ మాట్లాడుతూ... ఉదయాన్నే విచ్చేసి కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన 175 మందికి పైగా ప్రతినిధులకు, వాలంటీర్లకు, యోగా గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సాంస్కృతిక ప్రదర్శనలు, అల్పాహార విందుతో ఈ వేడుకలు ముగిశాయి. ఫీనిక్స్‌లోని వైవిధ్యభరితమైన కమ్యూనిటీ కోసం ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్ మరిన్ని సంక్షేమ, సాంస్కృతిక కార్యక్రమాలను ముందు కూడా నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు.





# సౌదీ ప్రయాణికులకు బిగ్ అలర్ట్!

**మనీ లాండరింగ్‌కు అడ్డుకట్ట వేసేలా సౌదీ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన బంగారం, క్యాష్ ఉంటే డిక్లేర్ చేయాల్సిందే!**

**డిక్లరేషన్ పరిమితి 60వేల రియాల్స్ నుంచి 40 వేల రియాల్స్‌కు తగ్గింపు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు!**



**సౌదీ అరేబియా:** సౌదీ అరేబియా ప్రభుత్వం తమ దేశానికి వచ్చే, అక్కడి నుంచి వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల కోసం బంగారం, నగదు, ఇతర విలువైన వస్తువుల డిక్లరేషన్ నిబంధనలను మరింత కఠినతరం చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టాలను బలోపేతం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

**డిక్లరేషన్ పరిమితి తగ్గింపు:** గతంలో ప్రయాణికులు 60,000 సౌదీ రియాల్స్ అంతకంటే ఎక్కువ విలువైన బంగారం లేదా నగదు కలిగి ఉంటే కస్టమ్స్ అధికారులకు తెలియజేయాల్సి ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని 40,000 సౌదీ రియాల్స్ (భారత కరెన్సీలో సుమారు రూ.10.08 లక్షలు)కు తగ్గించారు.

**లిఖితపూర్వక డిక్లరేషన్ తప్పనిసరి:** మీ వద్ద 40,000 రియాల్స్ లేదా అంతకంటే ఎక్కువ విలువైన గోల్డ్ బిస్కెట్లు, ఆభరణాలు, విలువైన లోహాలు, వజ్రాలు లేదా నగదు ఉంటే విమానాశ్రయాల్లోని కస్టమ్స్ అధికారులకు తప్పనిసరిగా లిఖితపూర్వక డిక్లరేషన్ ఫారం సమర్పించాలి.

**ఒరిజినల్ బిల్లులు అవసరం:** కేవలం డిక్లరేషన్ ఇవ్వడమే కాకుండా ఆ వస్తువుల అసలు విలువను నిరూపించడానికి, అక్రమ రవాణాను అడ్డుకోవడానికి వాటికి సంబంధించిన ఒరిజినల్ కొనుగోలు ఇన్‌వాయిస్ (బిల్లు) లేదా రసీదులను కూడా చూపించడం తప్పనిసరి చేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

కొత్త నిబంధనల ప్రకారం ప్రయాణికులు తమ వద్ద ఉన్న బంగారం లేదా నగదు వివరాలను దాచినా, లేదా తప్పుడు సమాచారం ఇచ్చినా భారీ జరిమానాలు, చట్టపరమైన చర్యలు ఉంటాయి.

తాత్కాలిక జప్తు: నిబంధనలు ఉల్లంఘించినా లేదా మనీ లాండరింగ్ అనుమానాలు వచ్చినా సదరు వస్తువులను 72 గంటల వరకు స్వాధీనం చేసుకునే అధికారాన్ని జకాత్, పన్ను, కస్టమ్స్ అథారిటీకి కల్పించారు.

**భారీ జరిమానాలు:** మొదటిసారి తప్పు చేసినప్పుడు (మనీ లాండరింగ్ అనుమానం లేకపోతే) స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువలో 10% నుంచి 25% వరకు జరిమానా విధిస్తారు. అదే తప్పు మళ్లీ చేస్తే ఈ జరిమానా 50%కి పెరుగుతుంది.

**ఆర్థిక నేరాల విచారణ:** ఆర్థిక నేరాలకు సంబంధించిన బలమైన అనుమానాలు ఉంటే... ఆ కేసులను పబ్లిక్ ప్రాసిక్యూషన్, ఫైనాన్షియల్ ఇన్వెస్టిగేషన్స్ విభాగానికి బదిలీ చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

**ఇతర కఠిన నిబంధనలు:**

మనీ లాండరింగ్‌పై ఉక్కుపాదం మోపడంలో భాగంగా ఆర్థిక సంస్థలు తమ కస్టమర్ల లావాదేవీలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తులు, ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యుల విషయంలో మరింత కఠినమైన తనిఖీలు ఉంటాయి. అనుమానాస్పద లావాదేవీలను ఏడు పని దినాల వరకు నిలిపివేసే, ఆస్తులను స్తంభింపజేసే అధికారాలను కూడా దర్యాప్తు సంస్థలకు ఇచ్చారు.

# సీషెల్స్ స్వాతంత్ర్య వేడుకల్లో భారత సైనిక దళాల కవాతు

## ప్రత్యేక ఆకర్షణగా లేచి నిలబడిన ప్రధాని మోదీ



భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించాయి. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్ సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది.

మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ భారత ప్రధానికి అందజేశారు.

## డేటా ఆధారిత నిర్ణయాలే 'వికసిత్ భారత్'కు పునాది : పీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ మిశ్రా

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయం సాక్ష్యాధారాలు, కచ్చితమైన డేటా ఆధారంగానే ఉంటుందని పీకే మిశ్రా వివరించారు. 'మనం సాధించే ప్రగతిని, పథకాల అమలును నిరంతరం కొలవడానికి డేటా ఎంతో అవసరం. 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ డేటా ఆధారిత నిర్ణయాలే దిక్సూచిగా మారనున్నాయి' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం.. ప్రభుత్వ శాఖలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ) ద్వారా భారీ మొత్తంలో డేటా అందుబాటులోకి వస్తోందని మిశ్రా చెప్పారు. ఢిల్లీలో జరిగిన 20వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠమైన రికవరీని సాధించిందని మిశ్రా అన్నారు. వివిధ మంత్రిత్వ శాఖల డిజిటల్ కార్యకలాపాల ద్వారా జనరేట్ అవుతున్న డేటాను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం పలు అంశాలపై దృష్టి సారించిందని మిశ్రా తెలిపారు.

విభిన్న శాఖల డేటాను ఒకదానితో ఒకటి అనుసంధానించేలా చేయడం, సంప్రదాయ సర్వే డేటాతో ఈ అడ్మినిస్ట్రేటివ్ డేటా సరిపోలేలా నాణ్యతను మెరుగుపరచడం, అధికారిక గణాంకాల పరిధిని విస్తృతం చేస్తూ నమ్మకమైన సమాచారాన్ని అందుబాటులోకి తేవడం వీటి ప్రధాన ఉద్దేశమని మిశ్రా వెల్లడించారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠమైన రికవరీని సాధించిందని మిశ్రా అన్నారు.



## అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం కేసు...

# ఎనిమిది మందికి జ్యుడీషియల్ రిమాండ్

అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితులకు ప్రత్యేక అవినీతి నిరోధక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో వారు జూలై 13 వరకు జైలులోనే ఉండనున్నారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున నిందితులను జ్యుడీషియల్ కస్టడీలో ఉంచాల్సిన అవసరముందని పోలీసులు కోర్టుకు వివరించడంతో.. న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రామశంకర్ అలియాస్ తిన్నా యాదవ్ సహా అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామ్‌శంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ్‌లు నిందితులుగా ఉన్నారు. వీరంతా రామాలయానికి వచ్చిన విరాళాల నగదు, విలువైన వస్తువుల లెక్కింపు, నిర్వహణ బాధ్యతల్లో పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇప్పటికే నిందితుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(ఎస్ఐటీ).. సుమారు రూ.79.85 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. నిందితులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వారి ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు అకౌంట్లు, ఆస్తుల వివరాలను అధికారులు తనిఖీ చేస్తున్నారు. ఈ కేసులో కొందరు బ్యాంకు ఉద్యోగుల పాత్ర కూడా ఉందనే అనుమానంతో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. దీంతో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## రాజస్థాన్‌లో భవనం గోడ కూలి ముగ్గురి మృతి

రాజస్థాన్ జైపుర్‌లోని చందవాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ అకస్మాత్తుగా కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. కాగా.. కూలీలతో సహా 12 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. బేస్మెంట్‌లో ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు శిథిలాల్లో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు అధికారులు. శిథిలాల్లో చిక్కుకున్న మరి కొందరు కార్మికుల కోసం రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి.

# కాలుష్య రహిత ఢిల్లీవైపు వడివడిగా అడుగులు

## ప్రతిష్టాత్మక 'ఢిల్లీ ఈవీ పాలసీ 2026'కు సీఎం రేఖా ప్రభుత్వం ఆమోదముద్ర



దేశ రాజధానిని కాలుష్య రహిత నగరంగా మార్చే దిశగా ఢిల్లీ సర్కార్ కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి రేఖా గుప్తా అధ్యక్షతన ఇవాళ సమావేశమైన క్యాబినెట్, ప్రతిష్టాత్మక 'ఢిల్లీ ఈవీ పాలసీ 2026'కు ఆమోదముద్ర వేసింది. ఈ విధానానికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ప్రకటించిందని, లెఫ్టినెంట్ గవర్నర్ (రా+) తుది ఆమోదం లభించిన వెంటనే జూలై 1 2026 నుంచి దీనిని అమల్లోకి తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నూతన పాలసీ మార్చి 31, 2030 వరకు అమలులో ఉంటుంది. కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, పాత వాహనాల స్థానంలో పర్యావరణహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ఈసారి భారీగా 'స్క్రాపేజ్ ఇన్సెంటివ్‌లు', కొనుగోలు సబ్సిడీలను ప్రభుత్వం ప్రకటించింది.

### రూ.15,000 కోట్ల భారీ ప్రయోజనాలు

రానున్న నాలుగేళ్లలో ఈ రంగంలో నేరుగా రూ.7,000 కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పన్ను మినహాయింపులు, ఈవీ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఢిల్లీ ప్రజలకు మొత్తంగా రూ.15,000 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని ముఖ్యమంత్రి రేఖా గుప్తా తెలిపారు.

### పాత వాహనం ఇస్తే. రూ. 1 లక్ష వరకు స్క్రాపేజ్ బోనస్!

ఈ పాలసీలో అత్యంత ఆకర్షణీయమైన అంశం పాత బీఎస్4 లేదా అంతకంటే పాత వాహనాల స్క్రాపేజ్ విధానం. ఎవరైనా తమ పాత వాహనాన్ని వదిలేసి, కొత్త వాహనాన్ని (ఈవీ) కొనుగోలు చేస్తే, సాధారణ సబ్సిడీలతో పాటు అదనంగా స్క్రాపేజ్ ఇన్సెంటివ్ లభిస్తుంది. ఫోర్ వీలర్లు (కార్లు): పాత కారును మార్చి కొత్త ఈవీ కార్ కొంటే రూ.1,00,000 స్క్రాపేజ్ బోనస్ అందుకోవచ్చు. కమర్షియల్ ట్రక్కులకు గరిష్టంగా రూ.50,000 వరకు ప్రయోజనం ఉంటుంది. త్రీ వీలర్లు (ఆటోలకు రూ.25,000 స్క్రాపేజ్ ఇన్సెంటివ్ దక్కుతుంది. టూ వీలర్లు (బైకులు/స్కూటర్లు): రూ.10,000 అదనపు లబ్ధి చేకూరుతుంది. రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి 100శాతం మినహాయింపు ఉంటుంది. ఢిల్లీలో కొనుగోలు చేసే అన్ని రకాల ప్యూర్ ఎలక్ట్రిక్ వాహనాలకు (గ్రాబతీవ జుఎం) రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజుల నుంచి వంద శాతం పూర్తి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఫోర్ వీలర్ల కేటగిరీలో ఈ పన్ను మినహాయింపు కేవలం రూ.30 లక్షల లోపు (ఎక్స్-షోరూమ్ ధర) ఉండే ఎలక్ట్రిక్ కార్లకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.

క్యాబినెట్ భేటీ అనంతరం సీఎం రేఖా గుప్తా మాట్లాడుతూ 'అన్ని వర్గాల ప్రజలు, స్టేక్‌హోల్డర్లతో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాతే ఈ సమగ్ర ముసాయిదాను సిద్ధం చేశాం. జూలై 1 నుంచి ఢిల్లీలో వాహనం కొనే ప్రతి ఒక్కరికీ ఈ పాలసీ ద్వారా భారీ లాభం చేకూరుతుంది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో ఈవీ రంగానికి మద్దతు ఇవ్వలేదు' అని చెప్పారు. ఈ ప్రయత్నానికి మద్దతుగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఢిల్లీలో ఈవీ విప్లవాన్ని వేగవంతం చేసేందుకు ఢిల్లీ ప్రభుత్వం కొన్ని కఠినమైన టార్గెట్లను నిర్దేశించుకుంది. నగరవ్యాప్తంగా 32,000 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయడం, కర్షియల్ వాహనాలు, డెలివరీ బైకులు, ప్రభుత్వ, సంస్థాగత వాహన శ్రేణులను దశలవారీగా పూర్తిగా ఎలక్ట్రిక్‌గా మార్చడం. ఈ విప్లవాత్మక పాలసీ ద్వారా ఢిల్లీలో వాహనాల నుంచి వచ్చే ఉద్గారాలు గణనీయంగా తగ్గి, గాలి నాణ్యత మెరుగుపడుతుందని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది.

# దోహాలో నేడు అమెరికా, ఇరాన్ చర్చలు



**- ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ ట్రంప్ కీలక ప్రకటన**

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తాజా అంశాలపై చర్చించేందుకు రావాలని ఇరాన్ కోరిందన్నారు. ఇరాన్ అభ్యర్థన మేరకు ఖతార్ రాజధాని దోహా వేదిగా మంగళవారం సమావేశం ఉంటుందని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇరుదేశాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.

ఈ సమావేశంలో తుది ఒప్పందంపైనా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పశ్చిమాసియాలో ఇటీవల మళ్లీ చెలరేగిన ఉద్రిక్తతలకు తాత్కాలికంగా విరామం లభించనుంది. ఈ చర్చల్లో హోర్ముజ్ జలసంధిలో నౌకాయాన భద్రత, వాణిజ్య రవాణా పునరుద్ధరణ, ప్రాంతీయ స్థిరత్వం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి హామీ ఇవ్వడానికి ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, ఇరాన్ నౌకాశ్రయాలపై అమలులో ఉన్న కొన్ని పరిమితులను సడలించే అంశాన్ని అమెరికా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది పూర్తిస్థాయి శాంతి ఒప్పందం కాదని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఆర్థిక ఆంక్షలు, హోర్ముజ్ జలసంధిపై భద్రతా అంశాలు వంటి కీలక సమస్యలపై ఇంకా తుది అంగీకారం కుదరాల్సి ఉంది.

కాగా ఖతార్ లో ఈ వారం ఇరాన్– అమెరికా బృందాల మధ్య సమావేశాలు నిర్వహించే ప్రణాళికలేవీ లేవని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరిబబాడి పేర్కొన్నారు. దోహాలో మంగళవారం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరగనున్నట్లు వస్తున్న వార్తలను తాము ధ్రువీకరించలేమని తెలిపారు. పరిస్థితులు చక్కబడిన తర్వాతే చర్చలు జరుగుతాయని స్పష్టం చేశారు.

ఇటీవలి ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. 24 గంటల వ్యవధిలోనే, అమెరికా రెండుసార్లు ఇరాన్ సైనిక స్థావరాలు, డ్రోన్ బేస్‌లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. మళ్లీ యుద్ధం మొదలయ్యే అవకాశాలున్నాయనే ఆందోళనలు వ్యక్తమైన నేపథ్యంలో దోహాలో ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయనే వార్త కొంత ఊరటనిస్తోంది.

# ఖమేనీ అంత్యక్రియలకు ఏర్పాట్లు

**- జులై 5 నుంచి 9 వరకు కార్యక్రమం**

అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జులై 5 నుంచి 9 వరకు అంత్యక్రియల కార్యక్రమం జరగనుంది. భారత్ తరఫున కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరిటా, బీహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ హాజరుకానున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వర్గాలు పేర్కొనగా.. దీనిపై ఇంతవరకు భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

ఇరాన్ పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టిన తొలి రోజే 86 ఏళ్ల అలీ ఖమేనీ సహా 40 మంది అత్యున్నత సైనికాధికారులు మృతి చెందారు. ఖమేనీ కుమార్తె, అల్లుడు, కోడలు, మనవరాలు మృతి చెందగా.. కుమారుడు మొజ్తాబా కూడా గాయపడినట్లు వార్తలు వచ్చాయి. జులై 9న ఖమేనీ స్వస్థలం మషాద్ లో ఆయనను ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రెండు కోట్ల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికార వర్గాలు చెబుతున్నాయి.



అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని నరేంద్ర మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఆహ్వానించినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

**మొజ్తాబా బయటకొస్తారా?**

ఈ క్రమంలోనే యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి బహిరంగంగా కనిపించని అలీ ఖమేనీ కుమారుడు మొజ్తాబా ఖమేనీ పైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఈ కొత్త సుప్రీం లీడర్ తండ్రి అంత్యక్రియల్లో పాల్గొంటారా.. రహస్య ప్రాంతం నుంచి దేశాన్ని నడిపిస్తోన్న ఆయన ఇప్పుడైనా బహిరంగంగా కనిపిస్తారా.. అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత ఫిబ్రవరి 28న ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని సుప్రీం లీడర్ ఉన్న భవనంపై జరిగిన దాడుల్లో మొజ్తాబా గాయపడ్డారు. ఆయన కాలికి తీవ్ర గాయం కావడంతో పాటు ముఖమంతా కాలిపోయినట్లు ఆ దేశ మీడియా గతంలో వెల్లడించింది. మొజ్తాబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయనను రహస్య ప్రాంతంలో ఉంచి చికిత్స అందిస్తున్నారని పేర్కొంది. ఇజ్రాయెల్ నిఘాకు దొరకకుండా ఉండటం కోసం.. ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు కూడా ఆయనను కలిసేందుకు వెళ్లడం లేదని వార్తలు వచ్చాయి. పాలనా వ్యవహారాల్లో మాత్రం మొజ్తాబా పేరు వినిపిస్తోంది. ఆయన పేరిటే ప్రభుత్వ ప్రకటనలు వస్తున్నాయి. కానీ సుదీర్ఘకాలంగా మొజ్తాబా బహిరంగంగా కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వాటికి చెక్ పెట్టేలా అంత్యక్రియల్లో మొజ్తాబా కనిపిస్తారా.. అనే చర్చ మొదలైంది. అలీ ఖమేనీ మరణించిన తర్వాత మొజ్తాబాను ఇరాన్ సుప్రీం లీడర్ గా ఎన్నుకొన్న సంగతి తెలిసిందే.

## ‘తీస్తా’పై బంగ్లాకు సహకరిస్తాం: చైనా



చైనా మరోసారి తన కపట బుద్ధి బయటపెట్టుకుంది. బంగ్లాదేశ్‌లో తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టుకు సంబంధించి భారత్‌నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో చైనా స్పందించింది. బంగ్లాకు తన సహకారాన్ని పునరుద్ఘాటించింది. ఈ విషయంలో మూడో పక్షం ప్రభావం తమపై ఉండదని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ తెలిపారు. ‘తీస్తా’ను బంగ్లాదేశ్‌కు జీవనాధార ప్రాజెక్టుగా పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు మద్దతుగా తన వంతు సాయం చేయడానికి చైనా ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. అభివృద్ధి వ్యూహాలలో బంగ్లాదేశ్‌తో మరింత సమన్వయం సాధించడానికి, ఆర్థిక, వాణిజ్యం, నీటిపారుదల వంటి రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని గువో జియాకున్ పేర్కొన్నారు. తీస్తా ప్రాజెక్ట్ పై ఇరు దేశాల నిపుణులు సాంకేతిక అధ్యయనం నిర్వహిస్తారని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రెహమాన్ తెలిపారు.

వ్యూహాత్మకంగా సున్నితమైన సిలిగుడి కారిడార్ (చికెన్స్ నెక్)కు ఈ నది సమీపంలో ఉన్నందున.. ఈ ప్రాజెక్టులో చైనా జోక్యం భారత్‌కు ప్రమాదకరమే. బంగ్లా– చైనా ఉమ్మడిగా కార్యకలాపాలు చేపడితే రక్షణ పరంగా ఇబ్బందులు తలెత్తుతాయని కేంద్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

## అఫ్ఘాన్ సరిహద్దులో పాక్ వైమానిక దాడులు



అఫ్ఘానిస్థాన్‌లో జనావాసాలను లక్ష్యంగా చేసుకుంటూ ప్రపంచానికి మాత్రం ఉగ్రవాదులను మట్టుపెట్టామని పాకిస్థాన్ అసత్యాలు చెబుతోంది. తాజాగా ఆదివారం అర్ధరాత్రి తర్వాత అఫ్ఘాన్ సరిహద్దులో పాక్ జరిపిన దాడుల్లో 35 మంది ప్రాణాలు కోల్పోయారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం..అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో అఫ్ఘాన్ సరిహద్దు ప్రాంతాలపై పాక్ వైమానిక దళాలు బాంబుల వర్షం కురిపించాయి. ఈ తర్వాత పాక్ ఒక కుటిల వ్యూహాన్ని అనుసరించింది. గాయపడిన, చిక్కుకుపోయిన వారిని కాపాడుకునేందుకు సహాయ సిబ్బంది, గ్రామస్థులు వచ్చిన సమయంలో పాక్ విమానాలు రెండోసారి బాంబులు వేశాయి. 25 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు పాక్ దాడి చేసింది. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ దాడితో (దీనినే డబుల్ ట్యాప్ అంటారు) మృతుల సంఖ్య భారీగా పెరిగి, 35కి చేరింది. వారిలో మహిళలు, చిన్నారులు ఉన్నారు. ముందు ఒక దాడి జరిపి.. బాధితులకు సహాయంగా వచ్చేవారి కోసం మాటు వేసి మరో సారి దాడి చేయటాన్ని పాకిస్థాన్ అత్యంత హేయంగా సమర్థించుకుంది. తాము కేవలం ఉగ్రవాదులపైనే దాడి చేశామని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతోంది. ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్, కరాచీలోని పాకిస్థాన్ రేంజర్స్ క్యాంప్‌పై ఇటీవల జరిగిన పలు ఉగ్రదాడులకు ప్రతీకారం తీర్చుకున్నామని పాక్ సమాచార శాఖ మంత్రి ఎక్స్ వేదికగా వెల్లడించారు. గతవారం కరాచీలో జరిగిన దాడిలో ముగ్గురు పారామిలిటరీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా అత్యంత కచ్చితత్వంతో తాము జరిపిన దాడుల్లో మూడు లక్ష్యాలు ధ్వంసమైనట్లు మంత్రి వెల్లడించారు. ఈ వైమానిక దాడులను అఫ్ఘాన్ ఖండించింది.

## 24 గంటల్లో మూడు శిఖరాల అధిరోహణ

**- బ్రిటన్ యువరాణి ఘనత**



బ్రిటన్ యువరాజు విలియమ్ సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ సరికొత్త ఘనత సాధించారు. కేవలం 24 గంటల్లోనే మూడు శిఖరాలను అధిరోహించారు. ఏడాది క్రితమే క్యాన్సర్ నుంచి కోలుకున్న ఆమె ... ఓ ఛారిటీ కార్యక్రోసం ఈ శిఖరాలను అధిరోహించారు. ఈ విషయాన్ని రాజకుటుంబానికి చెందిన సోషల్ మీడియా ఖాతాలో ఆమె పంచుకున్నారు..

‘నేషనల్ త్రీ పీక్స్ ఛాలెంజ్’లో భాగంగా కేట్ మిడిల్టన్ ఈ శిఖరాలను అధిరోహించారు. 24 గంటల వ్యవధిలో స్కాట్లాండ్లోని బెన్ నెవిస్, ఇంగ్లాండ్‌లోని స్కాఫెల్ పీక్, వేల్స్ లోని స్నోడాన్ శిఖరాలను ఎక్కారు. మొత్తం 37 కిలోమీటర్ల ట్రెక్కింగ్ చేసి ఆమె ఈ ఛాలెంజ్‌ను పూర్తి చేశారు. “క్యాన్సర్ కేవలం శరీరంపై మాత్రమే ప్రభావం చూపించదు. మన ఆలోచనా విధానాన్ని మార్చేస్తుంది. ఇది నేను వ్యక్తిగతంగా తెలుసుకున్నా. క్యాన్సర్ నుంచి బయటపడాలంటే కేవలం మందులొక్కటే సరిపోవని అర్థం చేసుకున్నా. అందుకే ఈ ఛాలెంజ్‌ను స్వీకరించా. ఆ మహమ్మారి నుంచి బయటపడిన తర్వాత జీవితం ఎలా ఉంటుందనేది తెలుసుకునేందుకే ప్రయత్నించానని కేట్ ఈ పోస్టో రాసుకొచ్చారు. తాను క్యాన్సర్ బారిన పడినట్లు 2024 మార్చిలో కేట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ప్రజా జీవితానికి దూరంగా ఉన్న ఆమె.. ఆసుపత్రిలో పలు దశల వారీగా కీమోథెరపీ చేయించుకున్నారు. ఈ మహమ్మారి నుంచి తాను పూర్తిగా బయటపడినట్లు గతేడాది జనవరిలో వెల్లడించారు. అప్పటి నుంచి క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## ట్రంప్‌తో చర్చలకు సిద్ధం: పుతిన్



ఉక్రెయిన్తో ఘర్షణలను ముగించేలా అమెరికాతో చర్చలు కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వెల్లడించారు. ఇరాన్‌తో ఒప్పందం ఒక కొలిక్కి వచ్చిన తర్వాత.. అమెరికా ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేర్డ్ కుష్నర్ తమ దేశంలో పర్యటిస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. గత సంవత్సరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్–పుతిన్ మధ్య అలస్కాలో చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. వాటి గురించి రష్యా అధ్యక్షుడు మాట్లాడారు. ఒప్పందాలు కుదరకపోయినా.. గతంలో చర్చించిన అంశాలపై చర్చలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

ఇదిలాఉంటే.. కొంతకాలంగా రష్యా ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులు చేస్తోంది. దీంతో రష్యాకు చెందిన స్లావ్యాన్స్క్, యారోస్లావ్ చమురు శుద్ధి కర్మాగారాలు దెబ్బతిన్నాయి. ఈ దాడులతో రష్యాలో ఇంధన కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని తొలిసారి పుతిన్ అంగీకరించారు. చమురు కేంద్రాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, ఉత్పత్తి పెంచుతామని వెల్లడించారు. మరోవైపు, ఈ దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మాట్లాడుతూ.. రష్యా సామర్థ్యాన్ని బలహీనపరిచే ఆపరేషన్లను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# యూఎస్ ఓపెన్ సూపర్-300 రన్నరప్‌గా శ్రీకాంత్



భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్ యూఎస్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో చైనీస్ తైపీకి చెందిన సు లియాంగ్ చేతిలో 15-21, 21-16, 9-21 తేడాతో ఓటమిపాలయ్యాడు. గంటకు పైగా సాగిన హోరాహోరీ పోరులో తొలి గేమ్ కోల్పోయిన శ్రీకాంత్ రెండో గేమ్‌లో అద్భుతంగా పుంజుకుని సమం చేసినా.. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థి వేగానికి తట్టుకోలేక టైటిల్‌ను చేజార్చుకున్నాడు. ఈ సీజన్‌లో శ్రీకాంత్‌కు ఇది తొలి ఫైనల్ కాగా.. మొత్తంగా రెండోసారి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఏడాది మలేషియా మాస్టర్స్ సూపర్-500, సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ సూపర్-300 టోర్నీల్లోనూ అతడు రెండో స్థానంలో నిలిచాడు.

మాజీ ప్రపంచ నంబర్ వన్ 33 ఏళ్ల శ్రీకాంత్ మ్యాచ్‌ను వేగంగానే ఆరంభించాడు. అయితే ఒక ర్యాలీలో రాకెట్ నెట్ దాటడంతో వచ్చిన ఫాల్ట్ కారణంగా అతడి లయ దెబ్బతింది. శ్రీకాంత్ అనవసర తప్పిదాలను సద్వినియోగం చేసుకున్న ప్రపంచ 46వ ర్యాంకర్ సు లియాంగ్ తొలి గేమ్‌లో ఆధిపత్యం చెలాయించాడు. మధ్యలో శ్రీకాంత్ 10-10తో స్కోరును సమం చేసినప్పటికీ, విరామం తర్వాత ప్రత్యర్థి వేగాన్ని మరింత పెంచి తొలి గేమ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. రెండో గేమ్‌లో మాత్రం శ్రీకాంత్ తన అనుభవాన్ని ప్రదర్శించాడు. శక్తివంతమైన స్మాష్‌లు, అద్భుతమైన నెట్ ప్లేతో ఆధిక్యం సాధిస్తూ 21-16తో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లాడు. అయితే చివరి గేమ్‌లో సు లియాంగ్ దూకుడు పెంచాడు. వేగవంతమైన షాట్లతో శ్రీకాంత్‌పై ఒత్తిడి తెచ్చి భారీ ఆధిక్యం సాధించాడు. వరుస పాయింట్లు సాధించి 21-9తో గేమ్‌తో పాటు తన కెరీర్‌లో తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

## ఐర్లాండ్ క్రికెట్ అభిమానులకు షాక్

### హెడ్ కోచ్ మలన్ రాజీనామా




చరిత్రలో నిలిచిపోయే విజయం తాలూకు మధురాను భూతుల్ని పదిలంగా మనసులో దాచుకునేలా ఐర్లాండ్ క్రికెట్ జట్టు హెడ్ కోచ్ హెన్రిచ్ మలన్ పదవికి రాజీనామా చేశాడు. ప్రపంచ ఛాంపియన్ భారత జట్టుపై టీ20 సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి చారిత్రాత్మక విజయంతో ఊపుమీదున్న ఐర్లాండ్ క్రికెట్‌లో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత్‌తో జరిగిన రెండో టీ20లో ఒక పరుగు తేడాతో ఉత్కంఠ విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్న 24 గంటల వ్యవధిలోనే.. ఆ జట్టు ప్రధాన కోచ్ హెన్రిచ్ మలాన్ తన పదవికి రాజీనామా చేశారు.

తొలిసారి టీమిండియా పై టీ20 సిరీస్‌ను ఐర్లాండ్ కైవసం చేసుకుంది. ఇంతవరకూ ఎప్పుడూ వరుసగా రెండు మ్యాచుల్లో గెలవని ఐర్లాండ్ భారత్‌పై రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో గెలుచుకుని చరిత్ర సృష్టించింది. దీని వెనుక హెడ్‌కోచ్ మలన్‌దే కీలక పాత్ర. ఈ క్రమంలో అభిమానులకు షాక్ ఇస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాడు. కోచింగ్ బాధ్యతల నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఐర్లాండ్ క్రికెట్ కొత్త ప్రధాన కోచ్‌గా గ్యారీ విల్సన్‌ను నియమిస్తూ క్రికెట్ బోర్డు ప్రకటన చేసింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్ కోసం ఐర్లాండ్ జట్టు అతడి నేతృత్వంలో సిద్ధం కానుంది.

**నాలుగేళ్ల కిందట..**

ఐర్లాండ్ కు 2022లో మలన్ ప్రధాన కోచ్‌గా వచ్చాడు. 45 ఏళ్ల ఈ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు సోమవారం ఉదయమే ఐర్లాండ్ మేనేజ్మెంట్‌కు తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. 2027 వరకు మలన్ పదవీకాలం ఉంది. అయితే, ఇప్పుడు భారత్‌పై విజయం సాధించడంతో.. వైదొలిగేందుకు ఇదే మంచి తరుణమని మలన్ భావించాడు. వచ్చే ప్రపంచ కప్ కోసం జట్టును సన్నద్ధం చేసేందుకు కొత్త కోచ్‌కూ సమయం ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. అఫ్గానిస్థాన్తో ఆగస్ట్‌లో వన్డే సిరీస్ ను ఐర్లాండ్ ఆడనుంది. అప్పట్నుంచి కోచింగ్ బాధ్యతలను విల్సన్ తీసుకుంటాడని బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది.

**గౌరవంగా భావిస్తున్నా..: మలన్**

ఐర్లాండ్ కోచ్‌గా పనిచేయడం గర్వంగా భావిస్తున్నా.. జట్టులోని ఆటగాళ్ళు, సహాయక సిబ్బంది, ఐరిష్ క్రికెట్ కమ్యూనిటీతో మంచి సంబంధాలు ఉన్నాయి.. టీ20 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్‌పై విజయం సాధించడం ఎప్పటికీ మరిచిపోలేం.. అబుదాబిలో అఫ్గాన్‌పై ఏకైక తొలి టెస్టులో గెలవడం, స్వదేశంలో జింబాబ్వేపై టెస్టు విజయం ఎప్పటికీ మరిచిపోలేను.. ఇక ఇండియా, పాకిస్థాన్, విండీస్, దక్షిణాఫ్రికాపై టీ20 సిరీస్‌లను సొంతం చేసుకున్నాం.. టీ20 ప్రపంచ కప్‌కు నేరుగా అర్హత సాధించాం. నిలకడైన ఆటతీరుతో ప్రపంచ ఛాంపియన్లనే ఓడించామని మలన్ తెలిపాడు.

## వైభవ్‌ను ఆడించాల్సిందే: గవాస్కర్



పసికూన ఐర్లాండ్‌తో టీ 20 సిరీస్ ఓటమి నేపథ్యంలో.. తుది జట్టులో వైభవ్ సూర్యవంశీకి ఛాన్స్ ఎందుకు ఇవ్వలేదనే ప్రశ్నలు -టీమ్ ఇండియా మేనేజ్మెంట్‌కు ఎదురవుతున్నాయి. సంజు శాంసన్ రెండు మ్యాచుల్లోనూ విఫలమై నిరాశపరిచాడు. ఇషాన్ కిషన్ కూడా ప్రభావం చూపించలేదు. దీంతో వైభవ్‌ను కనీసం ఐర్లాండ్‌తో రెండో టీ20లోకైనా తీసుకుంటే బాగుండేదని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. ఇంగ్లాండ్ తోనైనా అతడికి అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ మాట్లాడారు. నెల రోజుల కిందట ఓ కార్యక్రమంలో వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడా. ఐర్లాండ్ తో రెండు మ్యాచులను ఆడుతాడని అంచనా వేశా. ఎందుకంటే అతడి ఫామ్ ఆ స్థాయిలో ఉంది. కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా బరిలోకి దింపుతారని ఆశించా. కానీ, అలా జరగలేదు. వైభవ్ ఒక్కడే మ్యాచ్‌ను గెలిపిస్తాడని చెప్పను. ఏమో అతడు కూడా 10-15 పరుగులకే పెవిలియన్‌కు చేరొచ్చేమో. కానీ, కుర్రాడికి అవకాశం ఇస్తే బాగుండేది. ఈ రెండు మ్యాచులు అతడి కెరీర్‌కు మంచి ఛాన్స్ లా ఉండేవి. ఇప్పుడిక ఆ సిరీస్ ముగిసింది. కనీసం అతడిని ఇంగ్లాండ్ తో మ్యాచుల్లోనైనా ఆడించాలి. మరీ ఎక్కువ కాలం వైభవ్‌ను ఆపొద్దు. తప్పకుండా తొలి మ్యాచ్లోనే బరిలోకి దింపాలి. ఫామ్‌లో లేని ప్లేయర్లను బెంచిపై కూర్చోబెట్టి.. వైభవ్‌కు ఛాన్స్ ఇవ్వాలి. ఓపెనర్ లేదా నంబర్ -3 అనేది మేనేజ్‌మెంట్ ఇష్టం. కానీ, ఇంగ్లాండ్ తో సిరీస్‌లో అతడు తొలి మ్యాచ్ ఆడాల్సిందే. ఐర్లాండ్ తో ఓపెనర్లు అభిషేక్, సంజు బాగా ఆడి ఉంటే తప్పించడం సరైన నిర్ణయం అయ్యేది కాదు. కానీ, ఇప్పుడు అవకాశం ఉంది. కనీసం మిడిలార్డర్లో ఒకరిని మినహాయించి వైభవ్‌కు చోటు కల్పించాలని సునీల్ గవాస్కర్ సూచించారు.

## 2028 ఒలింపిక్స్ .. భారత మహిళల క్రికెట్ జట్టు క్వాలిఫై



టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించి బాధలో ఉన్న భారత మహిళల క్రికెట్ జట్టుకు ఇదో శుభవార్త. 2028 ఒలింపిక్స్ పోటీలకు హర్మన్ ప్రీత్ సేన అర్హత సాధించింది. ఈ మేరకు ఐసీసీ, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ధ్రువీకరించాయి. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచ కప్ టీమ్‌ఇండియా సెమీ ఫైనల్స్‌కు చేరుకోలేకపోయింది. అయితే, ఈ టోర్నీలో ఆసియా తరఫున భారత్ అత్యుత్తమ ప్రదర్శన చేసింది. దీంతో భారత జట్టు ఒలింపిక్ బెర్తు ఖాయం చేసుకుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా కూడా క్వాలిఫై అయ్యాయి. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 లో ఒలింపిక్ గేమ్స్ జరగనున్నాయి. గతంలో 1900లో ఒక్కసారి మాత్రమే ఒలింపిక్స్‌లో భాగమైన క్రికెట్.. 2028లో పునరాగమనం చేయబోతున్న సంగతి తెలిసిందే. లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలను ఆరు జట్లతో నిర్వహించనున్నారు.

## మూడో టెస్ట్‌లో న్యూజిలాండ్ ఘన విజయం

### *2-1తో ఇంగ్లండ్‌పై టెస్ట్ సిరీస్ కైవసం*




ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1తో గెలుచుకుంది. 373 పరుగుల లక్ష్య ఛేదనలో 103/4 ఓవర్ నైట్ స్కోరుతో సోమవారం ఐదో రోజు బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు 212 పరుగులకు ఆలవుట్ అయింది. దీంతో మూడో టెస్ట్‌లో న్యూజిలాండ్ 160 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి టెస్టును న్యూజిలాండ్, రెండో టెస్టును ఇంగ్లండ్ గెలుచుకోగా నిర్ణయాత్మక మూడో టెస్ట్‌లో గెలిచిన న్యూజిలాండ్ సిరీస్ కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారెల్ మిచెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

సంక్షిప్త స్కోర్లు: న్యూజిలాండ్ 438, 288/9 డిక్లేర్డ్.. ఇంగ్లండ్ 354, 212 (51.2 ఓవర్లలో).

2015 తరువాత స్వదేశంలో 23 టెస్ట్ సిరీస్‌లు ఆడిన ఇంగ్లండ్ 14 సిరీస్‌ల్లో గెలిచి, ఏడింటిని డ్రా చేసుకుంది. 2 సిరీస్‌లు మాత్రమే ఓడిపోయింది. అవి రెండూ (2021, 2026) న్యూజిలాండ్‌తోనే కావటం విశేషం.

# ఓటీటీకి 'అబ్సెషన్'




గత నెలలో అనామకంగా థియేటర్లలకు వచ్చి ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు నమోదు చేస్తున్న ఆంగ్ల చిత్రం 'అబ్సెషన్'. కర్రీ బార్కర్ స్వయంగా రచించి దర్శకత్వం వహించిన ఈ మూవీలో ఇండే నవారెట్, మైఖేల్ జాన్స్టన్, కూపర్ టాంలిన్సన్, మేగన్ లాన్‌లెస్, ఆండీ రిక్టర్ కీలక పాత్రల్లో నటించారు.

కేవలం రూ.7కోట్ల 8లక్షల వ్యయం (750,000 డాలర్లు)తో రూపొందిన ఈసినిమా ఇప్పటికే వరల్డ్‌వైడ్‌గా 370 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టి చాలా దేశాల్లో విజయవంతగా రన్ అవుతుంది. ముఖ్యంగా మే 15న థియేటర్లలో రిలీజ్ అయిన ఈ మూవీ ఇప్పటికే ఇండియాలోనే రూ.77 కోట్లు వసూలుచేసి ఈ సంవత్సరం హయ్యస్ట్ హాలీవుడ్ గ్రాసర్‌గా నిలిచింది.అలాంటి ఈ చిత్రం ఇప్పుడు సడన్‌గా డిజిటల్ స్ట్రీమింగ్‌కు రెడీ అయింది.

బారోన్ అలియాస్ బేర్ (మైఖేల్ జాన్స్టన్) మ్యూజిక్‌స్టోర్ ఉద్యోగి. స్నేహి తురాలు నిక్కీ ఫ్రీమెన్ (ఇండీ నవరెట్టే) అంటే ఎంతో ఇష్టం. తన ప్రేమను వ్యక్త పరిస్తే ఆమె అంగీకరిస్తుందో లేదోనని భయంతో చెప్పకుండా ఉండిపోతాడు. ఆమే తనను ప్రేమిస్తే బాగుంటుందని ఆశపడతాడు. ఈ క్రమంలోనే కోర్కెలు నెరవేర్చే ఓ వింత స్టిక్ ని కొంటాడు. దాన్ని విరగ్గొట్టి మనసులో ఏదైనా అనుకుంటే అది నెరవేరుతుంది. ఈ మాయా స్టిక్ ను విరగ్గొట్టి 'ఈ ప్రపంచంలో అందరికంటే ఎక్కువగా నన్ను నిక్కీ ప్రేమించాలి' అని కోరుకుంటాడు. దాని ప్రభావంతో బేరును నిక్కీ ప్రేమించడం మొదలు పెడుతుంది. దీంతో బేర్ ఆనందానికి కూడా హద్దులు ఉండవు. మొదట్లో బాగున్నా. రోజులు గడిచే కొద్దీ నిక్కీ ప్రేమ హద్దులు దాటుతుంది. నిక్కీ ప్రేమ బేర్‌కు సరికొత్త తలనొప్పి తెచ్చి పెడుతుంది. బేర్ అనుక్షణం తన వద్దే ఉండాలని పట్టు బడుతుంది. తనతో నిమిషం కూడా విడిచి ఉన్నా, ఇతరులతో ఉన్నా తీవ్రంగా స్పందిస్తూ హద్దులు కూడా దాటుతూ ఉంటుంది. ఓ సందర్భంలో క్రూరంగా మారి హత్యలు చేసే వరకు వస్తుంది. ఈ నేపథ్యంలో బేర్ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది, ఆ సిట్యువేషన్ నుంచి బయట పడ్డాడా లేదా అనేది కథ. ఈ మూవీ జూన్ 30 నుంచి యాపిల్ టీవీ ఓటీటీలో కేవలం ఇంగ్లీష్‌లో అన్‌కట్ వర్షన్ స్ట్రీమింగ్ అవనుండగా త్వరలోనే తెలుగు, ఇతర భాషల్లోనూ అందుబాటులోకి తీసుకురానున్నారు.

# దేవసేనాని కార్తికేయుడిగా ఎన్టీఆర్




టాలీవుడ్ సినీ అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రకటన వచ్చేసింది. మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో మరో భారీ చిత్రం రాబోతోంది. పురాణాలతో ముడిపడిన కథతో ఈ చిత్రం రానుంది. ఇందులో ఎన్టీఆర్ కార్తికేయుడిగా కనిపించనున్నారు. ఇదే విషయాన్ని ఎన్టీఆర్ స్వయంగా ప్రకటించారు. శివుడి కుమారుడు..పార్వతిదేవికి గర్వకారణం... దేవ సేనాని.. మరోసారి త్రివిక్రమ్..' అంటూ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో ఎన్టీఆర్ పేర్కొన్నారు.

'అరవింద సమేత వీర రాఘవ'వంటి క్లాసిక్ మాస్ హిట్ తర్వాత వీరిద్దరి కాంబోలో రాబోతున్న రెండో చిత్రం కావడంతో.. అప్పుడే ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌ను హారిక అండ్ హాసిని క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు), నందమూరి కల్యాణ్‌రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మేకర్స్ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే.. ఒక భారీ యుద్ధ భూమి బ్యాక్‌డ్రాప్‌లో, ఆకాశం వైపు చూపిస్తున్న త్రిశూలం.. దాని చుట్టూ ఉన్న సంస్కృత శ్లోకం పోస్టర్‌కే హైలైట్‌గా నిలిచాయి.

మరోవైపు నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ ప్రాజెక్ట్ రేంజ్ ఏంటో చెప్తూ చేసినట్వీట్ వైరల్ అవుతోంది. 'ఉత్తరాదిన జన్మించి.. దేశ హృదయభూమిలో రాటు దేలి..దక్షిణాదిన పూజలందుకుంటున్నాడు. ఇప్పుడు.. విశ్వవ్యాప్తం కావడానికి సిద్ధమైన ఒక అద్భుత గాథ!' అంటూ సినిమా పాన్ – వరల్డ్ స్థాయిలో ఉండబోతోందని హింట్ ఇచ్చారు. తెలుగు భాషకు ప్రాణం పోసే త్రివిక్రమ్ కలం సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించడానికి సిద్ధమైందని నాగవంశీ తెలిపారు. ఈ సినిమా విషయంలో పరిమితులు, సరిహద్దులు ఉండవన్నారు.

మరి ఎన్టీఆర్‌ను కార్తికేయుడిగా త్రివిక్రమ్ ఎలా చూపిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరం. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'వారణాసి'లో మహా యుద్ధం!

## - 3,500 మంది జూనియర్ ఆర్టిస్టులు, 50 వేల వానరాలు



దర్శకధీరుడు రాజమౌళి ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతున్న అన్సీ ఇంటర్‌నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్‌లో హంగామా చేస్తున్నారు. ఆయన తీసిన చిత్రాల ప్రొజెక్షన్ అక్కడ జరుగుతోంది. ప్రపంచ స్థాయి సినీ దర్శకులతో ఆయన ఇంటరాక్ట్ అవుతున్నారు. అలాగే గత చిత్రాల, ప్రస్తుతం తెరకెక్కిస్తున్న వారణాసి సినిమాల ప్రత్యేకతలను ఆయన వివరిస్తున్నారు. ఈ మేరకు ఆయన తాజాగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, టైమ్ ట్రావెల్, ఫాంటసీ, యాక్షన్, అడ్వెంచర్ ఇలా అనేక అంశాలను మిళితం చేసి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

రాజమౌళి మాట్లాడుతూ 'ఆఫ్రికా అడవుల్లో జంతువుల క్రూరత్వం, అంటార్కిటికాలోని మంచు పర్వతాల చల్లదనం, రామాయణంలోని పాత్రలు, ప్రకృతి విలయాలు, ఫాంటసీతో ముంచెత్తే అద్భుత విన్యాసాలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తాయి. అయితే వీటి అన్నింటి కంటే తండ్రీ కొడుకుల మధ్య ఉండే బంధం, భావోద్వేగాలు ఈ కథకు మూలం అని అన్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి చేసినట్లు జక్కన్న తెలిపారు. అయితే ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన షెడ్యూల్ త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభించనున్నారట. టాలీవుడ్ వార్తలు

హీరోతో పాటు 3,500 మంది జూనియర్ ఆర్టిస్టులతో ఈ షూటింగ్ జరగనుందని, అవన్నీ యుద్ధానికి సంబంధించిన సన్నివేశాలని రాజమౌళి తెలిపారు. ఈ సన్నివేశాల్లో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉండబోతున్నాయట. ఈ యుద్ధ సన్నివేశాలు ఏకంగా 50 వేల మంది వానరులు ఒకేసారి తెరపై కనిపించడానికి నూతన విజువల్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు రాజమౌళి తెలిపారు. ఇది ప్రేక్షకులకు కనీవినీ ఎరుగని రీతిలో ఉంటుందని రాజమౌళి చెప్పారు. దుర్గా ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# నవంబర్ 19న 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్

తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఈ నగరానికి ఏమైంది' (ఈఎన్ఈ) విశ్వక్సేన్, సుశాంత్‌రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2018 లో విడుదలై విజయాన్ని సాధించింది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు గతంలో ప్రకటించిన మేకర్స్ షూటింగ్ కూడా ప్రారంభించారు. 'ఈఎన్ఈ' రిపీట్ పేరుతో సీక్వెల్ రానుంది.

'ఈ నగరానికి ఏమైంది' విడుదలై ఎనిమిదేళ్లు అయిన సందర్భంగా ఈ సీక్వెల్ విడుదల తేదీని పంచుకుంటూ మేకర్స్ సోమవారం ఓ వీడియో విడుదల చేశారు.నవంబర్ 19న ఈసినిమా (ఈఎన్ఈ2) రానున్నట్లు తెలిపారు. త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. 'ఈ నగరానికి ఏమైంది' ఓటీటీలోనూ ట్రెండ్ సెట్ చేసింది. అలాగే రీ–రిలీజ్లోనూ ఊహించని కలెక్షన్లను వసూళ్లు చేసింది. ఇక సీక్వెల్లో అగ్ర కథానాయకుడు బాలకృష్ణ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.






# బెల్లంకొండ శ్రీనివాస్ అరుదైన రికార్డ్

టాలీవుడ్‌లో ఏ హీరోకు లేని అరుదైన రికార్డును బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'జయ జానకి నాయక' 100కోట్ల వ్యూస్‌ను దక్కించుకుని సరికొత్త రికార్డు సాధించింది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన ఈ సినిమా 2017లో విడుదలైంది.

'జయ జానకి నాయక' చిత్రాన్ని హిందీలో 'ఖూన్‌ఖార్' పేరుతో డబ్బింగ్‌చేసి యూట్యూబ్‌లో విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా 1 బిలియన్(100 కోట్ల) వ్యూస్‌ను సాధించింది.యూట్యూబ్‌లో 1బిలియన్ వ్యూస్ సాధించిన ఏకైక తెలుగు హీరో సినిమాగా నిలిచింది. ఇటీవల ఈ సినిమాలోని ఓఎమోషనల్ డైలాగ్ సీక్వెన్స్ ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో విపరీతంగా వైరల్ కావడంతో ఈ చిత్రం మళ్లీ అందరి నోళ్లలో నానుతోంది. దీంతో యూట్యూబ్‌లో విడుదలై ఏడేళ్లు అవుతున్నా ఇంకా వ్యూస్ వస్తున్నాయి.

# సూర్య, టి.జె జ్ఞానవేల్ కాంబోలో భారీ ప్రాజెక్ట్

'కరుప్పు' సినిమా భారీ విజయంతో మంచి ఊపులో ఉన్న స్టార్‌హీరో సూర్య..త్వరలోనే మరో భారీ ప్రాజెక్ట్‌తో అలరించనున్నారు. 'కేజీయఫ్', 'కాంతార', 'సలార్' వంటిహిట్లను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ 'హోంబలే ఫిల్మ్స్'తో సూర్య ఓ సినిమాను పట్టాలెక్కించనున్నారు. 'జై భీమ్' లాంటి హిట్ ఇచ్చిన టి.జె జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో రాబోతున్న ఈ రెండో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. కమర్షియల్ హంగులతో ఒక పవర్‌ఫుల్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలో సూర్యసరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించనుంది.

ఈ సందర్భంగా సూర్యకు ఆహ్వానం పలుకుతూ హోంబలే ఫిల్మ్స్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'మూడు దశాబ్దాలుగా వెండితెరపై అద్భుతమైన పాత్రలతో మెప్పించిన నటుడు సూర్యకు మా బ్యానర్లోకి స్వాగతం' అంటూ అందులో పేర్కొంది. విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఫిలోమిన్ రాజ్ ఎడిటింగ్ బాధ్యతలు చూస్తున్నారు.చెన్నైలో జూన్ 29న పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రొడక్షన్ మొదలుకానుంది. చిత్రబృందం త్వరలోనే టైటిల్, విడుదల తేదీని ప్రకటించనుంది.

